శ్రీరస్తు.

# శకుంతలాపరిణయము.

కృష్ణకవి ప్రణీతము.

చెన్నపురి:

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచే

ప్రకటితము.

1916.

*All Rights Reserved.*

PRINTED BY

V. RAMASWAMY SASTRULU & SONS,

AT THE AUDI SARASWATY NILAYA PRESS,

69, MALAYAPERUMALL STREET, MADRAS.—1916.

# శకుంతలాపరిణయము.

## పీఠిక.

శ్రీవత్సాంకలసద్భుజాంతరయుత స్త్రీయోరుహారాగ్రశే
ఖావిశ్రాంతి నెసంగు తత్కుచతటిన్ గై సేయు కాశ్మీరసం
భావంబుల్ తన మైఁ బొసంగ నలమేల్మంగాభిధానేందిరా
దేవిం గౌఁగిటఁ జేర్చు వేంకటపతిన్ ధీయుక్తిఁ గీర్తించెదన్. 1

ఉ. ధీనిరవద్య హృద్యనిరతిన్ హరితోభరితోత్సవంబులన్
బూనుకడాని బొమ్మకలుముల్ వెలుముల్లలముద్దుగుమ్మ స
న్మానిమనోవిహారిణి రమారమణీమణి భూరిసూరిస
న్మానముఁ గూర్చుఁ గాత గరిమన్ నెఱిమంజుల మైనమత్కృతిన్. 2

ఉ. పుంఖితశత్రుకర్ణములు భూరివిరోధిశిరోఘులుం జవ
ప్రేంఖదరాతిమస్తములు విద్విడురంబులు నంగదావళీ
రింఖదరిప్రవేష్టములు వ్రేలఁగ లీల నెసంగు దైత్యభి
చ్ఛంఖముఁ జక్రమున్ గదయు శార్ఙ్గము ఖడ్గము మమ్ముఁ బ్రోవుతన్. 3

క. భాసురసూరిగ్రామణి, భూసురముఖపంకరుహనభోమణివినమ
ద్దాసనిచయచింతామణి, నే సింగరిగురుశిఖామణిం గణుతింతున్. 4

తే. సోమునన్నపఁ దిక్కనసోమయాజి, భీముశ్రీనాథు భాస్కరుఁ బెద్దనార్యుఁ
బోతనామాత్యు మఱియును బొలుపుఁ గాంచు, నాంధ్రకవితానిశాంతుల నభినుతింతు.

ఉ. శ్రీరమణీధవార్పితము సేయుకృతిన్ బ్రతికూలవృత్తిమై
క్రూరవచోవికారములఁ గుందగు నెట్టని చూడ్కిఁ జూచి వే
సారుచు సారె దూఱుచుఁ గుశంకలఁ బోవకుఁ డన్నలార! మీ
పేరుపు లన్యకావ్యసరణిన్ బురణింపఁగఁ జేయు టొప్పగున్.

వ. అని యివ్విధంబున నిష్టదేవతాప్రార్థనంబును గురువందనంబును సుకవిభూషణం
బునుం గుకవిదూషణంబునుం గావించి యొద్దియేనియు నొక్క ప్రబంధంబు రచి
యించి మదిష్టదైవతంబునకు నంకితంబు గావింపం దలంచునవసరంబున. 7

సీ. ఏమహాత్ములపుట్టినిల్లు బ్రహ్మాదులు, శిరసావహించి పూజింతు రెలమి
నేదయాహృదయుల సైదోడు జగములఁ, ద్రిస్రోతయై పవిత్రీకరించు
నెవ్వారిశుశ్రూష నేకొలంతయు లేక, వసుధాసుధాశనవ్రతము లెసఁగు
నేమహామహులసంగ్రామసామర్థ్యంబు, పార్థివోత్తములకుఁ బట్టుఁగొమ్మ
తే. వారు దుర్వారగర్వారవముఖరముఖ, శత్రుజత్రుక్షతిక్షురక్షతజకృతజ
యార్హచర్చాసమర్చితోగ్రాసిలసన, భాసురభుజోత్థవిభవులు పాదభవులు. 8

క. ఆపాదభవులలోపల, నాపాదితధైర్యధుర్యు లార్యు లవార్యుల్
ప్రాపితధనకనకాంబర, గోపాయితకవులు పైఁడికులగోత్రభవుల్. 9

క. ఆరసికులలోఁ బెద్దన, గారనఁగా రూఢదీపకళికావిలస
ద్ధోరణి సిద్ధారిణిఁ దగు, కారుణికులలోనఁ బరమకారుణికుం డై. 10

క. పెద్దనఁగారావేలుపుఁ, బెద్దనఁగారంతిభాతి భృతవైభవుఁడై
పెద్దనఁగా రాశూరుల, పెద్దనఁగారాచ మెచ్చుబిరుదముఁ దెచ్చెన్. 11

ఉ. సన్నుతకృష్ణరాయనృపసత్తముచిత్తము రాఁ జరించుచున్
మన్నన మీఱి భూరిబహుమానముగా గజరాజరాజిఁ గై
కొన్నఘనుండు పైఁడికులగోత్రపవిత్రచరిత్రుఁ డౌర పె
ద్దన్నసిరుల్ సరుల్ పొగడ నక్కడ నిక్కడ నెక్కుడై తగున్. 12

సీ. మహిమనేటూరియిమ్మడి తిర్మలకుమార, సింగరార్యులప్రియశిష్యుఁ డగుచు
నాచార్యపదభక్తి యాశ్రితావనరక్తి, గలిగిశౌర్యౌదార్యకలితుఁ డగుచు
రాయలరాజకార్యమునందు నిరతుఁడై, ప్రాజ్యసామ్రాజ్యసంభరితుఁ డగుచు
ధనధాన్యకటకమై తనయిల్లు వర్ధిల్ల, ధాత్రీసురత్రాణదక్షుఁ డగుచు
తే. సవనిశవణించి శవణిహృద్యానవద్య, పద్యగద్యావళీస్తవ్యభవ్యనవ్య
కావ్యసంభావ్యభీమసంగ్రామవిజయ, బిరుదుఁ డగుచిలుమామిళ్లపెద్దశౌరి. 13

ఉ. మానితమూర్తియైన చిలుమామిళపెద్దనృపాలమౌళికిన్
సూనుఁ డొరుండు గల్గె మధుసూదనపాదనమస్క్రియాపరుం
డానతశత్రుజాలుఁడు నయానయనిర్ణయశీలుఁ డుత్తమ
జ్ఞానఘనుండు తిమ్మనృపసత్తముఁ డుత్తముఁ డిమ్మహిన్ రహిన్. 14

పంచచామరము. ధరాధరాధరాహివర్యధైర్యధుర్యవిటక్కర
స్ఫురత్తళత్తళత్ప్రభాప్రభూతశాతహేతిసే

విరోధిరాడ్ఛిరోధిరాజి క్రీలహేలిసల్పునా
స్థిరామరామరాగుఁడైన తిమ్మభూవిభుం డనిన్. 15

తే. తిమ్మనృపతికిఁ బట్టపుదేవివలన, సురుచిరాకారులిరువురు సుతులు గలిగి
రగ్రజుఁడు వేంకటాద్రీంద్రుఁ డవరజుండు, భవ్యగుణశాలి రామభూపాలమౌళి. 16

సీ. బలరామ రఘురామ పరశురాములతోడ, విక్రమంబునమాద్రి వేంకటాద్రి
ద్విజరాజ ఫణిరాజ దిగిభరాజులతోడ, విశదకీర్తులమాద్రి వేంకటాద్రి
యినజాత వనజాత ఘనజాతములతోడ, వితరణంబున మాద్రి వేంకటాద్రి
భారతీశ సతీశ భార్గవీశులతోడ, విన్నాణమున మాద్రి వేంకటాద్రి

తే. ధారుణి భరించి విబుధుల గారవించి, సురుచిరసువర్ణపూర్ణత సొబగుమించి
యగణితోచ్ఛ్రాయమున దివ మాక్రమించి, వెలయు హేమాద్రితోమాద్రి వేంకటాద్రి.

సీ. దినదిన దీనాతిథిప్రీణనంబున, కన్నపూర్ణాదేవి కన్న పూర్ణ
నిత్యసత్యవ్రతనిష్ఠాగరిష్ఠత, కన్నపూర్ణాదేవి కన్న పూర్ణ
సౌశీల్య వాత్సల్య సాకల్యకల్యత, కన్నపూర్ణాదేవి కన్న పూర్ణ
సౌందర్యగాంభీర్యచాతుర్యధుర్యత, కన్నపూర్ణాదేవి కన్నపూర్ణ

తే. వరకవుల వేలుపులగిడ్డి వాసిరెడ్డి, పద్మనాభునితోఁబుట్టుపడఁతి యగుట
కన్నపూర్ణమహాదేవి కన్నపూర్ణ, మహితసద్గుణనికురుంబ మాదమాంబ. 18

క. ఆమాదమాంబవలనఁ బ్ర, ధామహితుఁడు వేంకటాద్రితనయుం గనియెన్
సోమదరస్తోమ శర, వ్యోమసరిద్ధామకీర్తి నూర్జితమూర్తిన్. 19

క. వేంకటనాథుం డొసఁగిన, సంకల్పఫలం బటంచు జననీజనకుల్
వేంకటపతినామంబున, సంకేతుఁ గావించి రతని నాశ్రితరతునిన్. 20

క. శంకాతంకానంకా, హంకారస్ఫారశౌర్యహార్యత్వుం డై
వేంకటపతి ధృతిమీరట, వేంకటపతి యనఁగ జగతి వినుతికి నెక్కెన్. 21

క. ఆవేంకటపతినరపతి, దేవి రహిం బాపమాంబ దినదినమార్యా
దేవిని శ్రీదేవిని వా, గ్దేవినిఁ బూజించు వసుమతిన్ సుమతియనన్. 22

ఉ. నేరుపుమీఱఁ బుట్టినిలు నీరును గాలును గాఁగఁబుట్టిరా
మారునిఁగన్న తల్లియుఁ గుమారునితల్లియు సాటివత్తురే
భూరితరవ్రతాచరణఁ బుట్టినయింటికి ధన్యకీర్తియున్
బౌరుషమున్ దనర్చి ధరిత్రిపై నొఱపైతగు పాపమాంబకున్. 23

చ. పటుగతిఁ బాపమాంబకును బ్రాభవవైభవశాలియైన వేం
కటపతికిన్ దనూభవులు గల్గిరి నల్వురు విక్రమక్రమో
ద్భటరిపుహారి జగ్గనరపాలుఁడు రామధరావరుండు మా
రట మదనుండు పెద్దశివరామ మహీపతి వేంకటాఖ్యుఁడున్. 24

మహాస్రగ్ధర. పరవైరించ ప్రపంచావరణమున యశోవ్యాజనైజాంశులొప్పం
జిరమామిళ్లాన్వవాయాంచితజలనిధికిన్ శీతభానుండు వోలెన్
బరఁగున్ జగ్గక్షమాధీశ్వరుఁడురుతరసంపన్నిధానుండు దానా
పరకానీనుండు బాహాబలచరితజగత్ప్రాణుఁడై రాణమీఱన్. 25

తే. హవణిసత్సంప్రదాయంబునందు భాగ్య, చిహ్నములతోడ నుదయించె శీలవృత్తి
నియమములమేటియగుభవానీసమాటి, భార్యగా నేలె జగ్గభూపాలకుండు. 26

మ. నిరతిన్ జగ్గనృపాలమౌళికి భవానీదేవికిం గాంచనాం
బరుసన్నన్ సిరిగన్నయన్న శివరామక్షోణినాథుండు ని
ర్భరఘోరప్రతివీరహాలహలమా పట్టాభిరామప్రభుం
డరుదౌ వేంకటశౌరినాఁగలిగిరూహన్ ముఖ్యాత్మోద్భవుల్. 27

వ. అంచు. 28

సీ. తనదానమర్థులొందినఁ గాఁకఁ జూపక, మిత్రభావంబున మెలఁగు నేనిఁ
దనభోగ మొరులు మీఱిన వెచ్చనూర్చక, తా నజిహ్మగలీలఁ దాల్చు నేనిఁ
దనవారి నొరులు వేఁడిన నైనవీడక, ఘనవృత్తి భువమ్ము మనుచు నేనిఁ
దనధర్మ మొరులు పూనిన డీలుపడనీక, సమదృష్టి మోదమ్ము సలుపు నేనిఁ

తే. దేజమునఁ జిత్రభానుండు ధృతి నహీనుఁ, డీవి ఘనమూర్తిగరిను మాహేశ్వరుండు
సాటిరాఁదగునాశ్రితశ్రమపయోధ, తరణి కిచ్చినశివరామధరణిపతికి. 29

క రమణాంబను లక్ష్మాంబను, గ్రమమునఁ బాణిగ్రహణము గావించి నృపో
త్తముఁ డయ్యిరువురవలనం, గొమరుల నిరువురను గాంచి కూర్మివహించెన్. 30

వ. అక్కుమారయుగళమ్మునందు. 31

తే. రమణమాంబాత్మజుఁడు బలరామనృపతి, లక్ష్మణాంబాసమేతుఁడై లలి వహించె
నచ్చమాంబాసుతుఁడు పార్వతమ్మతోడఁ, బ్రబలుఁడైయొప్పె వేంకటరామనృపతి.

క. చినశివరామసుధీమణి, యనుజుఁడు పట్టాభిరామయాగ్రణి లక్ష్మాం
బనుబెండ్లియాడి క్రమమునఁ, దనయచతుష్కంబుఁ గాంచి ధాత్రి రహించెన్. 32

సీ. రంగమాంబామనోరాజీవమిత్రుఁడై, కరమొప్పు రఘునాయకప్రభుండు
వెంకమాంబాగుణాలంకారకలితుఁడై, రాణించు వేంకటరామవిభుఁడు
బుచ్చమాంబాపరిస్ఫురితోపభోగుఁడై, మహిమంబుఁ గాంచులక్ష్మణవిభుండు
చినరంగమాంబికాశ్రేంగారవిభవంబుఁ, గాంచుకుమారజగ్గక్షితీశుఁ

తే. డబ్జభవునాననముల వియ్యంబుగాంచి, వేదములతోడ నెయ్యమ్ము విస్తరించి
ప్రబలెఁబట్టాభిరామభూపాలసుతచ, తుష్టయము పేర నబ్ధిచతుష్టయంబు. 34

తే. అవనిఁబట్టాభిరామన్నఁ యనఁగుఁదమ్ముఁ, డాశ్రితామరధాత్రీరుహమ్ము శత్రు
కాలకూటము మిత్రసుధాలవాల, మోలిఁ దనరారు వెంకభూపాలకుండు. 3

క. ఆవెంకక్షితిపతిరహి, గావిలసిలువెంకమాంబికాసతివలనన్
ధీవిహితునాయఁడమ్మనఁ, గావిశ్రుతిఁగాంచుతనయుఁ గాంచి రహించెన్. 36

తే. పార్వతీనామమున నేత్రపర్వమైన, బాలికామణిఁ బెండ్లియై హేలఁదనరె
నాసగోనుసర్వసర్వంసహామరులను, నవసుధాసారములతెమ్మ నాయఁడమ్మ. 37

వ. ఆకూటస్థు లగునలువురిలో నగ్రజుం డగుజగ్గక్ష్మాపాలునివంశప్రకారంబు వివరింపం
బడియె నెండియు. 38

శా. ఆజగ్గక్షితిపాలుతమ్ముఁ డలరున్ హంవీరవీరాసిధా
రాజీర్యద్రిపురాజి మేళనలలద్రంభాదికాద్యప్సరగ
కూజత్కంకణకింకిణీఘుణఘుణాఘోషానుస్ఫురద్వ్యోర్ధసీ
మాజాగ్రత్తురగుండు పెద్దశివరామక్షోణిపాలుం డిలన్. 39

కవిరాజవిరాజితము. సదయవిచారుఁడు నారదపారదశారదనీరదహీరదర
త్సదమలకీర్తివిహారుఁడు ధీరుఁ డుదారుఁడు శూరుఁ డభీరుఁ డనన్
బదిలుఁడు శశ్వదనావిలకేవలభావలతావలనాకలనన్
బెదశివరామసుధీమణి యాశలఁ బేశలకౌశలుఁడై చెలఁగున్. 40

తే. సంశ్రితసురద్రువల్లియోషామతల్లి, బంధుజనసింధుసరణిసంపదలధరణిఁ
బరగు పెదశివరామభూపాలుదేవి, భూరిసద్గుణనికురుంబ బుచ్చమాంబ. 41

ఆ. ఎలమిబుచ్చమాంబవలనఁదనూభవ, పంచకంబుఁబడసెఁబంచశరుని
బాణపంచకంబుభాతి శ్రీపెదశివ, రామవిభుఁడు భాగ్యరాశియనఁగ. 42

చ. రతిపతికన్నమిన్న జయరామవిభుండు ఘనుండు వెంకన
క్షితిపతి సాహితీసలిలసింధుఁడు రామధరాధురంధరుం
డతిధృతిలక్ష్మణప్రభుఁ డుదారయశుం డగుచంద్రమౌళియ
ప్రతిభవులౌగ పెద్దశివరామతనూభవు లాత్తవైభవుల్. 43

వ. అందు. 44

క. అలజయరామసుధీమణి, వలనొప్పఁగఁ బార్వతమ్మవలనఁ దనయులం
బలియురనిరువురఁ గాంచెన్, సులలితగతి వెంకవిభునినూరప్రభునిన్. 45

తే. వెంకమాంబాసమేతుఁడై వెంకధరణి, పాలతిలకుండుసిరులచేఁ బరిఢవిల్లె
బుచ్చమాంబాసమేతుఁడై భూరిసౌఖ్య, సంపదలఁగాంచెనూరనిలింపవిభుఁడు. 46

మ. జయరామప్రభుముద్దుతమ్ముఁ డురుదోస్సారుం డు ధీరుండుని
ర్భయుఁ డుగ్రాహవదోహలుండు విమతప్రాలేయబాలార్కుఁడ
వ్యయనారాయణపాదభక్తినిరతుం డార్యుండు రంగాంబికా
ప్రియుఁ డావెంకనృపాలచంద్రుఁ డిలఁ గప్పెన్ గీర్తియన్వెన్నెలన్. 47

శా. ఆవెంకక్షితిపాలసోదరుఁడు రామాధీశ్వరుం డుల్లస
ల్లావణ్యంబునఁ గావ్యనాటకగుణాలంకారపారీణతా
ప్రావీణ్యంబున వాక్పటుత్వమున సద్భావంబునన్ విక్రమ
శ్రీవైయాత్యమునన్ బ్రసిద్ధుఁ డగుచున్ జెల్వారు నిద్ధారుణిన్. 48

సీ. తమ్ములయెడల నెయ్యమ్మునూపఁడుగాని, రాజుకాంతులసాటిరాకయున్నె
యిచ్చుచోఁ గొంఁగి పెల్లెగురకుండఁడుగాని, రసవమీగికిసాటిరాకయున్నె
సశరీరుఁడగుచు సాక్షాత్కరింపఁడుగాని, రతిరాజురహిసాటిరాకయున్నె
కువలయామోదంబుఁ గూర్పజాలఁడుగాని, రవితేజమునసాటిరాకయున్నె

తే. యీదరస్మితవదనునకీవదాన్య, మాళికీనూపశాలికీమానితప్ర
తాపునకువంచుబుధులుచిత్తముల నెన్నఁ, బ్రబలు పెదశివరామన్నరామశౌరి. 49

సీ. ప్రథమాంశము నధర్మభంగ మొంకువ గాఁగ, బాణిగ్రహణమైనపలువఁదనము
రాఁగూడదని పల్కరమణువెంబడి నేగి, కానలో విహరించుగడుసుఁదనము
మాయామృగము వెంట మగఁడు పోవఁగ దంట, నుఱఁదినంపిననాటి యుంకుతనము
రావణాసురువీట రహిఁ బాసి నానాట, చెఱసాల నెలకొన్న చిన్నతనము

తే. హావణిఁదీర్పఁగఁ గ్రమ్మఱనవతరించి, పైఁడిమలగోత్రమిద్ధాత్రిపాత్రముగను
జెలఁగు రామక్షమాపాలుఁ జెట్టపట్టె, ధీరధోరణి జానకీదేవితీవి. 50

తే. తీవిఁదనరాయజానకీదేవివలన, రామభూపాలతిలకుండు ప్రేమమీఱఁ
బడసె మువ్వురఁదనయులభరితనయుల, హరిహరాబ్జభవాంశమ్ములందువారి. 51

క. వెంకక్షితిపతియనశౌ, ర్యాంకుఁడు లక్ష్మన్నయనిజాశ్రితకువలై
కాంకుఁడు సీతప్రభుఁడన, నంకితనామముల విజయమందిరిధరణిన్. 52

చ. సులలితభాగ్యచిహ్నముల సన్నుతికెక్కుడు చిన్నయాంబికా
జలరుహపాణితోడ సుఖసంతతిఁ గాంచుచు భూరివైభవం
బులఁ దనరారి సూరిజనముల్ జనముఖ్యుఁ డటంచు నెంచఁగా
విలసిలు రామభూవరుని వెంకనృపాలుఁ డలోలశీలుఁడై. 53

మ. చిరుమామిళ్లకులాబ్ధిచంద్రుఁడు జయశ్రీసాంద్రుఁడచ్చన్నభూ
వరుఁడున్ వెల్గుచునాఁదనచ్చుతరుణింబాణిగ్రహంబై శుభ
స్ఫురణన్ సంతతిఁ గాంచి విప్రతతికిన్ భూగోహిరణ్యాదిభా
స్వరదానంబులఁ దృప్తిచేసి తనరెన్ సభ్యుల్ ప్రశంసింపఁగన్. 54

శా. ఆరామప్రభుసీతభూతలవిభుం డశ్రాంతవిశ్రాణన
స్ఫైర్యంబైనసురద్రుపంచకము గెల్వం బంచశాఖాహ్వయో
దారంబై నిజహస్తవారిరుహమిద్ధార్థిసురశ్రేణికిన్
హేరాళంబుగఁ గోర్కులీనఁదనరున్ హేమాద్రితో మాద్రియై. 55

సీ. కులగోత్రముల కాదికొన్న చిన్నతనంబు, విసములో నుదయించుకసరుఁదనము
పుడమి నంతకనామమునఁ బేర్చువైశంబు, రేలు వెలారించుచేలతనము
కాఁపురం బప్పులగడపుకోఁచుఁదనంబు, నిలిచినచోట కాల్కిలనిగోనము
మేనిమచ్చల నిచ్చలూనువిన్నఁదనంబు, గళమున గరమూను గడుసుఁదనము
తే. మానదిగ్రాజరాజవశ్యానురూప, రూపగుణగణవిభ్రమారూఢగాథ
వైభవస్ఫూర్తి మస్ఫూర్తి వసుధఁ బరఁగె, సరసుఁడైన సీతారామధరణివిభుఁడు. 56
క. తీవిణ్ వెంకటలక్ష్మీ, దేవీమణివలన సంతతింగాంచుమవి
ద్యావైదుష్యంబునస, ద్భావంబున సీతనృపతి ప్రబలుణ్ ధరణిన్. 57
క. ఆరామప్రభునసుజుం, డైరాజిలులక్ష్మణేంద్రుయశో మిల వెలసెణ్
దారాచలతారాధిప, తారాచయతారహారతారాభంబై. 58
క. ఆలక్ష్మీపతి నరపతి, వైలమ్మునజానకమ్మవలననిరుపురం
బాలురఁ గాంచెం బృథ్వీ, పాలురఁగా నాయఁడమ్మ పాపయ్యయనన్. 59
క. ఆనాయఁడమ్మ నెమ్మది, గా నెలకొని పాపమాంబికాసహితుండై
నానావిధభోగమ్ముల, నానందమునొంది జగతి నభినుతిఁ గాంచెన్. 60
క. ఆనలువురు కూటస్థుల, లోనంగడగొట్టుసుజనలోలుఁడు వెంక
ట్మానాథుఁడు గోవిందాం, బానురతిం గాంచె సీతయాఖ్యం దనయున్. 61
క. ఆనలుగురుధీరులఁ దగు, నానలుగురు మీరువిభ్రమాతిశయమునన్
ధీనిరతిజయమునం జతు, రాననుఁడై రామభూవరాగ్రణి ధరణిన్. 62
పంచచామరము. పన్నగారివాహుఁడూహ వన్నెచిన్నపాపఁడైఁ
యన్నగారివెంటనంట యై చరించు వైఖరిన్
బన్నగారివాహనాంశభాజిరామభూవిభుం
డన్నగారివెంటదంట యై చరించు వైఖరిన్. 63
మ. అనయంబు న్వినయంబు పండితుల కత్యానందముం గూర్పహే
మనగేంద్రప్రతిమానధైర్యుఁడగు రామక్షోణిపాలుండు తా
ఘనదానంబును క్షాత్రము న్గలసి యేకస్ఫూర్తి మూర్తీభవిం
చినచందంబునఁ దోఁచుఁ జూపఱకు నక్షీణప్రభావోన్నతిన్. 64
తే. శీలగుణవృత్తముల ధాత్రిఁ జెలగువాసి, రెడ్డిపెదపద్మనాభుపుత్రీలలామ
భాగ్యములదీవి రామభూపాలుదేవి, పడఁతులకు మేటిరమణమాంబావధూటి. 65
తే. రమణమాంబికవలన నారామవిభుఁడు, కనియె మువ్వురుతనయులగణితనయుల
ఘనునిఁ గోదండరామునిఁ గవిజనాను, నయులవేంకటరామన్ననాయఁడముల. 66
67
వ. అందు.
క. కోదండరామజనపతి, వేదండకరప్రకాండవిలసన్నిజబా

హాదండమున వసుంధరఁ, బూదండరహి న్వహించె బుధులు నుతింపన్. 68

శా. మాన్యుండై తగువాసిరెడ్డిపెదలక్ష్మక్షోణిభృన్మౌళికిన్
కన్యారత్నము నానమాంబ తనకుం గాంతాలలామంబుగాఁ
గోన్యోమత్సదృగిత్త్యుదారభుజుఁడై కోదండరామార్యమూ
ర్ధన్యుండాత్మభవుం జెలన్న యనునుద్యన్మూర్తిఁ గాంచెన్ రహిన్. 69

క. శ్రీపతిభాతిఁ జలన్నో, ర్వీపతియాలబోడెపూడి వేంకటరామ
క్ష్మాపతిగాదిలిపట్టిన్, రూపవతిఁ బకీరమన్నిరూఢి వహించెన్. 70

వ. అమ్మువ్వురిలోనం గోదండరామకృపాలునకుం గడగొట్టుతమ్ముండు. 71

ఉ. దండిగనాయఁడన్ బ్రభువతంసుఁడు భండనభూమి భూరిదో
ర్దండలమండలాగ్రమరిమండలిపై జళిపింపఁ గాంచియొం
డొండతిలోత్తమాప్రభృతియోషలు భూషణభూషితాంగులై
చండమరీచిమండలమె సారెకుఁ జూతురు కౌతుకంబునన్. 72

క. శ్రీవాసిరెడ్డినాగ, క్ష్మావరునకుఁ బార్వతమ్మగారికిసుతయై
తీవిన్ దగువెంకాంబను, శ్రీవిలసిలు నాయఁడమ్మ చేకొనితనరెన్. 73

సీ. సత్యభాషల హరిశ్చంద్రుండు శ్రీరామ, చంద్రుఁ డీవరపాలచంద్రుఁ డొకటి
నవనవోన్నతి రతీనాథుండు నిషధభూ, నాథుఁ డీధారుణీనాథుఁ డొకటి
కాంతిస్వాహావధూకాంతుండు పద్మినీ, కాంతుఁ డీమేదినీకాంతుఁ డొకటి
రణరంగమున బలరాముండు జమదగ్ని, రాముఁ డీసుగుణాభిరాముఁ డొకటి
తే. యీవిధనదుండు వనదుండు నీతఁ డొకటి, హేలనీశుండు మరుదీశుఁ డీతఁ డొకటి
ప్రబలుఁడనవిశ్రుతివహించె రామధరణి, పాలు వేంకటరామభూపాలమౌళి. 74

సీ. తనరాకకెదురుచూచినచాతకమ్ముల,దగఁ దీర్చునవపయోధరము మాడ్కిఁ
దనవవాభ్యుదయుంబుఁదగఁ గోరుజక్కవ, కవలలాలించుభాస్కరునికరణిఁ
దనదవాధిగమంబుతటివేచువిపినపం, క్తులఁ బ్రోదిగొనువసంతునివిధమునఁ
దనదుసాంగత్యమాత్మఁదలంచుకుముదిని, కామోదమొసఁగు నేణాంకుసరణి
తే. నభ్యుదయమందిసుజనులహాననిఁ బ్రోచె, రాజధరరాజతాచలరాజభుజగ
రాజగోపాలకలశాబ్ధిరాజరాజ, రాజదతికీర్తి వేంకటరామమూర్తి. 75

క. ఆవేంకటరామప్రభు, దేవి విరులతావి సిరులదీవి యమృతపుం
బావి నెఱతీవిఁ దనరున్, వేవిధముల వెంగమాంబ విశ్రుతిమీఱన్. 76

ఉ. ప్రోదిగ వాసిరెడ్డికులమున్ గలిమిన్ వెలయించు సత్క్రియా
పాదిని పాపమాంబకును భవ్యయశుండగు రాజమౌళికిన్
గాదిలిపట్టియై శుభవికాసమునం దగు వెంగమాంబకున్
మేదిని సాటివత్తురె ఘృణిన్ హవణిన్ రమణీశిరోమణుల్. 77

సీ. పదినోళ్లభాషింపఁ బదురచ్చలకు నెక్కె, పరమేష్ఠి నెలఁతయేభాష మెలఁత
నిలిచినచోటఁ గా ల్నిలుపకవర్తించు, శ్రీమహాదేవి యేసిరులదీవి
చండియై తనప్రాణసఖునాటలాడించు, గౌరీశధూర్జటి యేకళలజోటి
యడుగున కొకగుణం బనహెచ్చుతగ్గులై, నలినొప్పవాపృథ్వియే నాఁటిసాధ్వి
తే. యనుచు ననిచినకూరిమి నణఁగి మణఁగి, కలిమిలేమిని భర్తతోఁ గలసిమెలసి
హెచ్చుతగ్గుల నొకరీతి నసక మెసఁగ, వెలసె విలసితకీర్తుల వెంగమాంబ. 78

క. శ్రీవెంగమాంబికామణి, కీవేంకటరామనృపతి కిరువురుతనయుల్
శ్రీవింగలిగిరిగుణగణ, భావితులై రామనృపతిపాపయ్యయనన్. 79

ఉ. మత్తగజంబులీలఁ జెలువామిళవేంకటరామశౌరిపు
త్రోత్తముఁడైన రామవిభుఁ డోహరిసాహరిశత్రుకోటిపైఁ
గత్తిజటీనదూసియొసకంబెసఁగన్ జళిపింపనింపుమై
గుత్తపుఁదాపితాఖవికకుట్టుపటుక్కున విచ్చె రంభకున్. 80

చ. అహహ పెరుంగురామమహిపార్చితదానపయఃప్రణాళులి
ట్లహరహమేటులై పరఁగి యాశలభూభరమానుసామజ
ప్రహతకటీకటాహములఁ బర్వుచుఁ దన్నుతి ప్రీలఁజేయుఁద
న్మహిమము లెన్నమిన్న మహిమండలిఁ గుండలిరాజమౌళికిన్. 81

క. శ్రీమీఱఁ దల్లిదండ్రులు, నామమిడిరి వేంకటాద్రినాయఁడనుచు నా
రామక్షితిపతితమ్మునిఁ, బ్రేమం బాపయ్యయనుచుఁ బిలిచిరిపిదపన్. 82

సీ. ఒకవానరుఁడు నఖమ్మూనఁ బూనఁగలేక, మైనాకశైలంబు మ్రగ్గె జలధి
నొకబ్రహ్మచారికోరికఁ దీర్పఁగాలేక, బలివిన్ననై రసాతలముఁ జేరె
నొకనరుం డెడదాఁక నోర్చుబీరములేక, గిరిజాధినాథుండు క్రిందుపడియె
నొకజోగిగొన్నగుక్కకు మించఁదడిలేక, కలశాబ్ధిరాజు భంగములఁబడియె
తే. నేటిధృతి యేటివితరణ మేటిశౌర్య, మేటిగాంభీర్యమనినిరాఘాటధైర్య
దానశక్తిగభీరతానూనుఁ డగుచు, వరలు వేంకటరాముపాపయ్యశౌరి. 83

క. శ్రీమచ్చెలువామిళకుల, సోమునకున్ బాపయప్రచురనామునకున్
గామినియిభగామినిశుభ, గామిని మీనాంబ తనరుఁ గలిమిన్ బలిమిన్. 84

సీ. ఆదిగర్భేశ్వరియనిబుధుల్ వినుతింపఁ, బుట్టుభోగములతోఁ బొలువుమీఱి
యనుకూలదాంపత్యమనుచు లోకులు మెచ్చఁ దనప్రాణనాథుచిత్తమున మెలఁగి
పరమపావనియంచు బంధువుల్ తోషింప, నిత్యవ్రతాచారనిరతిఁ బూని
భాగ్యశాలినియంచు భామినుల్ గణుతింపఁ, సూఁతులఁ గొడుకులఁ గూర్మిఁ గాంచి
తే. శ్రీవిఁదనరారెఁ బద్మాక్షిదేవికధిక, వైభవమ్ముల భోసిల్లువాసిరెడ్డి
రామలింగేంద్రునకును గారాబుపట్టి, మృదులగుణమణినికురుంబ మీనమాంబ. 85

సీ. విలసదద్దంకితిర్మలతిర్మలాచార్యు, సంఘ్రిపల్లవయుగం బాశ్రయించి
హరివాసరశ్రీసదాచారకలనంబు, నిత్యవ్రతంబుగా నిర్వహించి
సత్తటాకవనాదిసప్తసంతానముల్, సమధికోత్సాహుండై సంఘటించి
హితపురోహితసమాహితసమాహితముగాఁ, బురుషోహరియటంచు భూరిఁబంచి

తే. ధనకనకవస్తువాహనధాన్యపుత్ర, పౌత్రదీర్ఘాయురారోగ్య భాగ్యమహిమ
శీవిఁదనరారుమీనాక్షిదేవితోడ, మహితతేజుండు పాపయమాత్యవిభుండు. 86

వ. వెండియు హృద్యానవద్యపద్యసద్యోతకవిద్యాసముద్యమోద్యద్విద్వన్నికరసుకరాంక్షిరచనరచనాప్రచీయమానసంపత్పరంపరాపూర్ణుండును, రణాగ్రన్యగ్రనిజభుజాగ్రజాగ్రన్మండలాగ్రప్రసారోత్సారితరిపుమండలహిండితచండమరీచిమండలుండును, నిరంతరనిరంతరాయనిశ్శ్రేయసనిర్విశేషసమారబ్ధసప్తసంతానపరిపూరణస్ఫురణపరిణతసముత్సాహదోహలుండును, శ్రీవెంగమాంబికాగర్భశుక్తిముక్తాఫలుండును, వైదికకులగోత్రపవిత్రుండును, పావనచరిత్రుండును నగు శ్రీచిటుమామిళ్ల పాపయ్యప్రభుం డొక్కనాఁడు పుత్రమిత్రామాత్యబంధుసందోహ పరివృతుండై నిండోలగంబున సుఖాసీనుండై సరససల్లాపంబులం బ్రొద్దు గడపుచు. 87

మ. ననురామానుజపాదపద్మయుగళీనవ్యావ్యయధ్యానపా
వనహృద్భాగవతావతంసపదసేవాసక్తచిత్తుఁ గూమరు
త్తనయారాధనచారులబ్ధకవితాధారుఁ సదారూఢభా
వనునాస్థానకవిఁ నిజాశ్రితునిఁ బిల్వంబంచి పల్కెఁ గృపన్. 88

క. పాత్రుఁడవై మైత్రేయస, గోత్రుఁడవై నారసింహగురువర్యునకుఁ
బుత్రుఁడవై వెలయుదువీ, ధాత్రిఁ గూపనుపుసేయఁ దగు కృష్ణకవి! 89

క. అవ్యయభవ్యావహమగు, కావ్యరచనమదియుమేలు గాదేబుధసం
భావ్యము విశ్వశ్రేయగ, కావ్యంబనుసూత్ర మార్యఘటితం బగుటన్. 90

వ. అదియునుంగాక యొక్క విశేషం బాకర్ణింపవలయు నొక్కనాఁటి హరివాసరవ్రతోపవాసంబున విశ్రాంత యై యున్నమజ్జననిచరణారవిందంబులకుం బ్రణమిల్లి కృతాంజలిపుటుండనై యున్ననన్నుం జూచి వత్సా! సప్తసంతానంబులయందుఁ గృతిం బడయుట విశేషలాభంబనియు మహారాజన్యచరిత్రంబు కలిదోషనాశకంబనియు నాముష్మికఫలప్రదంబనియును బెద్దలు నిర్దేశింతు రట్లగుటం జేసి యొద్దియేనియు నొక్క రాజన్యచరిత్రంబు కృతిముఖంబుగా రచియింపంజేసి వేంకటేశ్వరార్పణంబుగా నివేదింపందగు నిదిమదీప్సితంబని యాదేశించుటయు నయ్యమనెయ్యంబునకుం బ్రీతుండనై

జనన్యాజ్ఞానువర్తనంబు సులుపం బూనియున్ననాకు భవత్సన్నిధానంబునుం దొరకొనియెం గావున. 91

క. కృతికన్యాపతి వేంకట, పతియఁట కృతిభారతార్థపద్ధతియఁటయా
కృతిభవనిష్కృతియగునఁట, కృతివిగదానివుజగతిఁ గృష్ణకవీంద్రా! 92

వ. అని యివ్విధంబునం బ్రశంసించి తాంబూలస్వర్ణాంబరాభరణంబులం బరిష్కృతుంగావించిన నేనునుం బ్రహృష్టాంతఃకరణుండనై మత్కృతిపతి యగు శ్రీవేంకటాచలపతి నభివర్ణించెద. 93

సీ. ఏదేవదేవునిసాదరాలోకంబు, లోకంబులకు సౌఖ్యమాకలించు
నేపరాత్పరుదివ్యరూపానుభావంబు, భావంబులకు మేలు పాలుకొలుపు
నేజగజ్జనకునియిచ్ఛావిహారంబు, హారంబు ధారుణీచారుముఖికి
నేమహాబలశాలిహేలాకతాకంబు, తారంబువిష్టపత్రయమునకును

గీ. నేనుధీనిధికరిగాఁపుల్లై సుఖింతు, రంగబంగాళచోళకళింగవంగ
గౌళపాంచాలనేపాళమాళవాంధ్ర, శకయుగంధరముఖ్యదేశములనృపులు. 94

శా. ఆవిన్నాణపు వేలుపుం దొర ప్రపన్నానీకముల్ గొల్వఁగా
శ్రీవైకుంఠపురంబువెల్వడి లసచ్ఛృంగారుఁడై యిందిరా
దేవిందోడ్కొనిస్వామిపుష్కరిణికాతీరప్రదేశంబునన్
భావింపందగుహేమసౌధమున శుంభల్లీలఁ గ్రీడించుమన్. 95

సీ. ఆమోదమునరమారామాలలామంబు, మెఱుఁగారునురముపై మెఱపులీన
నహితలోకైకదుస్సహసహస్రారంబు, లాలితంబగుచుఁ గేంగేలనమర
ఘనతరామలకనత్కనకోత్తరాసంగ, దీధితియొడలిపైఁ దేజరిల్ల
భూరిగౌరికచారుహీరకకోటీరంబు, కోమరారును త్తమాంగమునఁ దనర

గీ. లలితధాతువిచిత్రశిలావిశేష, శేషగిరిశృంగశృంగారచితనిశాంత
బహుళమణిరాజరాజితభద్రపీఠి, సరసగతివేంకటాచలస్వామి వెలయు. 96

## షష్ఠ్యంతములు.

క. ఏవంగుణగణభృతికిన్, గేవలవిద్యాభిరతికిఁ గిల్బిషహృతికిన్
భావభవాకృతికిన్ విజ, యావహపరిణతికి వేంకటాచలపతికిన్. 97

క. శంకృతికిన్ చితదైత్యా, హంకృతికిన్ మణిగణోజ్జ్వలాభరణకృతా
లంకృతికిరణజయానక, భాంకృతికిన్ మదనసదృశభవ్యాకృతికిన్. 98

క. శరదరశరదంబువసుర, తరువరనిర్జరసరిత్సుధాకరకరస
త్వరహరహరగిరిగిరిచర, చరదురుతరతరుణకీర్తికాతోదరికిన్. 9

క. శ్రీలునకుఘనఘనాఘన, నీలునకవనీవనీవనీపకరక్షా
శీలునకు నబ్ధికన్యా, ఖేలనలోలునకు శేషగిరిపాలునకున్. 100

క. ఖరకరకరగరవైశ్వా, నరనరహరిహరిఖరారినవశౌర్యకలా
భరణునకున్ సకలకలా, భరణునకున్ శేషశైలవరవరణునకున్. 101

వ. అంకితంబుగా నాయొనర్పంబూనినశకుంతలాపరిణయం బనుమహాప్రబంధంబునకుఁ
గథాక్రమం బెట్టిదనిన. 102

# ప్రథమాశ్వాసము.

## కథాప్రారంభము.

తే. తాలహింతాలతూలరసాలసాల, మాలకతమాలకృతమాలమాలతీల
తాలతాళిగళద్రజస్థగితగగన, రామణీయంబునైమిశారణ్యపదము. 1

క. ఆనైమిశవనభూమిని, శౌనకశాండిల్యముఖ్యసంయమివర్యుల్
పూనిముఖంబునసూతుని, మానితగుణజాతుఁజూచిమదిముదమొదవన్. 2

వ. భారతకథాసుధారసంబు వీనుల నించుచు మమ్ముఁ గృతార్థులం గావించితి వందు శకుంతలాదుష్యంతోపాఖ్యానంబు సవిస్తరంబుగా వినవలయుం జెప్పుమనిన సూతుండు పరమహర్షసమేతుండై శౌనకాదిమహామునులకుం జెప్పెనట్లు వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె. 3

మ. కలదుర్విన్ బలగర్వితాహితకచగ్రాహగ్రహోద్యద్భుజా
ర్గళరాజద్ద్విజరాజగోత్రశిఖరద్రాజన్యసౌజన్యపు
ష్కలసద్వస్తుసమస్తహస్తినగరాఖ్యప్రఖ్యరాజన్వతీ
తిలకంబంగకళింగవంగముఖదిగ్దేశాధిపాశాస్యమై. 4

సీ. గురునైన భారతీవరునైననోడించు, విద్వత్ప్రవరులైనవిప్రవరులు
హరునైన దంభోళిధరునైనఁ దమకించు, రాజద్ద్యుమణులైనరాజమణులు
ఘనునైనమనుజవాహనునైనఁ దలఁకించు, నార్యాభిజనులైనయార్యజనులు
హరినైన గంగాలహరినైన విహసించు, బాహువిభవులైనపాదభవులు
గీ. వేదవిద్యాప్రభావభావితవితరణ, పరిణతయశఃప్రసారవిస్ఫారులగుచు
నలువుమీఱుదురగ్రవర్ణములధీరు, లాజవంజవధారులా రాజధాని. 5

ఉ. నందితనూత్నరత్నవరణప్రతివాసరచంద్రచంద్రికా
కందళదిందుకాంతఫలకస్రుతపాండురవారిపూరముల్
చెందఁగనందమై పరిఖ చెన్నెసఁగున్ నిజవంశరాజసం
క్రందనులున్నతన్నగరిఁ గాచుసుధాజలరాశికైవడిన్. 6

మ. స్ఫురదాకాశతరంగిణీమధురవాఃపూరమ్ములం ద్రాసఁగాఁ
గరమభ్రమ్మునకెత్తిహస్తినమహాగంధేభరాజంబనన్

హరినీలద్యుతితీవ్రవప్రవలయంబై యున్నతద్వారగో
పురమై హస్తిపురంబు పేరనఁగఁ బెంపుం గూర్చు నశ్రాంతమున్. 7

సీ. చూపట్టునొకవీథి సుకుమారతరపద, క్రమణమాతంగచంగములగములు
కనుపట్టునొకవీథి ఘణఘణక్వణరణ, ద్ఘంటికాశతశతాంగములగములు
సనిమీఱునొకవీథిఁ జక్రచంక్రమణాది, గమనదుర్గమతురంగములగములు
మొనసూపునొకవీథి ఘనభుజార్గళనిర, ర్గళవాహినీపురోగములగములు

గీ. తివురునొకవీథిబధిరితదిగిభరాజ, కర్ణకోటరపాటనక్రమసమగ్ర
పటహడిండిమభేరికాపణవమర్ద, ళప్రముఖహృద్యవాద్యకోలాహలములు. 8

సీ. ప్రసవాసవాసంగలసమానమదభృంగ, విసరైకశృంగారరసలవంగ
మనుభూతఫలసారఘనశుకవ్రజభార, వినమితఫలపూరవిటపివార
మతనుకేళివిలోలసుతనుపల్లవజాల, కృతనివాసతమాలతతవిశాల
మతులకోకిలపోతధుతపల్లవవ్రాత, నతలతాసంఘాతవితతచూత

గీ. మానమితచంమలసునకాలీనకలహ, కలితకలకలకలరవకులకులాయ
రంగదుత్తుంగతుంగనారంగరంగ, మలరునప్పురపరిసరోద్యానవనము. 9

సీ. కులుకుగుబ్బేతగబ్బిగుబ్బపాలిండ్లపై, వలపులీనుజవాది మెలఁగిమెలఁగి
యలసౌధములవన్నియలముద్దియలజాది, యాలరు శయ్యలఁ జేరి యలరియలరి
బెరసిపుప్పొడిగ్రమ్ము పెరటిలేమరువంపుఁ, దరులపందిరులపైఁ బొరలిపొరలి
మరుకేళివలయుకోమలికపోలములపైఁ, బురుఁగుఁ జెమ్మటలతోఁ బొదలిపొదలి

గీ. సరసపరిసరకాసారసారసార, సవిసరసరణిపరితఃప్రసరణభరిత
పరిణతపరాగపరిమళపవనడింభ, మోజనలరించమించునారాజధాని. 10

ఉ. కుంతలకేరళద్రవిళకోసలసింహళగౌళమాళవా
శ్మంతకరూశఘూర్జరదశార్ణకళింగశకాదిమేదినీ
కాంతకిరీటరత్నఫలకప్రతిబింబితపాదుఁడైన దు
ష్యంతుఁడు తండ్రితాతలక్రియన్ ధృతిసప్పరమేలు ధీరుఁడై. 11

సీ. ఏరాజుభేరికాభూరినిర్ఘోషంబు, ఘోషంబమరఁజేయుఁగుటిలనృపుల
కేరమ్యగుణశాలిభూరిప్రతాపంబు, తాపంబుగూర్చు నధర్మరతుల
కేమేటినిజభుజాధృతచంద్రహాసంబు, హాసంబుగావించునశనిధార
కేధన్యవితరణసాధుసంకల్పంబు, కల్పంబునకు వెలికాంతినెఱపు

గీ. నతఁడు కేవలనృపుఁడె క్రూరాట్టహాస, చకితచకితాహితాహితస్వర్ణపూర్ణ
విశ్వవిశ్వంభరాధురావిధురతరభు, జాగ్రజాగ్రద్బలుండు దుష్యంతవిభుఁడు. 12

సీ. కొదదీఱవానలుగురియు పర్జన్యుండు, జగతిముక్కారుసస్యములు పండు
గ్రామముల్ ధనధాన్యకటకంబులై యుండు నటిమిధేనువులుచన్నవసిపించు

బ్రాహ్మణోత్తములకుబాధలులేకుండు, నిత్యోత్సవంబులు నెగడుచుండు
సంధ్యలకాత్మజావాప్తిఁ గోర్కులునిండు, తరులనెప్పుడు పండ్లుతనిగనుండు
తే. దరతమంబులఁ జామరతంపరనఁగఁ, బాలచేరెత్తింటునలెభూప్రజలకు
నుత్తరోత్తరమభివృద్ధియొలయుచుండు, నెలమినద్ధాత్రి దుష్యంతుఁడేలు నపుడు. 13

వ. వెండియు నమ్మహీమండలాఖండలుండు రాజ్యంబు పాలించుచు గురుజనంబులయెడ వినయంబును సామంతులయెడ నెయ్యంబును మిత్రులయెడ మోదంబును శత్రులయెడ భేదంబును పౌరులయెడ లాలనంబును బ్రజలయెడఁ బరిపాలనంబును శిష్టులయెడ ననుగ్రహంబును దుష్టులయెడ నిగ్రహంబును జారులయెడ నద్వేషంబును శూరులయెడ సంతోషంబును నీతిశాస్త్రంబులయెడ శ్రవణంబును సదాచారంబులయెడఁ బ్రచరణంబును ధర్మసూక్ష్మవిశేషంబులయెడ నాభిముఖ్యంబును ధర్మేతరంబులయెడ వైముఖ్యంబునుం గలిగి దిగ్విజయసమాసాదితోపచయరథకరితురగభటవిహారసంకులంబు నక్కరినగరంబునం బితృపైతామహం బగురాజ్యంబు పాలించుచు నొక్కనాఁడు మహార్ఘమణిగణకిరణచ్ఛటాకంచుకితకాంచనసముంచితస్థూణాసుందరం బగునాస్థానమందిరంబునఁ బురోహితవిద్వత్సామంతమంత్రిప్రభృతు లిరుగెలంకులం బలసి కొలువ సింహాసనాసీనుండై పేరోలగం బుండునవసరంబున. 14

సీ. నెఱసంజకెంజాయ నెరసు లెన్నెడుపల్ల, జడలతో గరువంపునడలతోడఁ
దివుట తియ్యనితేనె దివురుప్రామినుకుల, పలుకుతో వజ్రంపుఁజలుకుతోడఁ
బరమభాగవతసంపదమీఱునూర్ధ్వపుంద్రములతోఁ జక్రచిహ్నములతోడ
మందానిలాఘాతకందళన్మహతీస్వనములతో హరికీర్తనములతోడ
తే. జడమతులఁదీర్చు నుత్తమజ్ఞానఘనుఁడు, ధర్మసూక్ష్మార్థనిర్ణయతత్పరుండు
లోకసంచారికాలత్రయీకథావి, శారదుఁడు వచ్చె నచటికి నారదుండు. 15

తే. దేవమునిరాక విని ధరిత్రీకళత్రుఁ, డెదురు చని భక్తిపదముల కెఱఁగి రత్న
చిత్రితవరాసనమున నాసీనుఁజేసి, యర్ఘ్యపాద్యాదిసత్కార మాచరించి. 16

వ. కుశలప్రశ్నపూర్వకంబుగా బహువిధసంభావనావచనంబుల నమ్మహాత్మునిచిత్తం బారాధించి తదనుమతి నుచితపీఠంబునం గూర్చుండి కొండొకతడ వజ్జడదారిపలుకులకుఁ బ్రహృష్టాంతరంగుండై యమ్మునిపతి ముఖకమలంబునం జూడ్కి నిలిపి సవినయంబుగా ని ట్లనియె. 17

ఆ. ఎచటనుండి నీర లిటకు విచ్చేసితి, రేమికతము చెప్పవే మహాత్మ!
మిమ్ముఁ జూడఁగంటి మీదయాదృష్టిచే, నభిమతార్థలాభ మందఁగంటి. 18

వ. అనిన దరహసితముఖుం డై నారదుం డి ట్లనియె. 19

మ. పురుహూతప్రముఖామరాధిపకళాపూర్ణప్రభాశాలివై
నరనాథుం డుదయించుచునట్టిఘను సన్మానంబునం జూచుచే

పరమార్థం బనితోఁచున ట్లగుట భూపాలాగ్రణీ ! మాకునె
వ్వరితో నేమగుధర్మవత్సలుల మై వర్తింతు మే మెల్లెడన్. 20

వ. అట్లుంగాక యింద్రాదిదిక్పాలకసందర్శనంబును గంగాదిపుణ్యతీర్థాచరణంబును గురుక్షేత్రాదిపుణ్యక్షేత్రావాసంబును గాంచ్యాదిదివ్యస్థలావలోకనంబును భవాదృశమహారాజ్యాధిగమనంబును మాకు నవశ్యకర్తవ్యంబు లైననొకవిశేషంబు గలదాకర్ణింపుము.

సీ. శ్రీమహాదేవీలలామంబు సైదోడు, వేవెలుంగులవేఁడివెలుఁగుజోడు
యామినీకామినీకామునం డగువేల్పు, చిన్నారిపొన్నారిజింకదాల్పు
కటికిచీఁకటులనొక్కట మ్రింగుజగజెట్టి, కలశపాథోరాశికన్నపట్టి
మేటిదేవతలకామెత లొసంగెడుప్రోడ, తొగనాలుగంటికిఁ దోడునీడ
తే. కడిఁది జడదారిసిగపూవు కళలప్రోవు, మెలపులకు సీమ కాముని మేనమామ
కత్తివేల్పుమఅందిభోగములఁగొంది, రిక్కగమిమక్కువబోజుంగు రేవెలుంగు. 22

క. కాంచెన్ మృగలాంఛనుఁ డొరు, నంచితనయుఁ దనయుబుధుఁ బదానతవిబుధున్
బ్రాంచితనుతిఁగనుసుతుఁగని, పెంచెఁబురూరవుబుధుండు భృతగౌరవుఁడై. 23

చ. ఒనరఁ బురూరవుండు దనయుం దనయున్నతిఁ గాంచె నాయువున్
ఘనుఁ డతఁ డాత్మజున్ బడసెఁ గంతు జయంతు జయింతు నన్మదిన్
గనదనురూపరూపయుతుఁ గానహుషున్నహుషుండు గాంచె నా
య్యన భుజశౌర్యశీర్యదభియాతియయాతినయాతిలాలసున్. 24

వ. మఱియు నయ్యయాతికిఁ బూరుండును బూరునకు జనమేజయుండును జనమేజయునకుఁ బ్రాచీశుండును బ్రాచీశునకు సంయాతియు సంయాతికి హసంయాతియు హసంయాతికి సార్వభౌముండును సార్వభౌమునకు జయత్సేనుండును జయత్సేనునకు సురాచీనుండును సురాచీనునకు మహాభౌముండును మహాభౌమునకు సయుతానియుతుండును సయుతానియుతునకుఁ గ్రోధుండును గ్రోధునకు దేవాపియు దేవాపికి రుచికుండును రుచికునకు మతివరుండును మతివరునకుఁ ద్రసుండును ద్రసునకు నీలుండునుం గలిగిరి. యన్నీలునకు రథంతరాదేవివలన నుదయించి సోమాన్వయంబు కీర్తిపౌరుషంబుల కగ్రగణ్యంబుగా వెలయించు మహాభాగుండవ ట్లగుటం జేసి. 25

సీ. ఒకతాతకువలయాధికరంజనంబున, నఖిలలోకములరా జై తనర్చె
నొకతాతవిద్యాసముద్యమాపాదియై, యతిబోధమున బుధుం డనఁగ నెగడె
నొకతాతభూమిభృన్నికరశాసనమున, నధికుఁడై ప్రాచీశుఁ డనఁగఁ బరఁగె
నొకతాతదినదినప్రకటదానంబున, మనిసార్వభౌముఁడై మహిరహించె
తే. నొకఁ డొకనికన్న మిన్నయై యున్నతంపుఁ, బెంపుదలకొత్తఁ బ్రజలను బెనిచి మనిచి
ఘనులఘను లాచరించుదీవనలఁ దనరి, రదిగదానీదుసంప్రదాయముసుమార !. 26

క. శైలంబున్ శైలంబిరు, గేలంగిలించిహాళిఁ గేళీగతులం
దాళగతింజఱచితివో, బాలుఁడవై యాడునాడుబలిమికలిమిచేన్. 27

తే. వనులఁ గ్రీడించుదుష్టసత్త్వములవలన, నాశ్రమమ్ములనొదవెనుహాశ్రమమ్ము
వెడలుపుడవికినిపుడకావింపుమింపు, తాపసహితాప్తిమాకుఁ బ్రతాపసహిత! 28

వ. వినుము ధరణీవలయపరిపాలననిష్ఠాగరిష్ఠు లగునృపశ్రేష్ఠులకు శాస్త్రసమ్మతం బగుట మృగవ్యం బవశ్యకర్తవ్యంబు గావున నారణ్యకభటపరివృతుండ వై గిరితరుకంటకశిలా దుర్గంబు లగుమార్గంబులు నిరోధించి శరభశార్దూలాదిదుష్టసత్త్వంబుల సంహరించి యాశ్రమంబులకు సౌఖ్యం బాపాదింపు మమ్మహామునులయనుగ్రహంబునం జక్రవర్తిలక్షణలక్షితుం డగుకుమారుం డుదయించి వంశకరుం డగునని యాదేశించినం బ్రమోదపులకితస్వాంతుండై దుష్యంతుం డట్లకాకయని యంగీకారపూర్వకంబుగాఁ బ్రణమిల్లి వీడుకోల్ప నాశీర్వచనముఖరముఖుం డై యామంత్రణం బాచరించి యంతర్ధానంబుచేసినం బదంపడి యప్పుడమిఱేఁడు మృగయావినోదకౌతుకాయత్తచిత్తుండై యుండునవసరంబున నిదాఘంబు వర్ధిల్లుటయు. 29

సీ. భానుఁడన్ పూర్వాబ్ధిబడబాగ్ని కెదురుకో, ల్వచరించు నపరాబ్ధిబాడపంబొ
పొడిచివారవిఁజీయపూర్వేద్యురవసాన, చరమాద్రిదవనివిష్టజ్వలనమొ
ప్రతిమాధవోష్ఠమై ప్రబలిదిక్కుల నేర్చు, నాభీలనృహరికోపానలంబొ
ప్రాక్సపత్నిఁగరంచుభర్తఁజూచిప్రతీచి, యొలయించు వేఁడినిట్టూర్పుగమియొ

తే. తరతమంబులఁదఱుగనిత్రంపిగాఁగఁ, దపనతపనీయమాతపతాపవహ్నిఁ
గ్రాఁచుకాలకళాదుపూతాక్కరచయమొ, నాఁగఁదగెఁబశ్చిమానిలోగ్రాగమంబు. 30

మ. లలినుర్వీతలముంబగిల్చి నభమెల్లందానయైయిమ్ములం
గలకీలాలపుజాలుమేలుడిపి తన్గ్రాఁచన్ దలంపన్ మహా
బలునవ్వేసవివహ్నిదాశరణమున్ బ్రార్థించితన్మైత్రిను
జ్జ్వలుఁడై నాఁటనుగోలెవాయుసఖుఁ డన్ ప్రఖ్యాతిఁ గాంచెన్ ధరన్. 31

మ. అహహాలోకములేకొలందిమనుఁ గీలాభీలవాతూలదు
స్సహమైతీండ్రిలుమండువేసవికి నీశశ్రీశవాగీశుల
న్నహమున్ మూర్ధమునందుశయ్యానిగమవ్యాపారపాత్రంబునన్
బహుమానింతురువారిఁదత్సమయతాపక్రాంతిశాంత్యర్థమై. 32

ఆ. పగలువిస్తరించిమిగులవేఁడిమిచూపు, తపనుఁజోరకచాయతమలనీఁగెఁ
బరమసాధ్వియయ్యుభర్తవెన్నాడెనే, తగనిశిక్షసేయఁదగదు పతికి. 33

తే. సూర్యుఁడునిజప్రతాపంబుచూపసూర్య, కాంతములురేఁగినిప్పులుగ్రక్కఁదొడఁగె
నినుఁడుకోపింపఁ బరివారమినుమడించి, కడిమిచూపుటధరణినిక్కంబకాదె. 34

సీ. యంత్రధారాగృహాభ్యంతరాళములందు, ఘనవర్ణినీపయోధరములందుఁ
గమనీయగోస్తనీకాయమానములందు, ఘనసారకదళికావనములందు
బహుపాదపాదపప్రబలవాటికలందుఁ, గాసారతీరసైకతములందు
మల్లీమతల్లికావల్లీగృహములందు, నికటపానీయశాలికలయందుఁ
ఆ. బరువమగుపండువెన్నెలబయళులందుఁ, దరళితమృతాళతాలవృంతములయందుఁ
గేవలాసక్తులగుచుభోగింపమరిగి, హాయరామందువేసవిఁబతులుసతులు. 35

తే. అటనభంబునడంబయ్యెనంబుదంబు, పశ్చిమంబుననింద్రచాపంబుదోఁచె
వాలనితూరుపుగాడుపులుత్తరమున, నవనవతటిల్లతావితానంబుబెరసె. 36

సీ. తపముపెంపునఘోరతమమైదిశలఁబ్రాఁకె, జలజబాంధవుఁగప్పుశార్వరంబొ
కేకినీవృత్తభంగికిఁగూర్చుమెఱపులఁ, గరదీపికలఁజేరుకజ్జలంబొ
పర్జన్యశరణంబుప్రాపించిగఱులతోఁ, జనలఁగ్రుమ్మరుశిలోచ్చయచయంబొ
ధరణీధరముతేర్చుదవహవ్యవహమున, వెడలుధూమస్తోమవిస్తరంబొ
గీ. యోగకళయభిముఖముగానొలయఁజూచి, శ్రీమహావిష్ణుపదముఁగ్రైసేయుటకును
వెడలునిద్రావధూటిమైవిలసనంబొ, నాఁగనభమునవడరెఘనాఘనంబు. 37

క. తళతళమెఱసెన్మేఘము, పెళపెళనుఱిమెన్నభంబుబీఁటలువాఱం
బలపలగురిసెన్వర్షము, జలజలనిలనింద్రగోపజాలమురాలెన్. 38

తే. తపమునకువిఘ్నకరియంచుఁదలపఁడయ్యెఁ, డోలయువర్షావధూటిపయోధరముల
వేయికరములనింపెనవ్వేడబమున, నపుడశాంతించెనతనిమహాతపంబు. 39

ఉ. మించెఁదళత్తళద్రుచులుమీఱిమెఱుంగులమొత్తముల్ విడం
బించెదిగంతరాళములభీతికృదూర్జితగర్జితధ్వనుల్
నించెఘనాఘనంబు ధరణీవరణంబునభూరివారిన
ర్తించె మయూరవారము పరిస్ఫుటబర్హసమర్హణార్హమై. 40

శా. అన్యాయంబున హెచ్చి గ్రీష్మఋతురాజశ్రాంతముల్భోజనో
దన్యాతాపమునేర్పరింపఁగనిక్రోధస్ఫూర్తిగర్జిల్లిప
ర్జన్యుం డభ్రరథస్థితిన్ మణిగణచ్ఛాయల్ దలిర్పన్మహా
జన్యస్థేమమునూనెనో యన శరాసారంబు పర్వెన్ వడిన్. 41

వ. వెండియుం బుటపాకభాస్వరకార్తస్వరలతావితానంబులతెఱంగునం దుఱంగలించు
మెఱుంగులమొత్తంబులును, మెఱుంగులమొత్తములతోడ నువార్తమ్ములై మందర
మంథానమథనపరిక్షుబ్ధదుగ్ధజలనిధినిర్ఘోషంబులవిధంబున నూర్జితంబు లగుగర్జితం
బులును, గర్జితంబులతోడం బరిస్ఫూర్జితంబులై దశముఖసంగ్రామసమయసమ్మోహన
సముద్దామరామకరలాఘవవినిర్గతశరాసారంబులకరణి ఘోరంబు లగుధారాళధారా
ధరధారాసారంబులును, ధారాసారంబుల ధరాపరాగంబులు దుర్దమంబు లగుకర్దమం

బులైనకొలంకు నిలువక జాలువాఱి కాలువలై నిలుకలేక తెప్పదెరలం బొరలుజలప్రవాహంబులును, జలప్రవాహంబులతరణంబులకుం గరణంబులులేక యిఱుగడలం బఱలుపడి పడిగాంపులై యున్నయధ్వన్యులును, నధ్వన్యు లగుపతులయోగక్షేమసమన్వేషణంబు లగుభాషణంబుల ముఖరంబు లగుముఖంబుల విన్నందనం బొలయ నిట్టూర్పు నిగుడ్చుచుం దదాగమనంబున కెదురుసూచుకుటుంబినులును, కుటుంబినులధారణంబు లకుం గారణంబు లయినకృషివ్యాపారంబుల నపారంబులగు హాళహాళికలం జెలంగు ప్రబలహాలికులును, హాలికులపరిశ్రమంబులం బ్రశస్యంబు లగుసస్యంబుల నుదారంబు లగుకేదారంబులును, గేదారంబులసమృద్ధి నభివృద్ధిం గాంచువరగ్రామంబుల శుభసన్నివేశంబు లగుదేశంబులుం గలిగి వర్షాగమంబు సుగమంబై ప్రవర్తిల్లునవసరంబున. 42

వచ్చెన్ శరదాగమంబొగి, విచ్చెన్నేత్రాంబుజములు విష్ణుఁడు ధరపై
హెచ్చెన్ గానవనంబులు, మెచ్చెన్ బకవిసర మెసఁగి మెసవుకసవులన్. 43

చ. కొలఁకులు దేఱెఁ బద్మినులకుం గను వేఁదుఱు దీఱె మేఘముల్
వలఁకులఁ జేఱె డొంకలను వంకలఁ బంకము లాఱె భేకికా
హాళహాళికంబులాఱెఁ గలహంసరుతమ్ములు మీఱెఁ గేకినుల్
వెలవెలఁ బాఱె సస్యము నవీనరుచిం దనరారె నత్తఱిన్. 44

చ. అరయవితీర్ణిచే ఘనత నంది పయోదము భూరిఘోషవి
స్ఫురత సపంకజీవన మొసంగె జనంబులకేటిధర్మము
ర్వరనిఁక వారికల్మషము వాఁపెదనంచు రహించెనో యనన్
శరదృతువొప్పెనా హృదయసమ్మద నిర్మలవారిపూరమై. 45

వ. ఇత్తెఱంగునం దుఱంగలించి శరద్వాసరంబు భాసురం బగుటయు నారదమహాముని వాక్యంబులం బుట్టినయాగ్రహావేశంబున దేశంబులయోగక్షేమంబులఁ దేరంబనిచిన చారు లాదుష్యంతునకుం బొడసూపి జయజయశబ్దపూర్వకంబుగా మ్రొక్కి మహారాజ శిఖామణీ! దేవరయానతి నలుదెసల యోగక్షేమంబు లరసివచ్చితి మ్మహామునివాక్యంబుల నృతంబగునే కరి కిరి తరక్షుహర్యక్షప్రముఖంబు లగుసత్త్వంబుల గిరితరంగిణీతటోద్దేశంబులు దుష్ప్రవేశంబు లై యున్నయవి నయాచరణపరిణతసత్త్వవితరణంబున నార్తులకు శరణంబ వగుము. 46

చ. లలదురుకాశచామరవిలాసముపాండురపంకజాతప
త్రలసనముం బొనర్చుచు శరద్రమణీమణితోడు నీడగా
వెలువడి వెంటనంటి యటవీతటవీథుల సత్త్వకోటులన్
నిలకొననీక త్రుంపఁ దగు నీలకుమార కుమారవిక్రమా. 47

క. అనిచారులువినిపించిన, వినివారలఁగనిహసించి విభుఁ డిట్లనియెన్
ఘనధాటిన్ వనవాటిన్, గొనగోటన్ సత్త్వకోటిఁ గ్రుమ్మెద నెమ్మిన్. 48

క. రాఁబనుపుఁడు పార్వతికులఁ, దేఁబనుపుఁడు తెఱఁగుపఱచి తేరిటసఱువం
గాఁబనుపుడుజయభేరిన్, వేఁబనుపుఁడు కర్మకరుల వేగిరపఱుపన్. 49

వ. అని యివ్విధంబున. 50

క. ఆఖేటమునకుధాత్రీ, శేఖర్షభుఁడనుమతింప లేలెండనుచున్
శ్లాఘించుచుఁబడవాళుల, లాఘవమునఁబనిచిరగ్గలంబుగఁ జారుల్. 51

వ. తదవసరంబున. 52

మహాస్రగ్ధర. మృగయాప్రస్థానభేరిన్ మిగులఁజఱచినన్ మీరుఘోషంబుపేర్మిన్
గగనంబున్ భూతలంబున్ గడగడపడఁకెన్ గంధులింకెన్ దలంకెన్
దిగిభశ్రేష్ఠంబు లెల్లం దిరదిరదిరిగెన్ దేవయానోత్తమంబుల్
నగముల్ ఘూర్ణిల్లె నానానగచరవరముల్ నద్దెసల్ప్రాఁకె భీతిన్. 53

వ. మఱియు నజ్జనపతి మజ్జనంబాచరించి చీనాంబరాభరణమాల్యాంగరాగంబుల నలంకృతుండై కాల్యకరణీయంబులు దీర్చి యగ్నిసమారాధనంబు నడపి గోభూహిరణ్యాది దానంబుల బ్రాహ్మణులం దనిపి భక్ష్యభోజ్యంబులం దృప్తుండై తనుత్రాణశిరస్త్రాణంబులు దాల్చి సన్నద్ధుండై భూసురాశీర్వచనపూర్వకంబుగా శుద్ధాంతంబు వెలువడి కక్ష్యాంతరంబులు గడచి యేనుంగుమొగసాలకుఁ జేరంజనునవసరంబున. 54

సీ. మెఱుఁగువజ్రములఁ బమ్మినకమ్ములనుసుగాఁ, గలకలధౌతచక్రములతోడఁ
బచ్చరామొసలివాపవడంపునొగలపై, నొఱపైనజలపోతయుగముతోడఁ
బసిఁడిచట్టపులోవ పద్మరాగముల చప్పరము చెక్కడపుఁగంబములతోడఁ
నీలంపుటిరుసు టందికనమర్పఁ దలిర్చు, కెంపురామలుపుఁ డెక్కెంబుతోడఁ
తే. గొసలజగజంపుముత్యాలగొడుగుతోడ, నిగనిగత్పుష్యరాగఘంటికలతోడఁ
జతురవల్గనవల్గదశ్వములతోడ, సారమగు తేరుసారథి చేరఁదెచ్చె. 55

వ. ఇవ్విధంబున సారథి తేరాయితంబు సేసి తెచ్చిన. 56

చ. వలగొని మ్రొక్కుచుం జతురవైఖరి నారథతల్లజంబుపై
నెలకొని రా ధరాపతికి సెయ్య మెలర్పనివాళులిచ్చుచున్
జెలువము మీఱఁగ్రొవ్విరుల సేసలుచల్లిరి భామినుల్ నిర
ర్గళజయభేరికాపటహకాహళముల్ మొరయం బొరింబొరిన్. 57

వ. ఇట్లు మదద్విరదరథతురగసైనికనికరదుర్గం బగురాజమార్గంబున మందగమనంబునం బురందరవిభవంబునం జనిచని పురంబు నిర్గమించి. 58

చ. పరిఘభుసుండికాముసలపట్టిసకుంతకుఠారశూలము
ద్గరకరవాలతోమరగదాశరచాపకటారధారులై
పరిగొని యగ్రభాగమునఁ బార్వతికుల్ నడనన్ మహీతలే
శ్వరుఁడు రథస్థుఁడై కుసుమశాలివనాలి వయాళి వెల్వడెన్. 59

వ. ఇట్లు ఘోరంబులగు కాంతారంబులు ప్రవేశించి యప్పుడమిఱేఁడు వీరభటులం
బురికొల్పిన. 60

సీ. ఘుర్ఘురధ్వనులఁ దార్కొనువరాహంబులఁ, గడిఁదిబల్లెములతోఁ బొడిచిపొడిచి
కినిసి గాండ్రిలుచుఁ బైకొనుపంచనఖములఁ, బోరుటేఁటెల డిందుపఱిచిపఱిచి
కనికాండ్రుపొడిచి మార్కొనుసైరిభంబుల, ముసలముద్గరముల మోఁదిమోఁది
ఘుల్లురంచు నెదుర్చుకంఠీరవంబులఁ, జంద్రహాసంబులఁ జదిపి చదిపి
తే. గిరులచరులను దరులను దరులఝురుల, దొరలఁబొరలుచుఁ జెరలాడుకరులరురులఁ
గెరలిమరలినఁ దెరలినఁ దరలనీక, వెఱపుమఱి పేది పొడిచిరి వీరభటులు. 61

శా. ఆరాజన్యుఁ డుదగ్రుఁడై పొదివి సింహవ్యాఘ్రభల్లూకభూ
దారర్క్షాదికదుష్టసత్త్వసతతోత్థానంబు చాపస్ఫుర
న్నారాచప్రముఖాంబకంబులజడిన్ మాయించుచున్ గ్రక్కునన్
ఘోరారణ్యపదాశ్రమంబులఁ బరిక్షోభంబు మాన్చెన్ గృపన్. 62

వ. ఇవ్విధంబునం బుణ్యనదీకూలంబులను గులకుధరపరిసరంబులను బావనాశ్రమనికటం
బులను బరిభ్రమించుక్రూరసత్త్వంబుల ననర్గళప్రకారపరిణత శరాసారంబులఁ బడలు
పడం జేయుచు. 63

క. ఘనసదములవనపదములఁ, జనిముదములరారదుష్టసత్త్వప్రతతిన్
మునిపదముల జనపదముల, ననుపదమును గెడల నృపతి యతిముతినఱకెన్. 64

ఉ. ఈరముచెంత మేయునొకయేణము నేసినఁజూచి తత్ప్రియ
స్త్రీరహిఁ బాసి వల్లభునిసేమముఁ గోరుచునడ్డ మయ్యెఁ ద
ద్దారుణహృద్వ్యథం దెలిసితానడరించుశరంబు క్రమ్మఱన్
మారటతూపునన్ దునిమె మానవభర్త దయాసమగ్రుఁడై. 65

క. గవయింగవయీడైతమిఁ, గవయుంగవ యుంబుమీఁద గవగవగవియం
గవియించిన జాగిలములఁ, గవియంగానీఁడు భర్త కరుణాన్వితుఁడై. 66

క. కదళీదళములనీడం, గదళియుఁ గదళంబు నిదురఁగైకొనఁ బొదువం
గదలెడుజాలరులంగని, కదలంగానీఁడుభర్త కనికరమొలయన్. 67

క. పున్నాగంబుల వలగొని, పున్నాగము విఱువఫణులు బుసబుసలాడన్
బున్నాగమళుకనానృప, పున్నాగముచూచిచూచి పొరిఁబొరి నవ్వెన్. 68

వ. ఇవ్విధంబున నమ్మహీకాంతుండు హేమంతశిశిరవాసరంబుల మృగయావినోదంబులం
దవిలి వర్తిల్లునవసరంబున. 69

ఉ. మావుల నేలుమన్నెదొర మందసమీరునిసంగడంబు నె
త్తావులతావు తామరలతంపర జాజి తొలంగుఁ బావలేఁ

దీవమిటారిజవ్వనపుదీముపి కాళుల మెట్టపంటఁ గ్రొం
బూవిలుకానిసాహిణపుఁబ్రోవరి యామని వచ్చె నత్తఱిన్. 70

సీ. తొలుదొల్తఁ బండుటాకులు రాలినవెత్తి, యెుండుకెండిరువుల నోటవుమీఱెఁ
బదపడితలిరుజొంపములఁ దుంపెసలాడి, పసరుమొగ్గలతీవి వెసకమెసఁగె
వెనువెంటముకుళముల్ విప్పువాఱఁ దనర్చి, విరులకెండములతో విఱ్ఱవీఁగెఁ
బోడ్తోడ నెత్తావిదొరయుపుప్పొడిరేఁచి, కమ్మఁ దేనియసోనఁ గడలుకొలిపెఁ
తే. ప్రకటశుకపికశారీమధుకరనికర, సుకరకురవకమరువకాశోకకులక
తిలకసహకారముఖధరిత్రీరుహాళి, హాలిఁ బాలించునవవసంతాగమమున. 71

లయగ్రాహి.—
అందములఁ జిందుకురువిందములచందమునఁ గెందళుకులందివిరికందొవలవిందై
సందుగలయందొడుపుక్రొందలిరులందనరుపెందరులఁ జెందిచెలువొందువిరులందుఁ
గందళదమందమకరందరసమందికొనిముందుతమసుందరులకుందనుపుమందా
రుందనిసిడెందములరందివమునంది మొరయందగుమిళిందములబృందములక్రందుల్. 72

ఉ. గుమ్మనుకమ్మతెమ్మెరలకుందులకించి వసంతవేళలన్
గొమ్మలుకాననాంతరనికుంజములన్ జెలువారనొంటిమైఁ
బమ్మినరక్తిచే నెనయుపల్లనకోటులదూరనేలకో
కొమ్మనికూడి క్రొవ్వలపుఁ గూర్చెబళీసుమనస్సమూహముల్. 73

ఉ. ప్రీతిఁదలిర్చె మాధవుఁడు పెంపెసలారెడువేళ భూమిరు
డ్జాతులకెల్ల నందు నొకజాతిరహింపక యున్కిఁ జూచి త
జ్జాతిరహింపనిద్దురమిషంబునఁ గన్గొనఁడయ్యెమాధవుం
డాతెఱఁగట్లగున్ భువినవాశ్రితులం గణుతింతురెవ్వరుల్. 74

వ. ఆసమయంబున. 75

ఉ. మోదమొనర్చెఁ బుప్పొడులమ్రుగ్గులపై నొఱపైనమొగ్గలన్
గేదఁగిపూలటెక్కెములఁ గెందలిరాకులతోరణంబులన్
బ్రోదివహించుపక్వఫలపుంజములన్ శుకకోకిలాళిస
న్నాదములన్నికుంజభవనంబులనీలన్నృపాలసూతికిన్. 76

వ. ఇట్లు వసంతసమయసముచితకిసలయకుసుమవిసరసరసరసాలప్రముఖసాలరుచిరంబులగు నుద్యానంబులం జూచుచుం జనునమ్మహారథునిరథవేగంబునకుఁ గాక నీరువట్టునం బీఱువోయి సైనికు లంతనంత నిలిచినం జనిచని. 77

మ. అటఁ గాంచెన్ నరలోకవర్యుఁడు సమగ్రాశ్చర్యుఁడై మాలినీ
తటభూమిం బనసానసామ్రసరళద్రాక్షామ్లికాశాల్మలీ

వటసారంగలవంగలుంగలవలీవాళాదిశాఖిచ్ఛటా
రటదున్మత్తవిహంగచంగయుగళభ్రాజన్మహోద్యానమున్. 78

వ. ఇట్లనతిదూరవర్తి యగునయ్యుద్యానంబుఁ గనుంగొని హృదయానందపోషంబు లగు
నందలివిశేషంబులకు నాశ్చర్యంబు నొందుచు సూతునితో ని ట్లనియె. 79

క. ఆనందనవనముంబలె, నానందనమాచరించు నశ్రాంతంబున్
దైనందినఫలకుసుమ, శ్రీనొందిన యివ్వనంబు చిత్తంబునకున్. 80

సీ. ఘనసారఘనసారకదళికామోదంబు, నాసాపుటప్రీణనంబొనర్చు
ఫలపూరఫలపూరమిళదామ్రజగలంబు, రూఢిమైరసనకు రుచులు గొలుపుఁ
గలకంఠకలకంఠకాకలీకలనంబు, శ్రవణరంధ్రములరంజన మొనర్చు
వనజాతవనజాతఘనచాకచక్యంబు, నయనాబ్జములకు నానంద మొసఁగు
తే. సవిధవివిధాగమక్రమస్రంసదంస, లసుమరసమగ్నమాలినీలలదభంగ
భంగశీకరనికరార్ద్రిపవనడింభ, మవయవములకు నుల్లాసమావహించు. 81

క. జ్ఞానేంద్రియపంచకమున, కానంద మొనర్చుచున్న యదియట్లగుటన్
మానీశ్వరుఁ డొక్కరుఁడి, క్కానన యాశ్రమముగాఁగ గైకొనఁబోలున్ 82

సీ. తాపసార్భకకరప్రాపితాహారంబు, రుచిచూచుగండభేరుండచయము
గండభేరుండముల్ కండూయనముచేయ, జతగూడి క్రీడించుశరభవితతి
శరభచంగముల విస్ఫురదూరువులమేలు, లూని నిద్రించుపంచాననములు
పంచాననములతోఁ బరిచయంబులు చేసి, భయమేదివిహరించుభద్రకరులు
తే. భద్రకరికరశీకరప్రబలసేక, సరళకర్పూరకదళికాతరులనీడఁ
బొరలుకూర్జాలములమీఁద నొరయు నెలుక, లద్భుతక్రమమైన యీయాశ్రమమున.

సీ. వేదాంతవాగర్థవివరణంబొకచోట, నొకచోటనృత్యన్మయూరనివహ
మధ్వరక్రమసముద్యమఘోష మొకయోర, నొకయోర మత్తాళినికరగీత
మభ్యాగతబ్రాహ్మణార్చనం బొకక్రేవ, నొకక్రేవఁ బారావతకలరావ
మతిఘోరనియమసంయమియాధ మొకపజ్జ, నొకపజ్జ శారికాధికవిలాస
తే. మఖిలతంత్రస్వతంత్ర సంఖ్యావదగ్ర, గణ్యపుణ్యకథాసుధాకలన మొకట
నొకటనవకుంజ పంజరశుకమ్ము మాట్కి, శాంతశృంగారముల వేడ్కఁ సలుపునిందు. 84

క. ఈయాశ్రమతిలకమునకు, నేయాశ్రమ మైన ధరణి నీడనఁదగునే
పాయకతపమీయెడనస, హాయుండై సేయుచున్న యతఁడెవ్వరొకో. 85

క. ఆమునిసుత్రామునినభి, రాముని సేవింపవలయు రాజల్లతికా
ధామమ్మునఁ బ్రేమమ్మున, సేమమ్మున నిలుముహూరులు సేదలుదేరన్. 86

క. అనుచుం జనుచుం జనుచున్, మునిచంద్రునిఁ జూడఁ గోరి ముదమెదనొదవన్
దిననాథతేజుఁడగున, జ్జననాథుఁడు తేరుడిగ్గి సత్వరుఁడగుచున్. 87

వ. ఇవ్విధంబున నన్నరపతి రథావతరణంబుచేసి విశాలరమణీయం బగులతామండపంబున రథంబు నిలుపునట్లుగా సారథిం బనిచి సవినయంబుగా నాశ్రమాభిముఖుండై నడచె ననవిని కుతూహలాయత్తచిత్తుండై జనమేజయుండు తరువాతిచరితం బడుగుటయును. 88

చ. సనకసనందనాదిమునిసన్నుతపావన! రమావినోద! కాం
చనమయవాస! శత్రుజనశాసన! దాసనమస్క్రియాప్రియా!
వనరుహనేత్ర! పత్రరథపత్ర! పవిత్రచరిత్ర! సామగా
యనఘనశేషశైలనిలయా! వలయాదివిశేషభూషణా. 89

పంచచామరము. పురాణభోగిభోగభాగ! పుణ్యగణ్యవర్తనా!
విరించిసంచితప్రపంచవిశ్రుతాత్మకీర్తనా!
స్మరాతిసుందరాంగ! సత్తమస్తమోవికర్తనా!
చిరస్ఫురద్విశేషశేష! శేషశైలవర్తనా. 90

గద్య. ఇది శ్రీమత్కౌసల్యానందన ప్రసాదసమాసాదితకవితావిచిత్ర మైత్రేయసగోత్ర నృసింహగురుపుత్త్ర కృష్ణకవిప్రణీతం బైనశకుంతలాపరిణయం బనుమహాప్రబంధమ్మునం దిష్టదేవతాప్రార్థనంబును, కృతిపతిగుణకథనంబును, గ్రంథావతరణంబును, దుష్యంతనారదసంవాదంబును, ఋతువర్ణనంబును, దుష్యంతమృగయావినోదనంబును మొదలగు విశేషంబులం గలిగిన ప్రథమాశ్వాసము.

శ్రీరస్తు

# ద్వితీయాశ్వాసము.

శ్రీకర ! పరభీకర ! ర
త్నాకరగంభీర ! పండితవశీకర ! ద
ర్వీకరవరపర్యంక ! గు
ణాకరమణివలయ ! వేంకటాచలనిలయా. 1

వ. దేవా! వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లు దుష్యంతుం డయ్యాశ్రమంబుం బ్రవేశించి యందలిమునికుమారులవలన నది కణ్వాశ్రమంబనియును నమ్మహాత్ముండు తీర్థయాత్రాచరణంబునకు వెడలె ననియును విని విఫలమనోరథుం డయ్యును సాంగికంబు లగుశుభసూచకంబుల నిరూపించుచు వధూజనసల్లాపంబు లాలించి యవ్విశేషం బన్వేషింపం దలంచి. 2

శా. ప్రాంచద్బాలరసాలమూలమునఁ శుంభల్లీల నాసీనుఁడై
కాంచెన్ బార్థివమౌళి పూఁబొదలయిక్కం బక్వబింబాధరం
గించిత్కుంచితకుంతలన్ మణినిభాంగిన్ జక్రవాకస్తనిన్
జంచద్భ్రూయుగమధ్యనష్టమునిశాచంద్రాలికం బాలికన్. 3

తే. కాంచిమదనవికాసంబు గౌరవంబు, సాదరాలోకనముసంశయంబుమరలు
విస్మయంబునురాగంబువెలుఁగుదోఁప, భావశబలాంతరంగుడై పార్థివుండు. 4

వ. ఇట్లు కనత్కనకరంభాసుభగంభావుకకదంబకదంబకమధ్యంబున ద్రాక్షాగుళుచ్ఛరింఛోళికామధురమధురసామోదమేదురమధుకరనికరఝంకారసంకులం బగులవలీకాయమానంబు చేరువం గుసుమితలతావలంబనంబునంగ్నసరునవ్వనరుహముఖిం గాంచి యనన్యకన్యాసామాన్యం బగునక్కన్యకామణిలావణ్యంబునకు నాశ్చర్యంబు నొందుచు. 5

క. శరణాగతభరణాతత, కరుణావరుణాలయుండు కమనీయసుధా
కిరణాన్వవాయమణియ, య్యరుణాధరఁ జూచి సందిహానుండగుచున్. 6

క. సురకన్యకయో విద్యా, ధరకన్యకయో నిజంబు తర్కింపఁగఁ గి
న్నరకన్యకయో కాకి, న్నరకన్యకలందు నిట్టినలువుం గలదే. 7

పంచచామరము. జగాని గారవుర్ మెఱుంగుచాయలీనుమేని డాల్
మిగుల్ మొగుల్ మఱుంగుఁబాసి మించుమించులర్ జిగిర్
పగుర్ సపంగభూతిచేతి దాతిరీతి మెచ్చుఁగా
ర్చుగొంటువాలుఁ గంటిజాడ జూడఁ గంటి నొంటిమై. 8

ఉ. ఏమహీంశాఐతంసమున కేనవమన్మథమూర్తి కిట్టి క
న్యామణిగల్గెనో యతివరాశ్రమమంజులకుంజపుంజమి
శ్రోక్రమలీయాటపట్టుగుటకుం గతమెయ్యదియో నిసర్గలీ
లామధురంబు లీవెలఁదిలక్షణముల్ గణుతింప నర్హముల్. 9

ఉ. ఆనపలామెఱుంగుఁదొడలాజిగిపొక్కిలియానితంబ మా
కానలయారు నాభిసుపుగబ్బిజగాచనుగుబ్బలాగళం
బానసఁగేలునా పెదవి యాకనుదోయిబెణంగులాకురుల్
గానజగంబునం గలుపకంటి నొకర్తునుగంటి నియ్యెడన్. 10

మ. తలిరుంబోఁడినితంబబింబవిలసద్ధమ్మిల్లబంధంబుతో
బలభిన్నీలము పోరి పూరిఁ గఱచుర్ బాహ్వోధరశ్రేణిపె
ల్వెలఁ బాఱుర్ గుమురై మదభ్రమరముల్ నెత్తమ్ములం జేరు నె
మ్ములఁ బింఛమ్ములఁ జాఱునంధతమసంబుల్ బల్గుహల్ దూఱెడున్. 11

ఉ. ముందుపసిండితమ్మిబలుమొగ్గల మొగ్గర మాదరించుమే
ల్చెందెడు వేల్పు గుబ్బలిపజీరుని జీరు నధఃకరింపఁగాఁ
గ్రొందలిరాకుబాకుదొరకుం దొరకించు భవంబు చెల్లరే!
చందనగంధిచన్నుఁగవ చంద్రుఁడొ యింద్రుఁడొ యాయుపేంద్రుఁడో. 12

మ. స్ఫురదాపీనకటీరసైకతతటీసువ్యక్తనాభీసరో
వరమధ్యంబున రోమరాజి యనుతేపర్ బద్ధనాళాంకురో
త్కరమందొందఁ బివళీతరంగముల నూఁగంగుట్టల శ్రీపయో
ధరముల్ క్రొవ్విరిలీలమోముకులచందంబున్కురుల్ గైకొనున్. 13

తే. కెంపురాఁబోడితలిరుఁబాయంపుగుణము, పచ్చిపవడంపునిగనిగల్ భాగనియతిఁ
గూర్చి యమృతంబు పదనిడి ఘుటికచేసెఁ, గాక విధియింత యొప్పునే కలికిమోవి.

సీ. కణఁకమూర్ధ్వాధరాంగవిధానమున ధాత, కరయంత్రణంబులఁ గ్రాగనోపు
వంతకంతకు నింతలైనగుబ్బలు విఱ్ఱి, వీఁగి పైఁ బడు నంచు డాఁగనోపు
జఘనభారము ఘనస్తనభరం బని మోనఁ, దోయమధ్యస్థమై తొలఁగనోపు
గురుకళత్రంబులఁ గూడినపరితాప, మెద కగ్గమైన వహింపనోపు

తే. అహహా! సకలాంగగౌరవంబాపహించుఁ, దరుణిమంబూర్జితంబైన తరుణిమధ్య
మరయనరయంగ నతికృశంబయ్యె మనవి, కనుసరించిన మదిమానఁడ నెడుకరణి. 15

ఉ. కొమ్మమెఱుంగుఁజన్నుఁగవకోల్తలభిన్నములైనయాత్తకుం
భమ్ములఁజూచి యాచవిసాబంగుఁ దొడల్ దొడరన్ వగర్చుహ
స్తమ్ములఁ జూచి తన్మృదుపదమ్ములు పుష్కరమూన వ్రాలునా
గమ్ములఁ బ్రోవబాలగజగామినియన్ బిరుదంబుఁ గైకొనెన్. 16

మ. ఒగవుంబూఁతపసిండివంటినును మేనొయ్యారపున్ మధ్యమున్
మెఱుఁగుం జెక్కులుతే నెలూరుపలుకుల్ మించుల్ పిసాళించువా
తెఱ విన్నాణముఁ గుల్కుముద్దుమొగమున్ దీర్ఘైన ఫాలంబు బి
త్తరపుంజూడ్కి నలుందగుబ్బకవ వింతల్ గూర్చెఁ దన్వంగికిన్. 17

వ. అని యువ్విధంబున. 18

ఉ. నీలనృపాలనూతిరమణీమణి సన్నక సన్నవేచి దృ
గ్జాలముబాలఫాలఫలకస్థులఁ జెక్కులగుబ్బచన్నులన్
గీలుజడన్నడన్ దొడలఁగేల్గవ మైఁదలమైనయంచమున్
మేలిధనంబురాజానకు మెచ్చుగ ముచ్చిలినించె నెమ్మదిన్. 19

ఉ. బాలికమోముచందురునిపై మధురంబగుమోవిజొంటిపై
నోలిఘున స్తనస్తబకయుగ్మముపైనునుఁగేలుఁదమ్మిపై
హాలిగపోలపాలికలనందము గుల్కుజవాదిపైమహీ
పాలునివీక్షణభ్రమరపఙ్క్తులు గంతులిడున్ జెలంతులన్. 20

వ. ఇత్తెఱంగున నకన్యకావపురుపరిసరదామోదవ్యతికరంబు లగునీక్షణమధుకరంబుల
మరలింపఁ జాలక భూపాలతిలకుండు సంశయడోలాయత్తం బయ్యునుం జిత్తంబిగు
రొత్తం గ్రొత్తమరులునం గెరలుచు నాత్మగతంబున. 21

క. చదురాడఁ బథ్యమనితోఁ, చదురాడవపత్యమును ము సదమదమయ్యెన్
మదిరానన వశమైనా, మదిరాననవశమెమరులుమరలుపనింకన్. 22

చ. అకటకటా! మదీయహృదయంబనయంబునయంబటంచు నెం
చకయకలంకభావమునసంధిలు కణ్వమునీంద్రుపట్టిపైఁ
బ్రకటతరానురాగమునఁ బాయకయుండుట చిత్రమయ్యెఁ గౌ
తుకమున నిందువంశజులు దుష్టవిచేష్టితముల్ భజింతురే. 23

మ. అనిధాత్రీవిభుఁ డంతఁగొంతవడి చింతాక్రాంతుఁడై క్రమ్మఱం
దనచిత్తమ్మున నిశ్చయించె నిటులేఁ దర్కింపనింకేలక
ణ్వనిలోకమ్మున నూర్ధ్వరేతుఁడన వీందుంగాదె యల్లౌటనా
యనఘుండీచెలి నెట్లుగాంచుఁగలదే యాకాశచిత్రంబిలన్. 24

వ. అదియునుంగాక. 25

ఉ. అంకిలిగాదు నాదుహృదయంబు తమోరహితంబు నూవెనీ
కుంకుమబొమ్మపైనురులుకొన్న విధంబుఁ దలంచిచూచినన్
శంకిల నేటికీ వెలఁది క్షత్రపరిగ్రహపాత్రయౌ తగున్
మంకుఁదనంబులేని ఘనమానసవర్తనముల్ ప్రమాణముల్. 26

వ. అని వెండియు బహుప్రకారంబులం దర్కించుచు నక్కించిదవలగ్నయెడ లగ్నం
బగుట నుద్విగ్నంబై నిజాయత్తంబుగాక చిత్తం బక్కన్యకాసరససల్లాపసమాకర్ణన
కుతూహలంబునం బొదలం బొదలమాటునం బొంచి సమయంబుఁ బ్రతీక్షించునవస
రంబున నత్తెఱం గెఱుంగక యత్తన్వి యుద్యానసమన్వేషణంబు సేయుచు. 27

మ. తనయప్రేమవివర్ధమానసరళద్రాక్షాలవంగాదినూ
తనశాఖిప్రతతీతతిన్ దడవి పాథస్సేకమున్ జేయఁగా
ననసూయాదులఁ బంచిమున్నుతనకై యారాజవర్యుండుపొం
చినయోలంబునఁ గన్నెగన్నెరుపొదం జేరెన్ యదృచ్ఛాగతిన్. 28

క. చేరువఁ జేరిననారిం, గారవమునఁ బౌరవుండు గనుఁగొనుచుండెన్
సారసముఖియారసికుఁడు, తారసమైయున్న సన్న దలకొనకునికిన్. 29

వ. కుసుమఫలభరానమ్రక్రమ్రతరతరునికరమ్ముల నలుగెలంకులం గలయంజూచుచు. 30

సీ. సరసులఁగలఁచునంచలమించునడవడి, కడ్డగునకుదోష మలవరించుఁ
గన్నెమావులకొమల్ గముచుకోకిలముల, పయవంపుఁగలరవార్భటినడంచు
ఫలభంగములుసేయుకలికిచిల్కలనోటి, పరుసఁదనంబువాబలిమిమాన్చు
సుమరసమెల్లను జాఱలాడెడుతేంట్ల, లలిబిత్తరపుఁజూడ్కి నిలువరించు
తే. యానమునఁ బ్రౌఢిగాన విద్యలనిరూఢి, పలుకులసొబంగు వాలుఁగన్నులబెడంగు
తనరఁదనరాకవనదేవతలుభజింప, నాత్మవనవాటి మెలఁగుచు నవ్వధూటి. 31

వ. వెండియు. 32

చ. జిలిబిలిఱెక్కలార్చుముఖచిక్కనముక్కునఁ బక్వదాడిమీ
ఫలయుగళంబునొక్కనొకబాలశుకంబురకంబుఁ జూచివా
బలిమినవల్చుచున్ విరులబంతి నెలంతుక దాని నేసెను
త్తలమునఁదప్పిదారియదితాఁకెనృపాలునిపెన్నురంబునన్. 33

క. దూరపుఁజూడ్కులనువ్వీలు, లూరెడునెడ విరులబంతి యురమునసోఁకన్
జారుముఖివై చెనదిగని, మారుఁడుధృతిఁ గరఁచెనృపతి మతిఁదామఱచెన్. 34

తే. పొంచితానుంటయెఱుఁగక పొలఁతివైచెఁ, దవిలెవిరిబంతి చిలుకకుఁదప్పితన్ను
విధికృతంబైనయట్టియవ్వేడబంబు, కనికనినిజంబుదెలియఁ డమ్మనుజవిభుఁడు. 35

తే. ఆత్మవత్సర్వభూతాని యనువిధమునఁ, దామరులుకొన్నవాఁడయి తరుణిదన్ను

మరలుకొని చేరవచ్చియమ్లానసూన, కందుకంబున వైచెనకాఁదలంచి. 36

వ. మఱియును. 37

చ. పొలఁతుక దావపావకము పూరుషుఁడాజ్య ఘటంబటన్నప్రాఁ
బలుకునిజంబుగా మనుజపాలుఁడు క్రొవ్విరిచెండుసోఁకినన్
గులుకుమిటారిగబ్బిచనుగుబ్బనురమ్మునఁ గ్రుమ్మినట్లు మి
న్నలమికొనుం బ్రమోదకృతహాసవచారుముఖారవిందుఁడై. 38

వ. ఇవ్విధంబునం గంధర్వగోచరుండై యనురూపంబు లగువిలాసచేష్టితంబులం బొరలి యెట్టకేలకు నక్కళవళంబుదక్కి ధైర్యం బవలంబించి భూనాథుం డక్కందుకపాతంబు నిమిత్తంబుగా నమ్మత్తకాశినియన్వయనామగోత్రంబులును దదభిప్రాయంబునుం దెలియువాఁడై యిట్లనియె. 39

చ. కలుషవికర్తనంబయిన కణ్వమహామునిదర్శనంబువాం
ఛలియిటరా మనోరథము చేకుఱుడయ్యెఁ దపస్విలేమిసం
ధిలుగ మనశ్రమంబుఁ గడతేర్చుట కిచ్చట విశ్రమించితిన్
గలికిమిటారి! యిట్లు ననుఁ గందుకతాడితుఁ జేయఁబోలునే. 40

చ. దంతురదంతిదంతములతోఁ బెనకోర్చిన పెన్నురంబుపూ
బంతినగల్చునీ యతను బాహుబలంబున కగ్గమైపరి
శ్రాంతుఁడనైతినిందుకులసంజనితుం డనుపౌరవుండదు
ష్యంతుఁడఁ గుంతలక్షుతమసారమణీ! రమణీశిరోమణీ! 41

క. ఓచెలి! యేనతిథిసప, ర్యాచరణార్థుఁడ నటంచు నాకస్మికమా
రాచదొరపలుకుపలుకుల, కాచిలుకలకొలికి యులుకు నలుకున్ బెలుకున్. 42

వ. ఇట్లా భూపాలుండు సాభిప్రాయంబుగాఁ బలుకుటయు లజ్జాభయపరాధీనరతయగు నమ్ముగ్ధ మధురగంభీరంబు లగు నాకస్మికమహీపాలాలాపంబుల కులికిపడి చకితకురంగశాబంబుకరణిం గేళ్లుఱుకుచేడిసమీలకరణిం బ్రేక్షణప్రభాజాలంబులు నలుగడలం గడలుకొనఁ గొండొక పరిభ్రమించి పయోధరమధ్యంబు వెడలు మెఱుంగుఁదీగియతెఱంగునం బొదలమఱుంగు వెలువడి యన్నరనాథుం డాసీనుం డైయున్న యన్నవసహకారభూరుహంబుచేరువకుం జని. 43

ఉ. కోరికలారఁగన్గొనియెఁ గుంకుమబొమ్మపసిండిచాయలం
గేరెడుమేనివాని శశిఁ గేరెడువక్త్రమువానివెన్నెలం
గేరెడునవ్వువానిహరిఁ గేరెడుమధ్యమువాని మన్మథుం
గేరెడుఠీవివానిరవిఁ గేరెడుతేజమువాని నవ్విభున్. 44

సీ. చిగురాకుజిగికాకు సేయునంఘ్రులవాని, రంభోరుగుంభోరురచనవాని
సురపొన్నసెరగొన్న సొబఁగుపొక్కిలివాని, దృగబోధ్యముగమధ్య మెగుచువాని

మొంగరాలనగఁ జాలు నెఱుబుజంబులవాని, బింబానుబింబాధరంబువాని
నలతమ్మిచెలువమ్ముఁ జిలుకు కన్నులవానిఁ, దొగవిందు బెగడొందు మొగమువాని
తే. హారగలకోరమీసలహాయలువాని, నొఱపు నెఱపెడు వెడఁదయుప్పుటురమువానిఁ
జొక్కులను జొక్కులను నఖస్ఫురణవానిఁ, గాంచి పులకితగాత్రి యైయొకలువకంటి. 45

వ. ఇట్లు దాటునం గదిసి యలసవలితంబులును ముహుర్ముకుళీకృతంబులును బ్రభానిర్నిద్రంబులును ప్రేమార్ద్రంబులును భావవ్యంజకంబులును హృదయరంజకంబులును నిమేషవిముఖంబులును క్షణక్షణాభిముఖంబులును లజ్జాలోలంబులును నగువీక్షణజాలంబుల మదనసుందరుం డగు నారాజపురందరుం జూచి పంచశరసమాక్రాంతంబైననిజస్వాంతంబు భయవినయలజ్జాసంభ్రమసంభ్రాంతం బగుటయు. 46

ఉ. బాలనృపాలు ప్రోలనిలువన్ ధృతిసాలక మేలిజాళువా
చేలచెఱంగు జాఱినను జెక్కుల సెమర్పఁ గలోచనప్రభా
జాలము క్రేళ్లువాఱఁగఁ గుచద్వితయంబు చలింపఁ జొక్కుచున్
పోలుచు సారెకున్మరలి మాచుచుఁ జేరె నికుంజగేహమున్. 48

వ. ఇట్లు పేరెలుంగునం బెదరినమదనకలహంసకామినీకామనీయకంబున నమ్మత్తకాశిని తోరంబగు కరవీరంపుటీరం బొలమాసగొని. 38

ఉ. పూచినకప్పురంపుఁ టిబోదెయుఱుంగునఁ జేరియున్న తా
నై చినబంతిచేనతనివక్షముగందుటకాత్మ విన్ననై
యాచెలిరాచఱేఁ చెలువునందముఁ జందముతోంగితోంగి తాఁ
జూచుఁ దలంకు వెండియును జూచుఁ దలంకు మెఱుంగుచాడ్పునన్. 49

వ. ఇవ్విధంబునం జూచుచు నాత్మగతంబున. 50

సీ. వనశీతాంశుబింబప్రసన్నవసుధా, విలసనంబువహించు వీనినగవు
స్ఫురదంతరనురాగపూరస్ఫుటోద్గార, గరిమంబుఁ గనువీని కావిమోవి
కాయకాంచనకుటస్కంధబంధురశాఖి, కారూపములు వీనిఘనభుజములు
నయనపద్మపలాశనావటన్మధుకర, నికరాంచితము వీనిచికిలి చూడ్కి
తే. యహహ ! విధుకులకలశవారాకరమున, నవయవస్ఫూర్తిమన్మూర్తినవతరించి
బాలికామానహరుఁడైనపంచశరుఁడొ, కాక కేవలుఁడే యీగుణాకరుండు. 51

ఉ. ఆనగుమోము మోము గదియం దులకించుఁ గదా యథాసుఖం
బానన మోవి మోవి గదియం దిలకించుఁ గదా ప్రతిక్షణం
బానును మేను మేను గదియంబులకించుఁ గదా యహర్నిశం
బీనరనాథు నాథునిఁగ నేయరుణాధర నోఁచెనో మహిన్. 52

ఉ. ఈసుమశోమలావయవుఁ డీసుఖదర్శనుఁ డీసువర్చసుం
డీసులలాటుఁ డీసులభుఁ డీసుగుణాకరుఁ డీసుధాధరుం

డీనుకపోలుఁ డీసుముఖుఁ డిత్తఱినన్నువరించు నేని నేఁ
జేసినపుణ్య మెవ్వరును జేయరొ యోయువతీవతంసముల్. 53

క. దీమైపెరరేఁపఁగన్నృప, సోమునిముఖసరుహమునఁ జూడ్కులతోడన్
నామదివలగొనిమరలదు, తామరసభవుండు దలఁచుతలఁ పెట్టిదొకో?. 54

ఉ. క్రచ్చఱమద్గురుండయినకణ్వమహామునిదర్శనార్థమై
వచ్చిరివిష్టపత్రితయవాసులువారలలోననొక్కఁడున్
మెచ్చుఘటింపఁ డిట్టి నవనీరజదృగ్యతమానమానపా
టచ్చరవార! యీతనిబెడంగుతగుందగు మేలుమాయురే!. 55

తే. ఇతనిఁగూడనిసౌభాగ్యమేటిభాగ్య, మితనినుడువనినునుఁబల్కులేటిపల్కు
లితనికినిగాని మైచెల్వమేటిచెల్వ, మితని మెచ్చనిసద్గుణమేమిగుణము. 56

మ. అనుచుం డెందముగందళింపధృతిజవ్వాడంగమోహంబుపై
కొనసిగ్గుట్టిటులూఁగఁ గ్రొవ్వలపుఁజూడ్కుల్ మీఱవాంఛారతుల్
ననలెత్తన్ నరనాథదర్శననవానందంబమందాకృతిన్
గని యమ్ముద్దులగుమ్మ మన్మథబలాత్కారస్ఖలన్మూర్తియై. 57

ఉ. తూఁకొనిముంగరందముదుస్సహరాగభరంబుడెంబునన్
జేకొని త్రస్తరిన్ దిగుచు సిగ్గునముంగలికిన్ బిఱిందికిన్
బోకడరాకడల్ వశముపోవక మన్మథుఁ డానవెట్టిన
ట్లాకలకంఠినిల్చెనచలాకృతిఁ జిత్తరుబొమ్మకైవడిన్. 58

వ. ఇట్లు కొండొకతడవు నివ్వెఱపాటున నెద్దియుందోఁపక నిలిచి యంతంగొంత వివేకించుకొని యుత్తరంబునకు మాఱుపలుకక యవగణించి మరలుట కర్జంబుగాదని యూహించి యకాంతాలలామంబు సంతాపసంతురితం బగునిజస్వాంతంబు చిక్కంబట్టి పొదలమఱుంగున నిలిచి మధురాక్షరంబుగా నిట్లనియె. 59

ఆ. సార్వభౌముఁడనుచుఁ జంద్రాన్వయోత్తముఁ, డనుచు మోహనాంగుఁడనుచుధీరుఁ
డనుచుశూరుఁడనుచు నభ్యాగతుల్ వచ్చి, మిముగణింపవిందుమీతెఱంగు. 60

ఉ. భూరితరప్రతాపమున భూవలయంబున దుష్టసత్వసం
హారముసేయుచున్ గరుణనాశ్రమవాసులఁ బ్రోచికణ్వసే
వారతిమీరలిందులకువచ్చుట నామదినెంచిమాదభా
గీరథిపిచ్చుకుంటుపయికిం బ్రవహించుట సూనృపాగ్రణీ!. 61

ఉ. చేసితిమీకవజ్ఞనృపసింహమ! సైరణ సేతురేనిమీ
చేసినయాజ్ఞలో మెలఁగి చిత్తమురానడతున్ బ్రసన్నవీ
క్షాసుముఖంబుగాఁగదలి చయ్యనరాఁదగుఁ బర్ణశాలకున్
నాసఖు లేనుగూడి భవనంబున నిచ్చెద మర్ఘ్యపాద్యముల్. 62

ఉ. గాదిలి చిల్కపండు గొఱుకం దొరకొన్న తెఱంగెఱింగినా
చేఁదఱుకొత్తుక్రొత్తవిరిచెండునఁ గండలనేయ నేయ మీ
మైఁ తవులంగఁ బోలు నవమంజులవంజులకుంజపంజర
చ్ఛాదితులై భవాదృశులు చానలఁ గానలలోనలంతురే. 63

ఆ. కాదు బుద్ధికృతము గానిమ్ము కతివమ్ము, గాదు విరులబంతి మేదినీశ !
దీనికింత ద్రవ్యతిరితగ నెట్లొకో, మిమ్ముఁ జేసికొన్న మెలఁత సుఖము. 64

క. ఈవైఖరి నా వెలఁదుక, భావాకూతంబు గాఁగఁ బలుకం బలుకన్
భూవల్లభుఁ డావేల్ల, ద్భావోల్లసదతనుతాపభరపరవశుఁడై. 65

వ. ఇత్తన్వి దైవానుగ్రహంబున నాయెడ బద్ధానురాగ యయ్యెంగానోపు లజ్జాభయం
బులఁ గుఱంగట నిలువంజాలక మఱుంగునకుం జనునప్పుడు తరుకంటకనద్ధంబగు చే
లంబు సడలించుకొను నెపంబున మరలి సాభిప్రాయంబుగాఁ జూచుచుం జనుట పా
క్షమాపణంబు నెపంబున నాజ్ఞానువర్తిని నై చరియింపంగలదాన నని యభిప్రాయ
సూచనం బాచరించుటయుఁ గలిగియున్న యది యట్లగుట నారదవాక్యంబు సమాకూ
డెం గాకేమి మదభిప్రాయసూచనంబున నిక్కలికిం గరఁగించి మనోరథంబు సఫ
లంబుగా నెలకొనందగునని యమ్మహీకాంతుండు సాంత్వనస్వరంబున నయ్యింతితో
ని ట్లనియె. 66

క. ఇవ్వాలనవ్వాలఁ బువ్వుల, క్రొవ్వాలవులఁ బొదలిపొదలి కొన నేటికినీ
వెవ్వనిజవ్వనివివ్వని, దవ్వనివెఱచఱవ మెలఁగెదవు మేలు బళీ!. 67

క. వాలాయంబుగ నీయెడ, నాలోలం బయ్యెహృదయ మలికులవేణీ!
హేలారతులం గొఁగిట, నేలెదవో కాకమరునకెర సేసెదవో. 68

సీ. జలజాక్షి నీతనుశ్రమవారిపూరమ్ము, పాదోదకమ్ముగాఁ బరిణమింతు
భద్రేభగమన ! నీప్రమదాశ్రుకణజాల, మర్ఘ్యతోయమ్ముగా నవధరింతుఁ
గలికి ! నీకడగంటికరువంపులేఁజూపు, లలరులసోనగా నందగింతు
నతివ ! నీయధరాధరామృతాస్వాదంబు, సరసంపువిందుగా సమ్మతింతు
గీ. బంధరచనాచమత్కారభరితసురత, మానితాయాసనిశ్వాససమారుతమ్ము
హితజలార్ద్రానిలమ్ముకా నిచ్చగింతుఁ, గనికరమ్మునబంగారు గనికరమ్ము. 69

సీ. పరుషవల్కలచీరపరిధాన మెట్లోర్చె ?, నీమేను నవనీతకోమలంబు
మృగలూనకుశశిఖామిళన మెట్లు సహించె ?, నీయంఘ్రులభినవనీరజములు
బాలపాదపసేకపాత్ర మెట్లువహించె ?, నీకేలుపల్లవశ్రీకరంబు
ప్రసవరేణుకరాళపవన మెట్లుభరించె ?, నీమోముదర్పణనిర్మలంబు
గీ. శీతలజలావగాహమున్నెహతువర, కందమూలఫలాశాదికదశనంబు
నేయుటకునెట్లు దనరె? శచీవిలాస, మెన్నదొరఁకొన్న నీచిన్నె యిపుడుబోణి!. 70

మ. చతురంభోనిధిమధ్యభూవలయపూజ్యప్రాజ్యసామ్రాజ్యశా
శ్వతదివ్యావ్యయనవ్యభవ్యముల నశ్రాంతంబు విశ్రాంతుఁడన్
బతిఁగా నన్ను వరించియుంచితమహాభాగ్యమ్ముఁ గైకొమ్ము ర
మ్మతివా! నామతివాంఛఁ దీర్తువదిమేలాలించిలాలించవే. 71

తే. అనినరాగంబుసిగ్గుమోహాతిరేక, మాభిజాత్యంబుఁ సమ్మోదమతిశయిల్లఁ
బోదలమాటునవెఱనీటుపొదలమాటి, మాటికినిదొంగిచూచుచునగునపలికె. 72

మ. గురుపత్నీ రతుఁడాసుధాకరుఁడుమీకూటస్థుఁడౌనాబళీ!
సరసాగణ్యులుమీరుమీకిదిమీకులాచారంబు పారంపరీ
పరిపాటిన్బలుకన్విడంబనముగా భావించితిన్ మేలుమే
ల్గురుకన్యాపరిరంభణంబునకు సంకోచంబుమీకెట్లుగన్!. 73

తే. నట్టడవిలోనవన్నిట్టునట్టుపఱచి, గొట్టుమిట్టాడనేటికిఁబట్టభద్ర!
పుట్టునకుమున్నలేమకుబొట్టుగట్టి, చెట్టపట్టుటకొకరుండుపుట్టెఁజూవె. 74

శా. నాకున్నజ్జనకుండెఱుంగనివిధానంబెట్లుగావింపనా?
లోకుల్ మెచ్చరుమిమ్మువానితనయాలోలాత్మకుండంచును
శ్లోకుండైతగుతాతకశ్యపుఁడువచ్చున్మెచ్చునిచ్చున్ననున్
మీకున్నాసుసరోరుహాసనుఁడు బల్మింగూర్చినట్లైనచోన్. 75

తే. అకట! గుడమిశ్రమగుపాయసాన్నమేని, నుడుకుజాతినరుచ్యమైయుండునట్లు!
తారతమ్యంబుభావించితరతమంపు, మేలుఁగైకొమ్ము కరుణనన్నేలుకొమ్ము. 76

వ. ఇవ్విధంబున. 77

తే. అధిపుఁడాలించియాలించి యభినుతింప, రమణి మందాక్షమందాక్షరంబుగాఁగ
ములకపలుకులనమృతంబుఁజిలికిచిలికి, చకితచకితాంగయష్టియైసంభ్రమించి. 78

క. ఉత్తరముం బ్రత్యుత్తర, ముత్తమముగనిటులనడపియుత్తరమాపై
నెత్తకచెలిమరలెఁదదా, యత్తఱిఁజిత్తమునమెత్తనగుచున్నగుచున్. 79

వ. అయ్యవసరంబున. 80

మ. కలకంఠీ! వరవర్ణినీ! మదవతీ! గంధేభకుంభస్తనీ!
జలజాక్షీ! మృదుభాషిణీ! శశిముఖీ! శాతోదరీ! సుందరీ!
యలివేణీ! రమణీమణీ! కలికి! తన్వంగీ! మనోహారిణీ!
లలనా! యొచ్చటనొంటినుంటివనిగోలంజేరిరాళీజనుల్. 81

వ. తదనంతరంబ. 82

ఉ. కించిదుపజ్ఞనాత్మఁ బరికించితదాననచిహ్నముల్ విలో
కించితదీక్షణంబుపరికించితదంతరునంతమున్నిత

ర్కుంచితదంగయష్టి పులకించి రహించుటఁ జూచి మౌచికం
కించిభయంబు గూరఁ దిలకించి ప్రియంవద లేమ కిట్లనున్. 83

ఉ. తోరము లైన పూఁబొదలఁ దూఱఁగ నీ సకలాంగకమ్ము లె
ట్లోరిచెనమ్మ! భృంగముల యుద్ధతి నీ వదనారవిందమే
తీరున వైచెనమ్మ! విరిదేనెల సోనలఁ రొంపు లెల్ల నీ
వే రహిఁ దాఁటితమ్మ! యిటు లేకత మేకత మేతలోదరీ!. 84

ఉ. నవ్వులు గావు నీదు వదనంబున విన్నఁదనమ్ము హేతుకం
బెవ్విధి సంభవించె? నిటు లెవ్వరు నీకహితమ్ము చేసి? రే
యొవ్వమి లేదు నావలన నొక్కయెడక్షమము బుజ్జగించి నీ
వివ్వనవీథి నివ్విటుల నేమికతంబు? నితంబినీమణీ!. 85

వ. అనిన నక్కన్యారత్నంబు కొండొకభావించి కించిదంచితలజ్జాసజ్జితహృజ్జలజంబు గాఁ
బ్రియంవదతో నిట్లనియె. 86

ఆ. మేలు దెలిసికొంటి వాలీశిరోమణి!, వింత లేని యావు లింత గలదె
చెలియ తెలియ వినుము చిత్తదౌర్బల్యంబు, దీఱఁగల తెఱంగుఁ దేఁటపఱుతు. 87

మ. లలనా! భూలలనావరుం డొకఁడు కేళీకూళికా చూళికా
కలనా పుష్కలపుష్కరప్రకరచంగద్భృంగచంగాంగనా
కలనాదామృతవీచికావలనజాగ్రచ్చిత్తచక్రాంకుఁడై
యలనాళీకశరుండు నుంబలెఁ బ్రమోదాపాదియయ్యెక్షరహిన్. 88

క. పేరన దుష్యంతుండఁట, కైరవబాంధవకులాగ్రగణ్యుండఁట క
ణ్వారాధనకుతుకమునిం, డారఁగ వచ్చెనఁట యేతదాశ్రమమునకున్. 89

తే. అతని యెడ నొక్కయపరాధ మాచరించి, చింతిలుచు నున్నదాన నోచివురుఁబోణి!
చేతివిరిబంతి చూచాయఁ జిలుక నేయఁ, దప్పి యా రాజువక్షంబు దాఁకె నదియు 90

వ. అనినం బ్రియంవద భయంబొదవ నమ్మదవతిం జూచి. 91

మ. లలనా! మవ్వపు జవ్వనంబు తఱిబాలత్వంబు తత్త్వంబుగా
నిలుపం దా దృశుఁ డీదృశక్రమము దానిం దాని గర్హించినం
బలుగాకుల్ బలుగాకు సేయుదురు సెప్పం జెప్ప నిట్టొప్పముల్
దలపంబోలునె? రాజరాజతఁడు మేలమ్మేలె! హేలావతీ!. 92

తే. తాతకశ్యపుఁ డరుగుచుఁ దరుణి! నీకు, నేము వినునంత దుష్యంతుఁ డిటకు వచ్చు
నర్ఘ్యమిమ్మని బోధింపన తని పెంపు, తెలియదఁ కొ? తల్లి! హేలావతీమతల్లి!. 93

చ. అనుచు శకుంతలన్ మిగుల నాడి ప్రియంవద రాజుపాలికిన్
జనితగనర్ఘ్యపాద్యముల సత్క్రియలం బ్రియమాచరించి యి

ట్లనియెవసుంధరాధరశశాంక! విశంకటవృత్తిని త్తటిన్
గనుఁగొనఁగంటిమాత్రమని కాయశుభాయకునిన్నుఁగన్నులన్. 94

తే. పాలవంటికులంబునఁబరఁగుసోముఁ, డమ్మహామహుసంప్రదాయమునఁగీర్తి
నెసకమెసఁగెడునాదిగర్భేశ్వరుండ, వతిథివైతివిపావనమయ్యెవనము. 95

వ. అని బహుప్రకారంబుల నభినందించి మఱియు ని ట్లనియె. 96

ఉ. ఇంతి యదల్పఁగా బెదర కిట్టటు గ్రుమ్మరు చిల్కమీఁదఁబూ
బంతితటాన వైవ గుఱి వాసియయారె! దయారసార్ద్ర! దు
ష్యంతమహీప! నిందవిలె శాంతిమెయిం గరుణింపుమయ్య! య
శ్రాంతమహాపరాధములు సైఁపభవాదృశు లర్హు లిమ్మహిన్. 97

వ. అని యివ్విధంబున క్షమాపణంబు లగువాక్యంబులం దన్నుఁ బ్రార్థించునక్కన్యాసహచరిం జూచి యజ్ఞానకృతం బగునిక్కార్యం బనార్యంబని కోపింప నంతవెడంగులమె యది యట్లుండని మ్మికాశ్యపులూర్ధ్వరేతులగుట జగత్ప్రసిద్ధంబై యుండ నివ్వనంబున నీజవ్వని నివ్వటిలం బనియేమి? యిక్కామినివృత్తాంతంబంతయు వినవలతుం జెప్పుమనిన నమ్మహారాజుతోఁ బ్రియంవద యి ట్లనియె. 98

సీ. అలగాధిసుతుఁడాగ్రహగ్రహావిష్టుఁడై, యావసిష్ఠులగెల్వ నలవిగాక
సరవిబాహుజబాహుజవముగర్హించుచు, బ్రహ్మర్షిభావంబుఁ బడయఁ గోరి
హిమవదుత్తరతటాశ్రమసీమ నివసించి, దృఢతరనిష్ఠాగరిష్ఠుఁడగుచుఁ
దపమాచరింపఁ దద్దారుణానలశిఖల్, కడుకొనినభమెల్లఁ గలయఁబ్రాఁక

గీ. దివిజసంగంబు భయమున దేవవిభుని, మఱువుసొచ్చిన నమ్మహామహుఁడు దాని
విఘ్నమునకునుపాయంబు వెదకిమేన, కాహ్వయముఁ దాల్చునచ్చరనామతించి. 99

శా. విశ్వామిత్రతపఃప్రభావకలనావిర్భూతఘోరాగ్నిచే
విశ్వంబెల్లఁ దలంకుచున్నయదినీవిన్నాణముం జూపుచున్
విశ్వాసంబొలయించి యమ్మునితపోవిఘ్నంబు గావింపుమీ
శశ్వత్కీర్తివహింతు వీవుధరనాచంద్రార్కముం గోమలీ. 100

చ. ఆనవిని మేనవిన్ననయి యారసి యారసికావతంసుతోఁ
గనుకనిఁబల్కె గోపనుఁడు గాధిజుఁ డాధిజనింపఁజేసెడిన్
గనివిని మీరుపంపఁ జనఁగావలెఁ గావలె సత్సహాయముం
బనుపనగున్ సమీరణకుమారుని మారుని నమ్మధున్ విధున్. 101

వ. అనినఁ బ్రీతుండై పురుహూతుం డి ట్లనియె. 102

క. కంతుం బంతున్ రజనీ, కాంతుం బంతుం బ్రమోదకరు గంధవతీ
కాంతుంబంతున్ మ్రోల వ, సంతుంబంతున్లతాంగి! చనుమని పనిచెన్. 103

తే. అట్లులాలించి పనుపనయ్యలరుఁబోఁడి, యొడలితెళుకున మురిపంపునడబెళుకున

గ్రొమ్మెఱుఁగులీల రాయంచకోదమభాతి, వెడలెఁ దెఱుఁగంటివేలుపుఁ గడిఁదిప్రోలు. 104

వ. అట్లు వెలువడి శీఘ్రగమనంబున. 105

సీ. సురసరిత్పరిసరస్ఫురదురస్సరపుర, స్సరదురుత్తరమరుత్తరుపరంబు
దినదినస్తనితనిస్వనకనన్మునిమనః, పనితనూతనఘనాఘనఘనంబు
కలభలిట్కులచలచ్ఛలదలస్థలదల, ద్దలమిలజ్ఝలజలజ్ఝలజ్ఝలంబు
ప్రవణవజ్జవనవత్పవనవన్నవనవ, శ్రవణవత్స్వపనవిప్లవపదంబు
తే. గజగవయగండభేరుండఖడ్గచమర, శరభశార్దూలశంబరశల్యవృకవ
రాహసింహావళీముఖప్రముఖదుష్ట, సత్త్వముఖరంబుఁ గనియెఁ దుషారనగము. 106

వ. కాంచి విస్మయావేశంబునం దదుత్తరతటంబునం బ్రవేశించి. 107

క. అందుం గలల కందువలకుఁ, గందళితంబగుచు హృదయకమలం బలరన్
సుందరిమునిమందిరమగు, చుందిరమగు నాశ్రమంబుఁ జొరఁ జొర నెదుటన్. 108

సీ. తపము పెంపునఁ దోఁచు దహనకీలములతోఁ, జటిలంబులగు పల్లజడలవాని
భసితాంగరాగసంపదలసొంపదలింపఁ, దగు వలీవలితగాత్రంబువాని
మైఁబుట్టుపుట్టకోమలచిమలెగఁ బ్రాకి, మార్పనేర్పడని లోమములవాని
వ్యాఘ్రాజినోత్తరీయము మేనిచాయగా, బలుమొగంబునఁ దొట్రుపడుచువానిఁ
తే. గందమూలాదికాశనకాయశోష, ణోద్యదష్టాంగసంగతయోగభాగ
పావనబ్రహ్మఋషిభావభావనాప్ర, తీతదీక్షావిధేయు గాధేయుఁ గాంచె. 109

వ. ఇత్తెఱంగున నతిఘోరతపశ్చరణపరిణతదీక్షాలక్షితచరిత్రుం డగు విశ్వామిత్రుం గాంచి
తత్తేజోవిశేషంబునకు సాధ్వసంబు రెట్టింప నన్నిలింపగణికాలలామంబు. 110

క. కనుఁగొనుఁ గనుఁగొని మునుకొను, మునుకొని మునుకొనక వెనుక ముందై కుందున్
మునుతనుపనిచినపనికిం, గొనకొనుఁ గొనకొనదు తపసి కోపనుఁ డనుచున్. 111

వ. వెండియు. 112

ఉ. భూరితపఃప్రభావమున భూవలయంబు నభంబుఁ గాఁచు మ
జ్జేరను జెందనుం బ్రణతిసేయను శక్యము గానిమౌని నే
నేరహిమారుబారికెలయింపుదు నట్లని ప్రోలు క్రమ్మరం
జేరినవాసవుండలుగుఁ జింతితకార్యవిపర్యయంబుగాన్. 113

తే. అమరనాథుండు లోకహితార్థమనుప, శక్తియుక్తులనదిపూని సంఘటింపఁ
బిదపనెట్లైనఁ బేరును బెంపుగలుగు, దవ్వుదవ్వుల వెఱఁపూనితలఁగుమెట్లు. 114

తే. అనుచు భావించి భావించియలసుఁ బోఁణి, గాఢనిశ్చయమున మనఃకమల మలరఁ
జెలులుఁ దానువిలాసవిచేష్టితముల, గాధిజునిమ్రోలఁ గ్రీడించెఁ గలితనమున. 115

సీ. నృత్యన్మయూరికానికురుంబమునఁ జేరి, నగుమనృత్యము సేయు నళినగంధి
ధావన్మరాళికాతల్లజంబులఁ జేరి, గతులవైఖరిఁ జూపుఁ గలువకంటి

ప్రతిపదశారికాపరికరమ్మునఁ జేరి, మధురమ్ముగాఁ బల్కు మంజువాణి
కూజద్ద్విరేఫికాకులకమ్ము జతఁగూడి, శ్రుతివిభాగమొనర్చు సుందరాంగి
తే. సవిధమధుమాసవాసరోత్సవవిశేష, ఆసదలంకారముకుళపలాశకుసుమ
ఫలభరానమ్రపాదపపటలజటిల, గాధిజాశ్రమసీమశృంగారగతుల. 116

వ. ఇవ్విధంబునం గొండొక పరిభ్రమించి. 117

మ. నెలఁతల్ దాను సురాపగాజలములన్ నీరాడి కై సేసి త
త్పులినస్థానమునందుఁ గ్రొవ్వలపు గాడ్పుంగూన పైవీవఁగా
లలిఁ గూర్చుండి విపంచికారణనముల్ రాజిల్ల నయ్యప్సరః
కలకంఠీతిలకంబు సేయఁదొణఁగెన్ గానంబనూనంబుగన్. 118

క. వీనులవిందై నెలకొను, గానామృతమానెమానెఁ గౌశికుఁడు నిజ
స్నానంబున్ మౌనంబున్, ధ్యానంబున్ మొదలుకొనువిధానంబెల్లన్. 119

వ. ఇట్లాలించి యాత్మగతంబున. 120

క. కాదలికులఝంకారము, కాదలకోకిలరుతంబు కమనీయసుధా
సోదరమిన్నాదరసం, బాదరణీయముయదీయ మనికను దెఱచెన్. 121

వ. ఇట్లమ్మునికులాగ్రేసరుండు నిమీలితలోచనుండై నలుగడలం జూచునవసరంబున. 122

ఉ. సోమునిలేమభాతిఁ బరిశుద్ధసువర్ణశలాకచాడ్పునన్
గోమలకల్పవల్లివలె గుమ్మనుకుంకుమబొమ్మకైవడిన్
గాముని హేతిరీతిఁ దొలుకారుమెఱుంగు తెఱంగునన్ లతాం
గీమణిదోఁచెఁ గట్టెదుటఁ గేవలమున్ వనదేవతాకృతిన్. 123

ఉ. అసమయంబునన్ మదనుఁ డగ్గలికం గళికాముఖంబులై
భాసిలుతూపులన్ హృదయపద్మము లక్ష్యము సేసియేసినన్
గాసిలి కౌశికుండు తమకంబునఁ దన్ గనుసన్న చేసి యు
ల్లాసము వెల్లివీఁగ సఖులన్ నిలువన్ నియమించి గ్రక్కునన్. 124

మ. పలుకుల్ దేనియ లూరఁ గౌనులియం బాలిండ్లుపొంగారఁ బొం
దళుకుంబయ్యెద జాఱ వేణిపారలన్ దాటంకరత్నద్యుతుల్
కులుకుం జెక్కులఁ జేరఁ గన్నులబెడంగుల్ మీఱ నయ్యప్సరో
లలనారత్నము వచ్చి గాధిజుని మ్రోలన్నిల్చె నమ్రాంగియై. 125

ఉ. అంచితభక్తియుక్తి వినయమ్మునయమ్మునుఁ గేలుదోయిజో
డించి నమస్కరించి నెఱతీవి దలిర్పఁగ మ్రోలనిల్చినన్
గాంచి మహామహుండయిన గాధితనూజుఁడు కూర్మి పేర్మిదీ
వించిలతాంగి! నీవెవతె వేధృతి వేకలఁగెన్ నిసుంగనన్. 126

వ. అని సాభిప్రాయంబుగా నడుగుటయు సమ్మదమ్మున నమ్మదనతి యమ్మునితో నిట్లనియె.

క. మేనక యనిపిలుతురనను, మౌనికులాగ్రణి! తిలోత్తమా హేమాదుల్
నా నెచ్చెలులే మచ్చర, చానల నెందేని వేడ్క సలుపుదు మురహిన్. 128

క. ఎక్కడిమాటెక్కడిసే, మెక్కడిరతి పరమమునుల కివియుంగలవే?
మ్రొక్కెడిదీవించుటకై, యెక్కటి రానిట్లు పలుక నెల్లిద మైతిన్. 129

క. సామాన్యులఁ గామమ్ముం, గామింపకుఁడే మునూఱు క్రతువుల వానిం
గామోపభోగములకుం, గామింతుము నూనిజంబుఁ గనుగొను మనఘా! 130

క. పావనభవదంఘ్రిద్వయ, సేవనమును విమలకమల శిశిరనభస్వ
త్సేవనమున్ దొరఁకొనునిట, నీవనమున మెలఁగువార మీదలుగఁ గనుఁడీ. 131

తే. అనుచుఁ బ్రతికూలవాక్యంబు లతివ పలుకఁ, జిలుక బాబావజీరుండు చిలుకమునుకు
టులుపటంపఁ జెతాఁకుననలసిసొలసి, ధీరవర్తన మెడలి ప్రార్థింపఁదొడఁగె. 132

సీ. శతపివెన్నెలవేఁడి తలఁకించెఁ గలికి! నీ, యధరాధరామృతం బాననిమ్ము
వలపుఁ దెమ్మెరపూన వడఁకించెను గువ! నీ, కళుకుపైఁట చెఱఁగుఁ గప్పనిమ్ము
విరికటారపుజోదు వెఱపించె వెలఁదినీ, కుచదుర్గముల హత్తుకొనఁగనిమ్ము
పికశుకనికరమ్ము బెదరించె నతివనీ, సాహాయ్యమునఁ గేలి సలుపనిమ్ము
గీ. జలదళఫలానిలాహారసదుపవాస, చిరతరవ్రతదీక్షావిశేషశుష్క
దవయవాయాసమున భావ మలసమయ్యె, బాలనీ మ్రోల శుశ్రూషఁ బడయనిమ్ము. 133

వ. అని యనేకప్రకారంబుల. 134

శా. ఈజాడం గరఁగించుచున్ గృపణుఁడై హేలావతిన్ వేఁడుచున్
కేఁజేతం దెమలింపఁ జాఁచి హసితస్మేరాననాబ్జంబుతోఁ
గూజన్నూపురఘంటికావళులతో ఘుష్యన్మరాళీగతిన్
రాజీవానన యిట్టటుం బెనఁగె దూరం బైన బీరంబునన్. 135

క. మెలఁగున్ దలఁగున్ భయమునఁ, గలఁగున్ మలఁగున్ లతాంగి కపటారభటిన్
జెలఁగున్ వలగొను నెనరున, నలఁగున్ దొలఁగున్ నగున్ వయారము మీఱన్. 136

వ. ఇట్లమ్ముని గృహీతం బగు నిజకరాబ్జాతంబు సడలించికొని కరీరంబులయీరంబులను, తమాలంబులమాలంబులను, లవలీకుంజంబుల పుంజంబులను, ద్రాక్షాకాయమానమ్ముల వితానమ్ములను, తిలకమ్ముల కులకమ్ములనుఁ గాసారంబుల తీరంబులను, గిరికూటంబుల నికటంబులను బరిభ్రమించునక్కవంబునఁ జేఁజిక్కక చిక్కులఁ బెట్ట నెట్టనఁ గాధిపట్టి యిట్టట్టుఁ జుట్టివచ్చి చెట్టఁబట్టి పట్టుపఱచుచు నిట్టులనియె. 137

కవిరాజవిరాజితవృత్తము.—

కలఁకలు సేయకువే కలికీ నుడిఁ గైకొనవే మరుపూములికీ
కొలఁకులఁ గ్రుంకకువే యబలా మదిఁ గొంకకువే భృతకామబలా

కెలఁకుల డాఁగకువే లలనా! వెదకింపకువే కనుఁగోఁగలనా
సిలుగులఁ బెట్టకువే రమణీ! ననుఁ జేకొనవే గుణహారమణీ!. 138

తే. అనుచుఁ బ్రార్థించి దౌహృదం బవధిగాఁగఁ
గూడియుండుట కొడఁబడి కుసుమగంధ
సంయమీంద్రునితో వచ్చె సహచరీసు
కల్పితంబైన కిసలయతల్పమునకు. 139

వ. ఇట్లయ్యప్సరోలలనామణిహస్తంబు నిజహస్తంబునం గీలించి యానల్పకల్పితానల్పంబగు కిసలయతల్పంబుఁ బ్రవేశించి తపఃప్రభావంబునం దదనురూపం బగురూపంబు గైకొని మన్మథరాజ్యపట్టాభిషిక్తుఁడై విశ్వామిత్రుఁడు. 140

సీ. జిలుఁగుపైఁటచెఱంగుఁ దొలఁగించి తొలఁగించి, యుదుటుగుబ్బలగోరులూనియూని
బిగువుఁగౌఁగిటిలోన సొగయించి సొగయించి, సవురుగామ్మైఁదీవ నివిరి నివిరి
కదిసి మోమున మోముఁ గదియించి కదియించి, యొఱపు వాతెఱ తేనె లాని యాని
కేళిమైఁ దమకంబుఁ గెరలించి కెరలించి, కళలూఁప మరుకేళిఁ గలసి కలసి

గీ. సొలసి సొలసియుఁ గ్రమ్మఱ నవఁగి పెనఁగి, యొడలిబడలిక వాయ నయ్యువిద సేయు
నంగసంవాహనంబున కలరి యలరి, కడపె నారాత్రి సుఖితుఁడై కౌశికుండు. 141

వ. ఇవ్విధంబున. 142

క. సురతరుపరికరధరణీ, ధరవరశిఖరస్ఫురల్లతాభవనమునన్
జిరతరరతరాగంబున, సురతరుణిం గూడి మౌని సుఖమున నుండెన్. 143

తే. అంతఁ జలచలపిదపిదమనుచునని వి
కలలమైవిప్పువాఱుచుఁ గరుడుగట్టి
తలదలిర్పఁగ గర్భమై తరతరంబ
నెలమసలెఁ జీరచిక్కఁ నన్నెలఁత కధిప!. 144

వ. ఇట్లు గర్భంబు నవమాసపూరితం బగుటయు. 145

క. రాజర్షివలననిర్జర, రాజవధూతిలకమునకు రమణీయంబై
రాజిలులగ్నంబుననీ, రాజాననగలిగె ఖచరరాజి నుతింపన్. 146

వ. అమ్మెయి నమ్ముని నెమ్మనంబునం బమ్మినసమ్మదమ్మున నక్కూఁతునకు జాతకర్మాదిసంస్కారంబులు నిర్వర్తించినం గాంచి యమ్మత్తకాశిని మెత్తమెత్తన నత్తపోధనుచిత్తం బారాధించి ప్రథమాధిగమంబునం జేసికొన్నసంకేతంబుఁ జెల్లించితి నింక యథాకామంబుగా వర్తింపంగలదాన నట్లగుట నాశ్రితరక్షావిచక్షణంబు లగుకటాక్షవీక్షణంబుల నన్నుం గృతార్థం గావించి వీడుకొలుపం దగునని సప్రణయంబుగాఁ దచ్చరణంబులకెరఁగి పొత్తికల నత్తమిల్లినయుత్తానశాయినిం దనపాదంగిట నిడుకొని సవినయంబుగా సన్నిధి నిలిచియున్న మరున్నటీతిలకంబు దెసం దేఱి చూచి యట్లుకాక

యనుచు నోడంబడి తత్కరతలంబుల మణిశలాకికాకారంబునం బొదలుతనయం
దనయాంకతలంబునకుం దిగిచికొని బాష్పకులలోచనుం డగుచు మూర్ధఘ్రాణంబుఁ 28
జేసి ముంగేల చిబుకంబు నిమురుచు మేనకం జూచి యిక్కన్యచంద్రాన్వయప్రదీప
కున కగ్రమహిషియై చక్రవర్తిలక్షణలక్షితుం డగుకుమారుం బడసి చతురుదధివేలా
వలయితసామ్రాజ్యసౌఖ్యం బనుభవించుచు నుభయకులంబులకుం గీర్తివిహారుపంబులు
సంపాదింపంగలయది యట్లగుటం బహుప్రయత్నంబున దీని సురక్షితం గావించునది
యని క్రమ్మఱ నిబ్బాలిక నమ్మేనకకు నొప్పంజెప్పి గాఢాలింగనాదిసత్కారంబుల
నుపలాలనం బాచరించి యప్స్యచ్చరవాల్గంటిం బ్రియంబున వీడుకొల్పి తానును
యథాపూర్వంబుగాఁ దపోనిష్ఠాగరిష్ఠుండై యుండె మేనకయుఁ బ్రియపుత్రిం గైకొని
యేతదాశ్రమసమీపంబుఁ బ్రవేశించి. 147

చ. పొనుపగుమాలినీసలిలపూరముచేరువఁ జారుసైకత
స్థలవనభూమిఁ సుజాతజలజాతమృదుచ్ఛదశయ్యనాత్మలో
నలుకకకూఁతుడించిరహితచ్ఛదమిన్నులఁ బ్రాఁకెభోగినీ
లలనలకేలపిల్లతవులం బనుసామెత నిక్కువంబుగాన్. 148

ఉ. ఆవటతాతకశ్యపుఁ డహర్ముఖమున్ గనిమాలినీనదిం
బ్రోనిజలంబులాడుటకుఁబోవఁగ నొక్కెడ నొక్కబాలికా
రోదనమున్వినంబడినరోయుచుఁ దామరపాకుపాత్రికం
బోదనలేక యట్లొరలుపాపమిటారినిఁ జూచియార్తుఁడై. 149

క. ఎవ్వరిబాలారత్నం?, బెవ్వఁడుజనకుండు? జననియెవ్వతె! జననం
బెవ్వలన! దీనిఁగొననే, నెవ్వఁడ! నెట్లనుచుఁ ద్రోయ నెట్లగునడవిన్?. 150

తే. అనుచుసందేహడోలాయితాంతరంగుఁ
డగుచుఁ దనయోగదృష్టిఁ దయ్యాఁటనిసువు
పుట్టినతెఱంగుఁగనుఁగొని ప్రోదిఁబెనుచు
వాంఛనూహింపనశరీరవాణిపలికె. 151

క. మేనకకు గాధిజునకున్, మానుగనుదయించెదీనిమనుపం దగుఁద
త్సూనుఁడు నీదౌహిత్రుం, డౌనుభయ త్రాతజనకుఁడనునుడివినవే. 152

వ. అని మఱియును. 153

క. కుంతలముఖరాజవధూ, కుంతలకాశ్మీరదానగుణచణబాహా
కుంతలసదయశరీరక, కుంతల యనిదీనిఁ బేరుకొనియెమునివిన్. 154

వ. తదనంతరంబ. 155

తే. పుట్టుబ్రహ్మచారిపుత్రమిత్రకళత్ర, యోగభోగరహితుఁ డూర్ధ్వరేతుఁ
డహహ! దైవఘటనమాపిన్నపాపమే, నలమికొనుచుముద్దులాడఁదొడఁగె. 156

వ. ఇట్లు విశ్వామిత్రతపఃప్రభావంబునం గ్రవ్యాదగోచరంబుగాక శకుంతరక్షితయై నవనలినపలాశతల్పంబునం బొరలుచున్న యక్కన్యకాలలామం దనపాదిఁగిటఁ బొడివి కొనివచ్చి పర్ణశాలం గుశాస్తరణంబునం బదిలంబుగ నిడి యథాశక్తిం బెనుచుచున్నం దెలసి యదితియుం గశ్యపప్రజాపతియు నన్ననసూయయుం దక్కటి పరిచారికా జనంబులుం బనిచిన నేమునుం గులపతిం గాంచి తదనుమతిని కాంచనగాత్రిం బెనుచుచున్నవార మిదియిక్కలికి జన్మప్రకారంబు. 157

చ. అనవిని భూవిభుండు దరహాసవికాసవిలాసభాసురా
ననవనజంబుగాఁ బలికె నాతి ప్రియంవదవే నిజంబుగన్
జనవుననింపునింపుచును సారెకుసారెకు ధీరధోరణిం
బనిగొని పల్కుపల్కుల సభాజనభాజనమయ్యెడెందమున్. 158

తే. అనుచు మునికన్యకావృత్తమంతియు దెలుప, వినుచు నానందరసమున విభుఁడు మెచ్చ
నట్టియెడఁ గర్ణతాడితంబయ్యె బహుళ, హేళహేళంబగు వాహినీకలకలంబు. 159

వ. అయ్యవసరంబున. 160

ఉ. సైనికసింహనాదములు సామజబృంహితముల్ తురంగహే
షానినదంబు వక్రరథచక్రపరిక్వణనంబు ఘోరమై
వీనులఁ గ్రమ్ముదేరఁ జెలి వేమరలెన్ మరలెన్ సఖీజనం
బానరనాథుఁడున్ మరలె నాత్మచమూవినివేశనార్థియై. 161

వ. ఇత్తెఱంగున నాశ్రమంబు వెలువడి నిజసైనికులకుం బొడసూపి తదాశ్రమంబునకు సమ్మర్దంబుగాకుండునట్లుగా నిజస్కంధావారంబు రచియింపం బనిచి తన్మధ్యంబునం బటకుటీరం బెత్తించి విచిత్రాస్తరణశోభితంబును బ్రలంబమణిమాలికాలంకృతంబును గృష్ణాగరుధూపధూపితంబును నై మనోహరంబగు నప్పటమండపంబునం గిసలయతల్పంబునం బవ్వళించి యమ్మునికన్యకాసమాగమోపాయంబు దోఁరకొనక మనోజవేదనాదోదూయమానమానసుండై కొండొకవినోదంబులం బ్రొద్దుగడపుచుండె నంత నక్కడ. 162

క. ఆనరనాథుని చెలువము, మానసమునఁ బాదుకొనఁగ మానినిసఖులుం
దానైయుద్యానంబున, సూనాపచయంబుసేయుచున్ విహరించెన్. 163

వ. అయ్యవసరంబున. 164

ఉ. తమ్ములతావితానములఁ దావలమైవలమైన గాలితో
యమ్ముల కామతింపఁ జటులాలసలై వనకేళిసేయఁగాఁ
దమ్ములతావితానములఁ దావలమైవలమైన గాలితో
యమ్ముల కామతింపఁ జటులాలసలై వనకేళిసేయఁగన్, 165

ఉ. గమ్మనుతమ్మిసెమ్మొగముకల్వలు కన్నులుకప్పువిప్పులం
బమ్మిననాఁచుకొప్పు నెసఁబాయని జక్కవగుబ్బచన్నులుం
గమ్మనితేనెమోవిబిసకాండభుజమ్ములు నొప్పుమీఱఁగాఁ
దమ్మునఁబోలియొప్పునొకతమ్మికొలంకువుఁ గాంచియచ్చటన్. 166

తే. కొమ్మలందఱురతనంపుసొమ్ములూడ్చి, నూనరజములుసోఁకినసాలవుమేను
లమరఁగంటులుదీసిదుమ్మాడినట్టి, మరునిమదమేనుఁగులరీతిసరసిఁ జొరఁగ. 167

చ. అడుగులనంటియూరువులనానినితంబములందినాభినిం
బుడికివళుల్ స్పృశించికుచముల్ వడిముట్టిసరోవతంసమ
ప్పుడఁతులఁగూర్మికానివలెబంధురకంకణకర్ణికావళిం
నడపుచునిల్చెకైకొనియెఁదన్మయతం బ్రతిబంధవైఖరిన్. 168

సీ. ఒకతెమవలిగుబ్బనొగిమృణాళముఁజుట్టి, తారుణ్యకలశాబ్ధిఁదరచునొకతె
యొకచానకనుబెళ్కులాలయనూర్ములుగట్టి, హాయలుగాఁజేయూఁతలూనునొకతె
యొకతన్విమృదుహస్తమూఁదియప్పులఁదొట్టి, పద్మానుభావమేర్పఱచునొకతె
యొకచామలసదూవువ్రదపూరమున మెట్టి, మకరేభకలహంబుమనుచునొకతె
తే. యొకలతాంగినిజేయూఁత నోటుపఱచి, పీనులంటిజయశ్రీలఁ బూనునొకతె
సఖులుదానుశకుంతల జతఃజతల, నతులగతులజలక్రీడలాడునపుడు. 169

క. వేడుకమీఱఁగజలకము, లాడిసరోవరమువెడలి యన్యోన్యంబున్
దోడయికై సేసిజల, క్రీడాలసలగుచునలరించిరి తొడవుల్. 170

చ. కులుకుమిటారిచన్నుఁగవఁ గుంకుమసంకుమదానులేపమున్
బలుకులప్రోవు నెన్నుదుటఁ దామరసోదరరేణుచిత్రకం
బలికులవేణివేణి నవహాటకపింజరమంజరీతతిన్
గిలికిపిసాళికన్నుఁగవఁ గజ్జలమున్ రచియించి రచ్చెలుల్. 171

చ. పొలుపుగజాళువాపసిఁడిపుట్టముగట్టి జిగానిగారపున్
మెలఁపులపైఁదిణింతొడగి మేనిమెఱుంగులతారహారర
త్నవలయాదిభూషణకదంబవిడంబన ముల్లసిల్లన
త్తిలకినియొప్పమీఱె పనిదీరినమారునివాలుపోలికన్. 172

వ. ఇవ్విధంబున నలంకృతలై. 173

ఉ. తామరసచ్ఛదంబున ముదంబున వ్రాసిరి చేసిరి న్నెఱిన్
గాముని కామసీయమును గాదిలిచిల్కహుమాసుమాళమున్
సోమునిసౌమనస్యమును జొక్కులరుక్కులనంబు చందనా
రామలలామశైలశిఖరస్ఫురదాతతవాతపోతమున్, 174

వ. ఇట్లు లిఖియించి కిసలయపీఠంబున నక్కమలపలాశంబు నిలిపి నిభృతరూపంబుల సన్నిధిం గూర్చుండి. 175

ఉ. మొల్లలమొట్టదామరల మోదువుమొగ్గలఁ బొన్నపూవులన్
మల్లెలఁ గన్నెగన్నెరుల మామిడిగుత్తుల రాచకల్వలన్
హల్లకమాలికావళులనంబురుహాళినిహాళిఁ గేళినీ
వల్లభుఁ బూజచేసి రభివందనపూర్వముగాఁ దలోదరుల్. 176

వ. ఇవ్విధంబున ధ్యానావాహనాదిషోడశోపచారంబుల శంబరారిం బూజించి సఖీజనంబు శకుంతలం జూచి యిక్క్రమం గామితార్థంబు సమకూర్పం బ్రార్థింపుమని యాదేశించిన నక్కన్యాలలామంబు మ్రొక్కి మనంబున నిట్లని వినుతించె. 177

ఉ. అయ్య! రమాతనూభవుఁడవయ్య! మహానటునోర్చుమేటివీ
వయ్య! విరాగులం గలఁచువయ్య! తలంపఁ గడిందిజోదవీ
వయ్య! మదీప్సితంబు వినుమయ్య! ధరావర నన్నుఁ గూర్పవే
మయ్య! దయాపయోధివగుమయ్య! నుతిన్ దలఁతున్ రతీపతీ!. 178

ఉ. తుంటఁట కార్ముకంబు కరదొట్టిన తేంట్లఁట వింటినారి చే
యంటినవాడు తూపులఁట యప్పులపాలఁట కేతనంబు వా
గంటిపలుంగు గుఱ్ఱమఁట కాయములేదఁట నీవు లోకముల్
కొంటెతనంబునం గెలిచికోలిది యచ్చెరియంబు మన్మథా. 179

సీ. నీయుగ్యమనికదా నెమ్మిరాచిలుకను, బంజరమ్మునఁ బెట్టి పలుకుచుందు
నీతూపులనికదా నెత్తమ్మిఱేకుల, గారవమ్మునఁ గండ్లఁ గప్పికొందు
నీమామయనికదా నీరజారినిజూచి, యాననంబునఁ గూర్మి నలముకొందు
నీసుహృత్తనికదా నిసువుదెమ్మెరనిట్లు, నాప్రాణపదముగా నమ్మికొందు
గీ. నీదుపరివారమనికదా నీలకంఠ, మునకు నటనంబుఁ గలహంసమునకు గమన
మలికిశ్రుతికోయిలకు గానములవరింతుఁ, గోరికలనిమ్ము మనవిఁ గైకొమ్ము మదన. 180

శా. ఏణీమాణవకాక్షియీసరణి నుత్ప్రేక్షోక్తులం గేళినీ
ప్రాణేశున్ వినుతించి పూజనల నారాధించి యాచెంతఁ బూ
బోణుల్ వేడుకనూడిగంబుసలుపం బూవింటిజేజేకడన్
బ్రాణాచారము వడ్డలీలవిరిశయ్యం జేరి మై మ్రాన్పడెన్. 181

వ. ఆత్మగతంబున. 182

ఉ. మక్కువనుక్కివం బెడలి మాటికిమాటికి రాజరాజుత
న్నెక్కువతక్కువల్ దలఁప కెంతయు వేఁడినమానసంబునం
దక్కటికంబుదోఁపమికిపోయని పాయనిచింత నెంతయున్
జిక్కి విరాళిఁ గ్రుక్కి మనుఁ జెక్కిటఁ జేఁ గదియించివిన్ననై. 183

ఉ. ఏటికి వచ్చె భూమివిభుఁ డీవనవాటికి? వచ్చెఁ గాక నే
నేటికిఁ బూలబంతి నటు వేసితి? వేసిన నేమి యాతనుం
డేటికి నన్నుఁ దావలచి యింతలు ప్రార్థన చేసెఁ? జేయ నే
నేటికి వాని లోఁ గొనక నెల్లిదనైతిని మారుబారికిన్?. 184

క. అనుచున్ వలు నెలఁతలు గనుఁ, గొనుచున్ వనుఁ బానవిసివి కొనుచున్ మోఁద
ట్లనుచున్ సారెసునుసునను, రనుచున్ జెలులుపహసింతురని వెఱఁగొనుచున్. 185

వ. ఇట్లు నెలంత బలసంతంబగు వలవంతం బొరలు నవసరంబున. 186

చ. పులుఁగులు గూండ్లఁ దూఱె విరిబోణులయల్కలు దీఱె భానుఁడో
పలములకాఁక లాఱె రవి పశ్చిమశైలముఁ జేరె దిక్కులన్
దలముగ నాఁక దేఱె రతినాయకుఁ డమ్ములనూఱెఁ దమ్ముల
గ్గలముగ వాడెఁ బాఱె విరికల్వలతేనియలూఱె నత్తఱిన్. 187

చ. కరమనురక్తుఁడై పరుషకాంతి వహింపక భర్త చల్లనా
కరముల బుజ్జగింప వినఁగానక పద్మిని మోము వాంచెనా
కరమనురక్తుఁడై పరుషకాంతి వహింపక భర్త చల్లనా
కరముల బుజ్జగింప వినఁగానక పద్మిని మోము వాంచునే!. 188

సీ. ఖరకాలకరవాలఖండితవాసర, కాసరస్కంధచక్రంబనంగ
సముదగ్రచరమవిశ్వంభరాధరశిఖా, పరిపక్వదాడిమీఫలమనంగఁ
బశ్చిమాశావధూపటుతరస్తనతట, స్ఫారకాశ్మీరలేపంబనంగ
సాయంసమారబ్ధజలధిసంధుక్షణ, క్షణదీప్తబడబాముఖంబనంగ
గీ. విరహిజనజైత్రయాత్రానుసరదనంగ, కేతనస్ఫీతమకరదృగ్దీప్తులనఁగ
నొసలనెఱసంజకెంజాయలొలయ నపర,భాగమునఁ జేరె పద్మినీబాంధవుండు. 189

మ. బలభిన్నీలశిలాకదంబములతో భద్రేభయూథంబుతో
జలదశ్రేణులతో మిళిందములతో జైవాతృకాంకంబుతో
లలనాసంయుతకేశపాశములతో లక్ష్మీధరాంగంబుతో
వలదిందీవరపాలితోఁ జెలిమి వర్వన్ బర్వెఁ గ్రొంజీఁకటుల్. 190

సీ. గగనగంగాతరంగములు తాఁకున మింటఁ, దెమలు డిండీరఖండముల మాడ్కి
వియదలత్తాపింఛవిటపచ్ఛటానట, జ్జ్యోతిరింగణగణద్యుతుల భాతి
శివతాండవక్షణోత్క్షిప్తాజినమునందు, నెలకొన్న చిఱుతపన్నియల పగిది
రాజమార్గమునది గ్రామాశిరోమణుల్, చల్లునాచారలాజలవిధమున
గీ. యామినికి సోమునకు వివాహమునఁ దనరు, చలువపందిటి ముత్యాలసరులసరణి
విష్ణుపాదముఁ గైసేయు విరులపోల్కిఁ, గలిమి వాటించె మొలకచుక్కల బెడంగు. 191

ఉ. ఘోరతరాచ్ఛభల్లవనకుంజరపేచకచిత్రకాయమా
ర్జారవిహారవేళలనుశంకదలంకకజారచోరులి
చ్ఛాగుచిరప్రవర్తనలుసల్పఁ దొడంగిరి జాంగలంబులం
దారయ వేమఱుం గనక మక్కట ప్రాణముకంటె తియ్యమా. 192

వ. ఆసమయంబున. 193

చ. స్ఫురితనవోత్పలద్యుతులు చొప్పడయామినికామినీభవ
స్మరహరమూర్తియై తమముమూర్ఛిల వెన్నెలపుల్గువేలుపుం
దొరలకొసంగఁబూనినవినూత్నసుధాకలశంబుచాడ్పునన్
సరసకళావిలాసరససాంద్రుఁడు చంద్రుఁడు దోఁచెఁ దూర్పునన్. 194

చ. కుముదినిపొంగెఁ బద్మినులగోము దొలంగె నభస్థ్సలింజకో
రములు చెలంగెఁ గోకనికరమ్ముగలంగె విధుండు పూర్వభా
గమున వెలింగె నంబురుహకాంతుఁడు కాంతి దొఱంగె నౌర! లో
కము తనమేలుగాఁ దలఁచుఁగా సరివారిపరాభవంబిలన్. 195

సీ. అంగభూనవమల్లికాస్త్రప్రసారంబొ?, విరహిణీజనతనూవిలసనంబొ ?
కమలినీకమలసత్కుముదినీహాసంబొ?, పక్వజీవంజీవపాయసంబొ ?
ప్రవదిందుమణిగణసారసీసారంబొ?, క్షణదాభిసారికాస్తనపటంబొ ?
జారిణీరతరణోత్సవసూనవర్షంబొ?, వియదయత్కులశాబ్ధివికసనంబొ ?
గీ. యనఁగ బ్రహ్మాండమండపాభ్యంతరమునఁ, బాలగారయొనర్చినలీల మెఱసి
పుడమిపిండారఁబోసినపాలువు మిగిలి, పండువెన్నెల నిండె దిఙ్మండలమున. 196

క. ఈకరణివిధునికరములు, శ్రీకంతాసుతునిచివురుచీకరలగతిన్
దాఁకగఁజేతులనొద్దుచు, నాకొమిరెమిటారికలికియలుకదొలంకన్. 197

ఉ. హాకరుణావిహీన! నలినాహిత! చింతిలుచున్నదాన నీ
వీకడఁజేరినన్ను నలయించెదు నీదుకులంబునీఱగుం
గాకగుణంబు మందమగుఁగాక యురమ్ము మలీమసంబగుం
గాకభవచ్ఛరీరముఱుఖండములై చెడుఁగాక దుర్మతీ!. 198

ఉ. మందరమెత్తిదైత్యులనమర్త్యుల నొక్కటిచేసి వాసుకిన్
బందముత్రాడొనర్చి హరి పాలసముద్రముఁ జిల్కుటల్ మరు
ద్బృందముఁ బ్రోవ నా భువనభీకర నిన్ను సృజించి పాంథులన్
మ్రందగఁజేయఁగా కహహ నల్లనివారల నమ్మవచ్చునే. 199

ఉ. తమ్ములనేఁచెనో ? నెఱసుదాల్చెనో ? గౌరవహానికొగ్గెనో ?
యమ్మకచెల్ల హాలహాలనుఱుంవ దానినణంచి యుత్తమాం

గమ్మున నిన్ను శేఖరముగాఁ గొనియెన్ సుహనాకిరాతకుం
డిమ్మహిలోపలన్ విషమదృష్టి యెఱుంగునె తారతమ్యముల్?. 200

క. నగుమొగమున కోడిన యప్పగదీఱఁగరుసుముద బాంధవునిట్లా
నగసుచనగియాతనికై, మిగులన్ మొనచూపు నతనిమేనల్లునితోన్. 201

సీ. ఘనజటాజూటంబుకై వడివెన్నున, రాజిల్లు వేణీభరంబుఁ జూచి
హాలాహలశ్యామలాభమైనగళమునఁ, బూసినకస్తూరిపూఁతఁ జూచి
భసితానులేపంబుపగిది నెమ్మేనిపైఁ, గనుపట్టునంగరాగంబుఁ జూచి
శశికలాభరణంబుసరణినౌదలమీఁద, నైకమౌగొజ్జంగి తేఁటఁ జూచి

గీ. చిఱుతవన్నెలపయ్యెదచెఱఁగుఁ జూచి, రాజితంబైనపూఁబొన్నరమణఁ జూచి
పురహరునిమూర్తియనియల్కఁబూనితేమొ, యలరువిలుతుఁడ నేశకుంతలనుజూమ్ము.

ఉ. నిండినపండువెన్నెలలు నెక్కొనుకన్నులనీరునున్నపే
రెండకు వానకోర్చి కృశవృత్తిఁ దపస్వినులై నమాపయిం
గాండము లేయఁబూనెదవు గర్వము చేనటు గాననీదు కో
దండము ఖండమైపడు రథంబును రూపఱుఁగాక దర్పకా. 203

ఉ. నీమధుసేవనీపథికనిష్ఠురవృత్తిని నీయనంగతన్
వేమఱుఁ జూడలేక గదనీజనకుండటు కన్నుమూసెనీ
మామకృశించెనెన్ గనినమాత యుఁజం చలభావమందెని
స్సీమకరాంక యిట్టిమృతజీవనమేటికి నన్ను నేఁచనే. 204

క. వారనియారసమునవే, మారుస్మారున్ రమాసుమారున్ మారున్
దూరిమిటారియతనికిన్, దేరై గారించుకమ్మతెమ్మెరతోడన్. 205

ఉ. చందనశైలరాజమునఁ జారుపటీరనికుంజమంజరీ
బృందమువిందుసేయువిహరింపక క్రొవ్విక పాలిశాలికా
ళిందముఁ జూడనేగెదవొ లెమ్ము సమీరకిశోర దీనమే
లందెదు తత్తమావిలసితాహిసహస్రముఖాగ్రయాయివై. 206

చ. వలపులకొండడిగ్గిసుజవారములోనటులుత్తరంబుగా
వెలువడి వేగనేగ వెడవిల్తుని కార్యము గాఁగవచ్చుచోఁ
జిలువలకో అలంజిదిమి చేరుపసంబులఁ గంటివంతదు
మ్ములుపొడకట్టెనీశకునముల్ వితగానుగదామదానిలా. 207

క. మకరాంకునకు న్వేనుకన్, బ్రకటభటార్భటులు పేర్చిపైకొను మధులి
ట్ఛుకపికకాదంబమయూ, రకములకున్ వెఱచి వెఱచిరమణియలుకతోన్. 208

సీ. ఫలభంగములుసేయుపనిఁబూనెదరుగదా, కులుకులాయివిమీఁదఁ జిలుకలార
బలుశిఖండికేనంబుఁ బాయఁజాలరుగదా, యొమ్మెలాయివిమీఁద నెమ్ములార

కంటకోన్ముఖములై కడు మ్రోసెదరుగదా, యాటలాయివి మీకు తేఁటులార
పక్షపాతము మీఱఁ బరువెత్తెదరుగదా, మించులాయివి మీకు నంచలార
గీ. యింక నెన్నఁడు మాతోడ హితముఁ బూని, ముచ్చటాడరో యాడరో మోమునందుఁ
బొలయరో వెంబడింపరో బోయమరునిఁ, గూడి వంతనె యిటులు పోరాడఁదగునె. 209

వ. అని యివ్విధంబున నిందుకందర్పమందానిలమిళిందశుకపికచక్రాంగమయూరవారంబు
లం దూఱుచు నంతకంతకు నగ్గలంబైన బెగ్గలంబున మఱియు నిట్లు వితర్కించు. 210

ఉ. వారకపైపయిం బొరలివచ్చుమహావిరహాంబురాశి నే
నేరహిఁ నీఁదుదానఁ దుది నెన్నఁడు క్రూరుఁడు మారుఁ డేనియుం
బీరము మీఱ నేయుఁ డొకపెట్టున నెట్టినఁ బోవ నట్టియా
వీఱిఁడి జీవమేటికని వేమరు వేమరు తేచుచుండఁగన్. 211

వ. వెండియు. 212

శా. నీరేజారి నిదూఱి దూఱి యనిలున్నిందించి నిందించి చి
ల్కారుక్ మారునిఁ గేరి కేరి విరహమ్లాయత్తనూయష్టియై
యారాజాననయేడ్చె వెక్కుచు మృగంతాశ్రుచ్ఛటల్ చెక్కులన్
జారం గోకిలకాకలీస్వరసుధాసారంబ సారంబుగాన్. 213

వ. తదనంతరంబ. 214

తే. ఆకలికికంఠకాకలి నాకలించి, చేరఁజని యారజని నిట్లు మారజనిత
తాపమున వేపమానాంగియై పాలంతి, వెచ్చనూర్పఁగ నెచ్చెలుల్ పిచ్చలించి. 215

ఉ. అమ్మకచెల్ల! యేటివెతలమ్మ! కనుంగవనీరు నించెదే
లమ్మ? విరాళిజాలిఁగొనకమ్మ! ప్రియంబున మాటలాడవే
మమ్మ! లతాంగికిట్లుదగదమ్మ! సఖుల్ వినరానిగోప్యమే
మమ్మ! మనోగతమ్ము సెపుమమ్మ! ఘటింతుము బాలికామణీ! 216

క. రావింతుము నీజనకుని, సేవింతుము నీదుకోర్కె చేకూర్పటకై
కావింతుము నీయిష్టము, భావింతుము మీఁదితెఱఁగు పలుకుము తల్లీ!. 217

వ. అని యనేకప్రకారంబుల నెచ్చెలులు విచ్చలవిడి ననునయించి పసిండిగిన్నెలం బోని
మిఱుంగుఁజన్నుల మున్నీరై తొరంగుకన్నీరుకనికరమ్ముల నరుణనాళీకనికరమ్ములకర
ణిం బ్రభాకరంబు లగుకరంబుల నద్దుచుఁ దిలకంబు దిద్దుచు విమలంబని ముఖకమలంబునం
గములు నూపుచుం దెమలుశ్రమజలలవంబులం బల్లవంబులన్ విసరుచు మాటికిం గొస
రుచుఁ జిబుకంబు నివురుచు వేనలిం దివురుచు నక్కునం జేర్చుచు నక్కువ నూరార్చు
నవసరంబున. 218

తే. జిలిబిలిమిటారికొండొకసేదదేరి, ప్రాణసఖులార! నానుడుల్ పరఁగ వినుఁడు
లోననడఁచిన గుట్టు నాలోనమట్టు, పలుపరామికి నింకఁ దాఁపఱికమేల? 219

ఉ. మొల్లపు మొల్లపూఁ బొదల మొగ్గలనగ్గల మైనతీవలం
దల్లనఁ జల్లనై యొలయునందపుఁ గందపుఁ గొండగాడ్పుచే
నల్లికబిల్లికందనరు నామిడిమామిడి క్రిందభూమిభృ
త్తల్లజుఁ డల్ల జాలరివిధంబునఁ బొంచి హరించె డెందమున్. 220

ఉ. నాయనురక్తి చెప్పవలెనా యని యార్యుల చాటుదానఁ గా
నాయని రవ్వ కోర్వఁగలనాయని రాజులపొందు గోరనా
నాయని తత్తఱంబుదగునాయని యింతలు సేయుదాన నే
నాయని సంభ్రమింపఁదగునాయని సైరణ సేసితిన్ ధృతిన్. 221

ఉ. అవ్వ యుదాతనుం గఱకులాడఁగ నేటికి? దాదులైనమి
మ్మెవ్విధి మించనాడ నగు హేయవివర్జితుఁ దాతకశ్యపుం
బ్రువ్వఁగ దూఱఁగాఁదగదు పుట్టిననాఁడె దయావిహీనులై
దవ్వులఁ ద్రోచి చన్న తలిదండ్రుల దూఱెద సారెసారెకున్. 222

ఉ. పిన్నటనాటనుండియును బెక్కిడుమల్ పడుచున్నదాన నా
బన్నముఁ జెప్ప నేల యిది ప్రాక్తనజన్మకృతంబు దీనికిన్
వన్నియ వెట్టినటు జనవల్లభుఁ డక్కట! యెంత వేఁడినన్
గన్నడ చేసి తత్ఫలముఁ గైకొనఁ గంటిని వేయు నేటికిన్. 223

ఆ. ఆమనోహరాంగుఁ డనురాగభరితుఁడై, వేవిధములనన్ను వేఁడుకొనియొ
నెంతవేఁడుకొనిన నెక్కసక్కెములాడి, వినకజేలనైతి వెలఁదులార! 224

ఉ. నావెతఁ జెప్ప నేల? నరనాథుని మేను శిరీషకోమలం
బీవల రాజతూపులకు నీవిరితావి కడింది కాఁకకున్
దావలమయ్యో నేరహినిదాళెనొ యయ్యయొ! యెంత వేఁడినన్
నేవిన నేరనైతి నవినీతికిలోనయితిన్ ధ్రువంబుగన్. 225

తే. అధిపుసేమము నాసేమమాకళించి, నేఁడు కవఁ గూర్చి యిరువుర నిర్వహించి
కనికరముపూను పరమోపకారులెవ్వ, రీతమక మెట్లుసైతు నే నేమిసేతు. 226

సీ. తరుణప్రసూనకేసరముద్గరంబుపా, న్పునఁ బిసాళించి పైఁ బొరలుదానఁ
బ్రోదిమైనిండారు పూఁదేనెకొలఁకున, దుస్సాహసము చేసి దుముకుదానఁ
బరువంపుఁ జిగురాకు బాఁకుఁ జేకొనిలేచి, హుమ్మురంచు నురమ్ము గ్రమ్ముదాన
మెయికొన్న వలపుఁ దెమ్మెర కాఱుచిచ్చులో, నాపన్నిదము దీఱ నడచుదాన
గీ. నీమరునిబాణములరాక లీసుధాంశు
కళలబలుకాఁక లీమరుత్కంపళంపు
జోక లీకోకిలంబుల పోకలోర్చి
గోల! వేయేల నిఁక తాళఁ జాలనమ్మ! 227

సీ. నాప్రోలనిరతంబు నటనంబుగావించు, నెమిలియెవ్వరిప్రోల నిలుచునొక్కొ?
నావెంటఁ బెనుదంటయై విహారమొనర్చు, కలహంసియేలీలఁ గడచునొక్కొ?
నాహస్తమునఁ బ్రాలినలువొప్పఁగాఁబల్కు, చిల్కయెవ్వరిచేతఁ జేరునొక్కొ?
నాచేతిమేఁతచే నానాఁటఁ బెనుపొందు, నీలేఁడికొదమ ప్రోవెవరిదొక్కొ!
గీ. యనుచు రాజర్షికన్యకపనవిపనవి, యలసిసొలసి ప్రియంవదయంకపాలి
హాలివ్రాలినదశదిశలలమెసఖుల, గములహాహారవమ్ముల కలకలమ్ము. 228
వ. ఇట్లు మూర్ఛిల్లినఁ బ్రియంవదాప్రముఖ సఖీవిసరమ్ము నలుగెలంకుల నక్కన్యకామణిం బొదివికొని. 229

మ. కనుదమ్మిన్ హిమవారిపూరము నుపంగాదంచుఁ దావ్యబ్ఘన
స్తనకోకమ్ములఁ జంద్రకాంతమణులుంచం దాళలేదంచు మై
ననకూనంబలు మారుపీ జనములూనన్ రాదటంచున్ సఖీ
జనముల్ దేర్చిరి మెల్ల మెల్లనఁ జెలిన్ సౌమ్యోపచారంబులన్. 230
వ. తదవసరంబునం బ్రియంవద దరహాసభాసురముఖి యగుచు ననసూయతో మెల్లన నిట్లనియె. 231
సీ. పుట్టినప్పుడె గాధిపట్టి గాదిలిపట్టిఁ, జూచిపల్కినమాట సూనృతంబు
మాలినీతటసీమ గోలఁగాంచివచించు, నూర్ధ్వరేతునివాక్య ముత్తమంబు
ప్రోదికై మనలఁ బంపుముఁ జేయు నదితికశ్యపులసంవాదంబు సమ్మతంబు
తరుణిచిన్నెలుచూచి దైవజ్ఞులగు ఘనుల్, నిర్ణయించినమాట నిక్కువంబు
గీ. నిఖిలరాజాధిరాజమాణిక్యమకుట, తటఘటితపాదపద్ముఁడై ధరణి నాల్గు
చెరఁగులేలెడుదుష్యంతుఁ జెట్టపట్టి, భూరిసౌఖ్యములందు నీవువ్వఁబోణి. 232
వ. ఇట్లగుటం గాలయాపనంబునకు సమయంబుగాదు. నేవచ్చునంతకు నిక్కన్యారత్నంబు నతిప్రయత్నంబున సురక్షితంబు గావించునది యని యనసూయాదులకు నొప్పంజెప్పి నరేంద్రస్కంధావారంబుఁ బ్రవేశించె ననినవిని జనమేజయుండు తరువాతిచరితంబు వినవలతు ననుటయు. 233

## ఆశ్వాసాంతము.

క. శ్రీసురపూజాస్పదపద, భాసురవాసరకరోదవసితాలసిత
త్రాసురరక్షాదక్షవ్రా, తాసురచంక్రమణ! వేంకటాచలరమణా! 234
మాలిని. విమలకమలనేత్రా! విక్రమాకాంతమిత్రా!
ప్రమదకరచరిత్రా! ప్రస్ఫురత్పత్త్రిపత్రా!
కుమతితృణలవిత్రా! కోమలశ్యామగాత్రా!
యమితగుణపవిత్రా! యబ్ధికన్యాకళత్రా. 235

గద్య. ఇది శ్రీమత్కౌసల్యానందన ప్రసాదసమాసాదితకవితావిచిత్ర మైత్రేయసగోత్ర నృసింహగురుపుత్త్రకృష్ణకవి ప్రణీతం బైనశకుంతలాపరిణయం బనుమహాప్రబంధంబు నందు దుష్యంతుండు కణ్వాశ్రమంబుఁ బ్రవేశించుటయు శకుంతలాసంవాదంబును బ్రియంవదవలననమ్మహీకాంతుండు శకుంతలాజన్మప్రకారంబు వినుటయు సేనానివేశంబును జలక్రీడయుం జంద్రమన్మథాద్యుపాలంభంబును శకుంతలావిరహవేదనాభరంబు సైరింపంజాలక ప్రియంవద నరేంద్రస్కంధావారంబుఁ బ్రవేశించుటయు నను విశేషంబులు గలిగిన ద్వితీయాశ్వాసము.

శ్రీరస్తు

# తృతీయాశ్వాసము.

శ్రీరమ్యా వైజయంతీ
తోరణవిభ్రాజమానదోర్మధ్యగృహా
ధారశ్రీసంసేవ్యా !
గీరమణస్తవ్యా! శేషగిరివాస్తవ్యా ! 1

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లు ప్రియంవదనరేంద్రస్కంధా
వారంబుఁ బటిసి తిరస్కరిణీప్రభావంబున నంతర్ధానగతయై మెల్లనరాజమందిరంబు
సొత్తెంచి కలయంగనుంగొనునవసరంబున. 2

శా. ఆరాజన్యుఁడనన్యగోచరమనోజార్తిజ్వలన్మూర్తియై
యారాజర్షిసుతాధరాధరసుధాహారంబుపైఁ గూరిమిన్
సాలస్ఫారచతుర్విధాన్నఫలమజ్జాపాయసాపూపవ
ల్లారాద్యుత్తమభుక్తిమానసమునన్ లోభింపఁడింతేనియున్. 3

వ. ఇట్లు శకుంతలావిరహానలసంతప్యమానమానసుండై యమ్మానవేశ్వరుండు. 4

సీ. ఉదయదిందుప్రభాభ్యుదయసంపదలకుఁ, దలపూపనోపక తలఁగి తలఁగి
కలకంఠకులకంఠకాకలీకలనంబు, కర్ణగోచరమైనఁ గలఁగి కలఁగి
మరుఁడేయుగేదంగివిరికటారపువ్రేటు, మదికగ్గలంబైనఁ గలఁగి కలఁగి
చందనాచలమరుత్కంపళంబులవారి, దురవగాహంబైనఁ దొలఁగి తొలఁగి
తే. తేవమీఱఁగఁ దల్పంబు డిగ్గిడిగ్గి, తేపతేపకునిట్టట్టుఁ దివిరితివిరి
పొలఁతి చెలువంబుమాటికిఁబొగడిపొగడి, వసుధవ్రాయుచుమోముఁ జవాంచివాంచి. 5

ఉ. హా! యను మానిరాజతనయా! యనుహాయనిపల్కు వేమిటా
రీ! యనురమ్ముసమ్మదకరీ! యనుఁ గన్నసేయకోలతాం
గీ! యనుఁ దాళఁజాలఁ గలికీ! యను ముద్దియనిమ్ముకీరవా
ణీ! యనుజాలమేలతరుణీ! యను రాజువిరాలిజాలిచేన్. 6

వ. ఇట్లు మునికన్యకాధ్యానపరాధీనుండై యున్మత్తప్రలాపంబులఁ బొరలుచున్ననరవరుం జేరంజని. 7

సీ. తివుటఁ దియ్యనితేనె దివురువాతెఱఁగంద, నుసురసురని వెచ్చనూర్చువానిఁ
జెక్కుటద్దములపైఁ జిందిజీరలువాఱ, నిభృతుఁడై కన్నీరునించువాని
గోరంతసడిఁ గన్నుగుండె జల్లురనంగ, సొలసిదిక్కులుదేఱిచూచువాని
మేనఁబుప్పొడియొత్తఁగా నొయ్యనొయ్యన, విరులపానుఁపుమీఁదఁ బొరలువాని
గీ. మదవతీ! మత్తకాశినీ! మంజుభాషి, ణీ! మనోహారిణీ! మానినీ! మరాళ
గామినీ! యెంతవేఁడినఁగనికరమ్ముఁ, బూనకేఁచెదవని యార్తిఁ బొరలువాని. 8

ఉ. కాంచిచతుస్సముద్రపరిఖావృతభూవలయాధినాథుఁడ
క్కాంచనగాత్రికన్నుఁ దమకమ్మునఁ జింతిలుచున్నవాఁడుభా
వించఁగఁ దుంటవింటిదొరపేరలయిర్వురపొందుఁ గూర్పనూ
హించెబళీ! యటంచుఁ బృథివీశునకుం బొడసూపెనప్రియై. 9

వ. ఇవ్విధంబున. 10

క. జయజయశబ్దంబులతో, భయనయముల మ్రోలనిలుచుపద్మదళాక్షిన్
బ్రియమునఁగనుఁగొని యిట్లను, నయనయదయమానమానసాబ్జుండగుచున్. 11

మానిని, సేమమె తామరసోదరసోదరచిత్రవిభానశాలినికిన్ ?
సేమమెఘాలచలాలకజాలకశీర్యదవార్యమహాలినికిన్ ?
సేమమెఫుల్లసువర్ణసువర్ణవిజిత్వరదీధితిమాలినికిన్ ?
సేమమెభావజభావజరాపహశీలవిడంబితకేలినికిన్ ? 12

ఆ. అనుచుఁ బెక్కుమారులత్యాదరంబునఁ, గన్నెసేమమరయుచున్నఁ జూచి
సన్నవాలనగుచు సకియ ప్రియంవద, పార్థివేంద్రుఁ జూచి పలికె నిట్లు. 13

ఆ. తడవులేదు చూచి ధరణీశ! యింతలో, సేమమరయుటెల్ల చిత్రమయ్యె
నతనుమంత్రసిద్ధు లగుమహాపురుషుల, కెగ్గుసేయ సేమ మెట్లుగలుగు ? 14

ఉ. భావజరూప! నిన్నలరుబంతిన గల్చినయంతనుండియున్
దావలమైనభూరిపరితాపమునన్ మునికన్య ఖిన్నయై
పూవులదండలున్ వలచుపూఁతలుసొమ్ములుభక్ష్యభోజ్యముల్
కావలెనంచుఁ గైకొనక గాసిలుచున్నది నూనశయ్యపై. 15

ఉ. ఆదిని బుష్పబాణరసమంతరుదంతము గ్రాఁచెనగ్గమై
యాదటవవ్వసంతకుసుమాకరముం బ్రతికూలమయ్యెఁ జం
ద్రోదయమంతకుంగరఁచుచున్నది రాజమృగాంక సేవచేఁ
బైదలి మేనుసౌఖ్యమునఁ బాటిలునో యనిమిమ్ము వేఁడెదన్. 16

క. ముదుసళులవ్వాయఁదాతయు, హాదనునజనకుండుతీర్థయాత్రకు వెడలెన్

మదిరాస్యయొడలిబడలిక, యిదమిత్థమటంచుఁ దెలియ దెట్లో కోమాఁదన్. 17

సీ. బింబోష్ఠిరాజకీరంబునొయ్యనఁజూచి, చదురులాడఁగనోడికొదుకుచుండు
నంభోజముఖిరాజహంసంబు వెనుకొన, వెలవెలఁబొఱుచువెనుకఁద్రొక్కు
జలధరవేణిరాజమయూరమెదురెక్కఁ, బరిపరివిధముల బ్రమసిపాఱు
రమణనుత్పలగంధి రాజబింబముఁజూచి, యాదర్శనంబోలమాసగొనును

తే. రాజపదముద్రితపదార్థరాజియెడల, భయముగొనియున్న యదిమిమ్ముఁబరిభవించి
కానినీయాన యనృతమ్ముగాదుసుమ్ము, రమ్మభయమిమ్ముకొమ్మకురాజమౌళి! 18

వ. అనుచు మఱుంగుపఱిచి తన్నుం దోడ్కొని చన నుద్యోగించు ప్రియంవదవైయాత్యం
బునకు మనంబున మెచ్చుచుఁ గామితార్థంబు సమకూడుటం బొడమునుతుకంబు
మొగంబునందోఁపనీక పుయిలోటదక్కి రాజకంఠీరవుం డక్కలకంఠితో నిట్లనియె.

తే. ఏటువడిగ్రుక్కుమిక్కనకిట్టులోంటి, నేసితాగాసినొందుట కేమికతమొ!
యగునగును మేలుమేలుఁగయాళికలికి, కలికితనుగంటి తెరగంటికలువకంటి! 20

తే. బాలసఖ్యం బకారణప్రహసనంబు, స్త్రీవివాద మసజ్జనసేవ చనవు
లేనిమురిపంబు రాగంబులేనిపొందు, కానిపనులండ్రు బుధులునిక్కంబుసూవె. 21

ద్రుతవిలంబితవృత్తము. అలవసిష్ఠమహామునినెమ్మెయిన్, గలఁచుగాధిజుకామునిబాధలన్
మెలఁచికూడినమేనకపట్టియై, చెలఁగుతేమకుఁజేష్టలువింతలే. 22

క. సామోపక్షేపంబుగ, భూమీశ్వరతిలకుఁడిట్లుపొరిఁబొరిఁబలుకన్
దామరసాననయానవ, తామరసము ప్రేమరసముదలకొనఁబలికెన్. 23

ఆ. బాలముద్దరాలుపసిగాపుగసుగందు, కూనముద్దుగుమ్మగోలయబల
యీఅతాఅలాడనెట్లునోరాడెనో, రామరామ! నిరపరాధసుమ్ము. 24

ఉ. ఆగమసమ్మతంబనుచునాద్యులుపల్కుదురార్యులైనయ
భ్యాగతులెద్ది వేఁడినఁదదర్థముసిద్ధిలఁజేయుటల్ మహా
భాగుఁడవీవునీదయినప్రార్థితముల్ సమకూరుని త్తఱిన్
రాగముతోడనచ్చటికిరమ్ముసపర్యలుగొమ్ముకొమ్మచేన్. 25

వ. ఇంకంగుతర్కకర్కశవాదంబులంబనిగొనదేమును బహువిధంబు లగునుపచారంబు
లాచరించితిమెద్దియునమ్ముద్దియయతనుతాపంబునకుం బ్రతీపంబు గావయ్యెనట్లగుట నత
నుతాపంబనితోఁచుచున్న యది యదియును యనంతరన్యాయంబున భవద్దర్శనానంతర
సంజాతంబగుట నవ్వేడఁగునకుం బునర్దర్శనం బొసంగి కనువేదుఱుదీర్చి యారా
ర్చునది దీననీకును నాచంద్రార్కంబుగాఁ గీర్తిపౌరుషంబులు నెలకొను నట్లగుట
మద్వచనప్రకారంబున శీఘ్రంబ యక్కన్య సన్నిధానంబునకురావలయునని సవ్యా
జంబుగా సూచించిన నొడంబడి ప్రచ్ఛన్నచీనాంబరాభరణంబుల నలంకృతుండై
గూఢప్రకారంబున నిజస్కంధావారంబువెలువడి. 26

సీ. ముఖప్రాన్తశశియోగమునమించునవనీలఁ, దగురత్నమకుటమూఁదలఁ దలిర్ప
హస్తాబ్జముల వ్రాలునళులనా నీలంపు, టుంగరంబులు వ్రేళ్లనొఱపు నెఱప
గాత్రకాంచనయష్టిఘనదీప్తిరింఛోళి, చెలువునఁ బచ్చని చేలజీరఁ
జిహ్వలుల నెలుకఁదాల్చిన కెంపుజోడుల, కరణి నంఘ్రులమోచికలు గరిమింపఁ
తే. సంతతకృతసరస్వతీఁ గౌఁగిలించు, నమరనదిభాతి నురమున హారమడర
సంగతపమంగళాకృతి నాశ్రమంబు, కీవిస్మైఁ జేరె దుష్యంతభూవిభుండు. 27

వ. ఇవ్విధంబున నాశ్రమంబుఁ బ్రవేశించి చనునవసరంబున. 28

సీ. పోఁకూడదీదారి ఫుల్లహల్లకసార, కాసారసీసారకర్దమంబు
చనఁగూడదీదారి సన్నాగళన్నాగ, పున్నాగభిన్నాగసన్నుతంబు
పోవఁగూడదీదారి నవసంకుమదపంక, పంక్తిలైణాంకోపలాంకితంబు
గమిఁగూడదీదారి సుమగుంజదలిపుంజ, పంజరీకృతమంజువంజులంబు
తే. నాథ! యిదికప్పురంపుటనంటికోన, మహీప! యిదిగో స్తనికాయమానసరణి
స్నపసలాగ్రణి! యిదిమాలినీప్రవాహ, మధిప! యదె మాదుముశకుంతలావసథము. 29

వ. ఇవ్విధంబున సూచింపఁ బ్రియంవదావదనారవిందకందళదమందమకరందబిందుసందోహంబుఁ దుందిలహృదయహిందోళుండై యారాజపురందరుండు ముహుర్ముహురుల్లలన్నాళిసకల్లోలఘుమఘుమారావంబు మార్దంగికవిమర్దనపరిణద్ధమర్దళనినదంబుగా, మధురమధురసప్రలుబ్ధముగ్ధమధుకరనికరఝంకారంబు శ్రుతిప్రకారంబుగాఁ గోకిలకలస్వనవితానంబు గానంబుగాఁ, జిత్రంబగువాదిత్రంబునకుం బాత్రంబులయి మాద్యన్మయూరకళత్రంబులు నర్తనంబుం బ్రవర్తింప, నిలింపనటవిటపాంతరనిర్యత్సుధాసుధాకరకలాపంబు కరదీపికారూపంబయి నలుగెలంకులం గడలుకొను సంధ్యాతిమిరంబుల నెడగలుగం జడియుచు మలయానిలవలనవిలులితలవలీలవంగలుంగాదివివిధకుసుమకేసరపరాగపటలంబు మంగళాచారసముత్సారితపిష్టాతకంబుగాఁ, గూజమ్భుకనికరకాకలీకలకలంబు పుణ్యాహఘోషంబుగా, మహోత్సవంబున శకుంతలాభవనంబుఁ బ్రవేశించునవసరంబునం బ్రియంవదాప్రేరితలై తత్పరిచారికాజనంబులు నీరాజనంబాచరించి, సప్రణయంబుగా నభ్యంతరంబునకుఁ దోడ్తెర నుచితపీఠంబునఁ గూర్చున్న యన్నరనాథు నర్ఘ్యపాద్యాదివిధులం బూజించి, సఖీజనమధ్యంబున లజ్జావినమ్రమౌళి యై యున్న యక్కన్యామణిం జూచి దుష్యంతమహీకాంతునితోఁ బ్రియంవద యిట్లనియె. 30

సీ. పాలసందడి నైనఁ బదులపీనులసోఁకఁ, జేరలుంగిడలేనిభీరుమధ్య
ప్రహసనంబున నైన బాహిరంబగునట్లు, పకపకనవ్వనిపద్మగంధి
యూపాయమభ్యాగతార్చనంబున నైన, నలసితివనని పువ్వారుఁబోణి
సతతంబు తెఁ ప్రాణసఖులతో నైనను, భాషింపఁబయిలుకొల్పని లతాంగి

తే. యూర్ధ్వరేతునిపెనుపునోజగలిగి, యుభయకులమునుదనకీర్తినల్లసిల్లఁ
జేయఁగలసాధ్వియీతేమచిత్తవృత్తిఁ, దెలిసిపాలించుకొనుముధాత్రీకళత్ర! 31

వ. అని చిఱుకవ్వ దళుకొత్త గూఢప్రకారంబుగా రాజునకు నక్కన్య నొప్పఁజెప్పి
తక్కుటి యనసూయాదులఁగనుసన్నలంగలిపికొని. 32

సీ. అదితికశ్యపులిప్పుడలివేణిమైకప్పు, వినిచూడఁదగునంచువెడలెనొర్తు
మొన్ననాటితి మొక్క ముంతమామిడిముక్కఁ, దోయమొత్తెదనంచుఁదొలఁగెనొర్తు
చిఱుతేటికొదమబిత్తరపుఁజూడ్కులునేర్పి, పూరిమేపెదనంచుఁబోయెనొర్తు
కలువంపుబెండువుల్ గవయంపుఁబండువుల్, చూచివచ్చెదనంచుజాణిఁగెనొర్తు
తేఁతనివ్వరిదొంపులేటిపిల్లలకింపు, గాచియుండెదనంచుఁగదలెనొర్తు

తే. ధార్యమరసెదననితప్పుదాఁటెనొర్తు, వైద్యుఁబిలిచెదననిజాఱువాఱెనొర్తు
మాయములుపన్నియీలీలమహీపుమ్రోల, బాలనిడిహేలనరిగిరిప్రాణసఖులు. 33

వ. ఇట్లు తన్నొక్కరితెం డించి సఖీజనంబు నలుగెలఁకులం దలఁగిన నుజ్జ్ఞాతంబులగు
లజ్జాభయంబుల నజ్జలజముఖి నృపాలునిపజ్జ నేకతంబ నిలువఁజాలక. 34

చ. కులుకులెసంగనబ్బురపుగుబ్బలుగుబ్బతిలంగమేనిచా
యలుచిలుకంగఁగొనునులియుంగమొగమ్మునఁగ్రమ్మిచెమ్మటల్
జిలిబిలిపొంగఁబొందళుకుఁజేలమెఱుంగడరంగఁగంకణా
వలిగలుగల్లనంగఁబఱవంగమకించెలతాంగిసిగ్గునన్. 35

వ. ఇత్తెఱంగున నంతరంగంబునం దుఱంగలిగొనువెఱంగునం గుఱంగట నిలువంజాలక
నక్కురంగలోచన మెఱుంగుదీవియకరణిమణిస్తంభంబులమఱుంగునకుఁ బఱుంగు
వాఱినం బదత్రయమాత్రంబున నద్ధాత్రీకళత్రుం డక్కాంచనగాత్రిం దొట్టిచేపట్టి
కవుంగిటికిందిగిచిన నెగిచి దిట్టతనంబున నిట్టట్టు గికురుపఱిచి సురుచిరగతింబఱచినం
గొరలినమరులునఁ గ్రమ్మఱనమ్మరువంపుమొలకం బలుకరించుచుం గదిసి సన్మధ్యంబగు
నక్కన్యకామధ్యంబుఁ బిడికిటంగీలించి లాలించుచు నధరామృతం బాస్వాదిం
పంగమకింపం దమకింపక చంపకగంధి గంధసింధురం బాక్రమించినం జలియించుతరు
ణాకరిణీలలామంబుచాడ్పునం గాడ్పునం గదలుకందళీకాండంబుకైవడిం గైవడి నెడ
గలుగం జడియుచు నొడంబడ నెలయించం బంచశరశరపరంపరాపరాభూతంబైన
సుహృజ్జలజాతంబుతో ని ట్లనియె. 36

క. పలికీపలుకవుమరువూ, ములికీ!యీయంచగముల మురిపంపుహాళా
హాలికీపరిసరతరుసర, దలికీరార్భటికిడెందమలికీఁగలికీ! 37

సీ. విరహపాథోరాశివెల్లిఁబోఁగఁదొడంగె, ననుదరిఁజేర్పుము నావభంగిఁ
గామాంధకారంబుభీమమైకెరలించెఁ, గడతేర్పుముదీపకలికభాతి

మదనమాంద్యమున నెమ్మది బోధరాదయ్యెఁ, గావుము సంజీవకరణికరణి
నతనుతాపభరంబుమితిమీఱిసాగియుంచె, మనుపుము శర్కరారంభములపగిది
తే. నతులతావకరూపరేఖానురాగ, రసఝురవిహారకలితజాగ్రన్మనోజ
భూతవేదన నెంత యుభీతివొడమె, యువతి! నీసూక్తిమంత్రమ్ము లొలయనిమ్ము. 38
సీ. మొనగుబ్బలెదఁజేర్చిమోవితేనియలిచ్చి, ముచ్చటల్ దీర్పవే ముద్దుగుమ్మ!
కొసరుపైపులకవ్వికొనగోట దువ్వినా, తమివిస్తరింపవేతలిరుఁబోణి!
పొందిపొందుగఁబాసిపాలయల్కఁ జేసినా, బోధనల్ వినఁగదేపువ్వుఁబోణి!
మగచందమునఁగల్కిమాయముల్ పల్కినా, మదికింపుఁ గూర్పవేమచ్చెకంటి!
తే. పరిపరివిధంబురతులకేర్పడినమేటి, యంగములకెల్లనునికిపట్టైనబోటి
విరులసింగాణిసురధాణివిజయధాటి, మేదినీస్థలిఁగలుగునేనీదుసాటి. 39
వ. అని యనేకప్రకారంబులం బ్రార్థింప సాచిస్మితలసితంబుగా మొగంబు వాంచియొక్కిం
చుక భావించి యక్కాంచనగాత్రి గోత్రాకళత్రునితో నిట్లనియె. 40
ఉ. అక్కట! తాతకశ్యపులయావరణంబునమన్నదానవ
న్నెక్కటినిట్లునేకొనుటయేవివరంబిదియేటిగొండ్లిమీ
యక్కఱదీఱెనంబిదపనాఱడిఁద్రోచెదరేలయేలనే
నెక్కడిదానయ్యెదమహీవర నేవరమర్థివేఁడెదన్. 41
ఉ. వైళముకణ్వులింతకునువత్తురువారలయానతింగడుం
దాలిమిఁబెండ్లియౌను యథావిధినంతకునీకునెమ్మదిన్
దాళికలేకయుండినహితమ్ముగనేనియునగ్రభార్యగా
నేలుమునన్నునుత్సుతునకిమ్ముమహీవలయమ్ముసమ్మతిన్. 42
సీ. అదితిమాయున్నకశ్యపుఁడుమాతాతనూ, తొలుతవారలకెల్లఁదోఁచునొక్కొ?
తాతకశ్యపులచిత్తముకంపదనునూ, దుర్వృత్తయనిప్రేమదొఱఁగునొక్కొ?
నాప్రాణసఖులచందమునమ్మరాదునూ, సుబ్బుసుబ్బులమాఱఁజూతురొక్కొ?
యండిపొందినవారలాచారపరులనూ, బాగుగానని బాహ్యపఱుతురొక్కొ?
తే. యహహ! రాజరాజమా జవంజవసుఖా, సక్తియుక్తినోలిసాహసమున
నీమనోరథంబు నెఱవేర్తునేనియు, నవులనెట్లునైఁతురార్యజనులు. 43
వ. అని యిట్లు బహుప్రకారంబులం బరిహరింపనమ్మించుఁబోణి నుపలాలించుచు
నిట్లనియె. 44
శా. కానిమ్మేనిను నెమ్మినగ్రమహిషింగాసంతరింతున్ భవ
త్సూనుంబట్టముగట్టుదున్ మనకుసాక్షుల్ వాసరంబుల్ నిశల్
భానుండున్ శశిపంచభూతములుదిగ్భాగంబులున్ గాలమున్
శ్రీనారాయణదేవుఁడుంగలఁడుశిక్షింపంగరక్షింపఁగన్. 45

వ. అని యమ్ముద్దియ నెట్టకేలకు నొడంబఱిచి సురుచిరాకల్పం బగుకిసలయతల్పంబునకుం
దిగిచి. 46

శా. కాంచున్ గామినికామనీయకము బలాత్కారంబునం గేలఁ గీ
లించున్ వేనలి చెక్కు నొక్కుఁ గడుబల్మిం గుబ్బపాలిండ్లనం
కించుం గాఁగిటఁ జెయ్యికుందిగిచి సోక్కించుం గళాపైఖరిన్
గించిన్ ధ్యాఁగరంచి యీసరణి భోగించెన్ విభుం డయ్యెడన్. 47

సీ. కొమ్మ! నీ నెఱికురుల్ కొదమతుమ్మెదలంచు, సోయగం బరుదారఁ జూచు నొకటఁ
గలికి! నీ కెమ్మోవి కండచక్కెర యంచు, గోడఁ గిపానకమానఁ గోరు నొకట
నెలఁత! నీ చెక్కులు నిలువుటద్దములంచుఁ, దన మోముఱహిఁ గాంచఁ దలఁచు నొకట
భామ! నీ పాలిండ్లు పసి నిమ్మపండ్లంచు, నీటు గాఁ గొనగోటమీటు నొకటఁ
తే. గులుకుఁ గులుకు మిటారి! చిలుకలకొలికి వనుచుఁ, జెలఁగి తమిదీఱఁ గౌఁగిటఁ జేర్చు నొకట
బాల! నీ లీలఁ గరఁగించి పార్థివుండు, హాలి నిష్టోపభోగంబు లంగుచుండె. 48

వ. మఱియును. 49

సీ. కొసరి వాతెఱ నొక్కి కసుఁగందెనో యంచు, నిరతుఁ డై మునుఁ గేలని విరినివిరి
గోటగుబ్బలు మీటి నాటెనో యనుచుఁ దా, నార్తిచేఁ గుంకుమంబలఁ దియలఁ ది
వెలయఁ బాన్పునఁ దార్చి విరులొత్తెనో యంచు, వగపు చేనురముపైఁ దిగిచి తిగిచి
తమిదీఱ భోగించి శ్రమ మయ్యెనో యంచు, వెఱపు చేపీననల్ విసరి విసరి
తే. సోయగముఁ గాంచి తిలకించి సొబగు మించి, మరులు గెరలించి కెరలించి మదిఁ గరంచి
యమరలు దీఱ లాలించి యామతించి, కలికి తొలికూటమి విభుండు తులకరించె. 50

సీ. తరసాఘన స్తన స్తబకాదయాశ్లేష, చలితబాలావక్త్ర జలరుహాంబు
పతికరవ్యతికర భ్రశ్యత్సునారూఢ, వనితానవానకుంతనపటంబు
రమణసంక్రమణసంభ్రమవివర్తితయోషి, దఖిలాంగసంగి భూషారవంబు
పురుషాధిగమసుఖస్ఫురితాశ్రులవలస, మ్ముగ్ధాముహుర్నేత్రముకుళనంబు
గీ. రభసవిలులితశయ్యోత్తరచ్ఛదంబు, పులకములుకితదర్పణోత్ఫుల్లగల్ల
ముల్లలత్కేశపాశమన్యోన్యరాగ, నిరతిశయ మయ్యె నవయువనిధువనంబు. 51

శా. ఆలోలాలక మాచలత్కుచభరం బాస్విన్నగల్లద్వయం
బాలీఢప్రియపాణిపల్లవనితంబాశ్లేష మామీలదు
న్నీలల్లోచన మాత్రపాభరదరస్మేరాననాంభోరుహం
బాలం బాభరణంబుగా నుపరతం బాలేమ సల్పెన్ ధృతిన్. 52

వ. ఇవ్విధంబున నాదంపతు లతులసంపదలం బొదలుచు నిద్రాపారవశ్యంబునం దమరు నవ
సరంబున, 53

ఉ. తోయజవైరి మాసెరవిమార్పు దెస న్నొన చేసెఁ జుక్కలుం
బాయలు దీసెఁ గైరవిణి సైకమునంగను మూసెఁ బద్మినీ
నాయిక కంపమువాసె రతినాథుఁడు వాలొరఁ జేసెఁ గొక్కెరో
కోయని కోడి కూసెఁ దలకోకిని గోకము డాసె నత్తఱిన్. 54

ఉ. పూవులతావులం బరిఁ బొందిక కందిక లియ్య శయ్యలం
దీవలనాఁ బెనంగియుంపు రహింప సతుల్ పతుల్ ధృతిన్
బావజకేళిఁ దేలి సెదఁ బట్టిన చెమ్మటలారఁ దోరమై
వీవఁ బొదంగఁ బంకముల వేఁకువ తేఁకువఁ గమ్మదెమ్మెరల్. 55

ఉ. పాటలసత్సహస్రకరశాఖలతో నినుఁ డుగ్రమూర్తియై
ఘోరతమమ్ములం బొరగఁ గోరిన మున్నడియై యనూరుఁడున్
వీరతరాజ సయ్యెరుల తేరుప మాన్చెఁ దలంచినన్ మహా
శూరులఁ జేరు భీరులను జూపుదు రుద్ధతి యుద్ధవీరులై. 56

వ. ఆసమయంబున. 57

ఉ. కాముల మేటి లోకములకన్నతమమ్ములమిత్తి యామినీ
భామతొలంగుబావ సెకవాఁకలగుండము చక్రవాకపు
న్నోముల మెట్టపంట పదినూఱులచేతుల జోదు పచ్చబా
బా మొనచూపు తేరిదొర భానుఁడు తూర్పునఁ దోఁచె నత్తఱిన్. 58

క. ఆలోననతా మేల్కని, బాలారత్నంబు కూర్మిపతి కౌఁగిటిలో
నాలీఁగ యగుటఁ గదలక, మేలమ్మున నుండె విభుఁడు మేల్కనుననుచున్. 59

వ. అదియంతరంబ మేల్కాంచిన పతిం గాంచి సప్రణయంబుగాఁ దచ్చరణంబుల కెరఁగి
తదనుజ్ఞాత యై. 60

శా. మీసంబాటిన శీవితోఁ గటివటద్వేణీలలామంబుతో
వాడుం దేఱిన పుష్పమాలికలతో వ్యత్యస్తహారాళితో
వ్రీడానమ్రముఖంబుతో శ్రమజలావిద్ధాంగరాగంబుతోఁ
గ్రీడాతల్పము డిగ్గి బాల సురతక్లేశావనమ్రాంగియై. 61

వ. ఆసమయంబున. 62

శా. తానుం బామపు డిగ్గి యగ్గలిక నద్ధాత్రీకళత్రుండు స
మ్మానానూనకటాక్షవీక్షణములన్ మన్నించుచున్ బ్రీతుఁడై
దానం గౌఁగిటిలోనికిం దిగిచి విశ్వాసంబుతో నిట్లనెన్
మానం బేటికి ముద్దుగుమ్మ! పెలవిమ్మా సమ్మతిన్ వీటికిన్. 63

తే. అనుచు నగమనోమ్మఖుం డైన యధిపు మోము, రాచనెరికన్ను తప్పక చూచి చూచి
ప్రాణనాయక! నిన్ను నెఁబాయఁ జాలఁ, దోడికొనిపొమ్ము నన్ను నీతోడ నెమ్మి. 64

మ. అనుచుం గుత్తుకదొట్రులేఁబలుకుతో నాకుంచితాంగంబుతోఁ
గనుదోయిన్నెలకొన్నబాష్పములతో గాటంపునిట్టూర్పుతో
జనితస్వేదకపోలపాలికలతో జవ్వాడుమధ్యంబుతో
వనితారత్నము వెన్నడిన్నడువ రేవన్ భూవిభుం డిట్లనున్. 65

క. కొమ్మా! యిచ్చోటనె నెల, కొమ్మా నెచ్చెలులఁగలసి కొమ్మా నెఱచే
కొమ్మాకులపతియనుమతిఁ, గొమ్మా నాసేమమరసి కొమ్మా పిదపన్. 66

ఆ. ఆజ్ఞమీఱినడచియయ్యయో! దీనికి, నన్నె పెట్టినట్లు వంచనమున
వచ్చెదేని గారవమ్మున నినుఁజూడఁ, గానకలుగుమానిమానసమున. 67

క. కోపించుం గ్రక్కున నా, క్షేపించున్ గానమౌనిచిత్తముమూర్తిన్
రూపించినగరమాదటఁ, బ్రాపింపుము హితులఁ బనుతుఁ బద్మదళాక్షీ! 68

వ. అని బహుప్రకారంబుల నొడంబఱిచి గాఢాలింగనంబాచరించి యక్కాంతాలలా
మంబు సప్రేమంబుగా వీడుకొలుపం బ్రీతుండై యక్రమంబున నయ్యాశ్రమంబు
వెలువడి బలువడిం బయనంబు సాటించి చతురచతురంగసేనాపరివృతుండై హస్తిపు
రంబుఁ బ్రవేశించి యథాపూర్వకంబుగా రాజ్యంబుఁ బాలించుచుండె నంత నిక్కడ
శకుంతలావధూటియు సవ్రీడంబుగా సఖులకుం బొడనూపి యథోచితవర్తనంబునం
బ్రవర్తిల్లుచు నాత్మగతంబున. 69

సీ. వచ్చెఁబో కణ్వసేవాకుతూహలమునఁ, బొదలచాటున రాజు పొంచ నేల?
పొంచెఁబో చిలుకనుబూబంతినటు వేయఁ, దప్పి యవ్విభుఁబొమ్ముఁ దవుల నేల!
తవిలెఁబో యదినిమిత్తముచేసి యొడయండు, భావజుష్టంబుగాఁ బలుక నేల?
పలికెఁబో తల్లిదండ్రులయాజ్ఞ గొనక నే, జగతీశ్వరుని కూర్మి సలుప నేల!
తే. చలిపితినిబో నృపాలుండు సంయమీంద్రు, నాజ్ఞఁ గొనినన్నుఁ దోడ్కొనకరుగ నేల?
తలఁచినతలం పెడైవంబుఁ దలఁచెనకట! యెట్లుగానున్నదో కొమీఁద నీశ్వరాజ్ఞ? 70

క. ఆమునికులసోమునితో, నేమనివివరింతు మఱియు నిదివివరింపన్
గామినిపరగామినికొఱ, గామినిజంబనుచుఁ గనలిగర్హించునొకో! 71

వ. అని యిత్తెఱంగున విచారడోలాయత్తం బగుచిత్తంబుతో నస్తత్రకాశినితత్తఱంబునం
దలయెత్తి తన యగ్రభాగంబున. 72

సీ. పరమార్థతత్త్వానుభవము వక్కాణించు, సమధికబ్రహ్మవర్చసమువాని
కైవల్యవాంఛానుకలనంబు వివరించు, వ్యాఘ్రాజినోత్తరీయంబువాని
వెలిచూడ్కి లోలక్ష్యమఁ లఁతి బాహిరముగా, మునుకొన్న శాంభవీముద్రవాని
వేదముల్ మూర్తీభవించుమేదలపించు, సముచితాధ్యయనఘోషంబువాని
తే. హుతహుతాశనతేజుఁడై యొప్పువాని, పరిచరణదక్షశిష్యసంభావమైనవాని
నాశ్రమాభిముఖంబుగా నరుగుదెంచు, తాపసశ్రేష్ఠుఁ బొడగాంచెఁ దన్వి యంత. 73

వ. ఇవ్విధంబున నంబోడగాంచి భయలజ్జాసంభ్రమంబులం దొట్రుపడుచు నభ్యుత్థానం బాచ 74
రించి.

సీ. ప్రసవదాత్రుజలముచేఁ దెమలు కాటుకజీర, కులుకుఁ జెక్కులజాలుకురులు గ్రమ్మ
మవ్వంపుమొలకచెమ్మటల నెన్నుదుటిపై, బొరలు పాపటము త్రెసరులు దాఁప
మురిపంబు గులుకుపల్లోనల వాతెరఁ జిందు, కెంపుముక్కఱ యనాయకిసరుపలుకఁ
గళుకైన నెలకూనగములఁ బేరురముపై, రమణీయచంద్రహారములు మనుప

తే. నిరుపవేగింపుఁ గన్కెంపుసవములంపు, మొలకసిగ్గున నగపడు మొగపుదిగువ
నొడలిబడలిక గరువంపు నడలు దాఁపఁ, దండ్రి కెదురేగి మ్రొక్కెను దలిరుఁబోణి. 75

క. మ్రొక్కిన గాదిలిపట్టిన్, మక్కువ దళుకొత్తఁ జూచి మానినమునన్
లొక్కమగు దివ్యదృష్టిం, గ్రక్కున భావించి తెలిసెఁ గత మున్నుఁడై. 76

వ. ఇవ్విధంబున స్వదివ్యజ్ఞానంబునం గూఁతుం దుష్యంతుండు గాంధర్వవివాహంబునం బరిగ్రహించుటయుఁ, గన్యామణికిం దన్మూలంబున గర్భప్రాప్తియుం గాఁగలసంపల్లాభంబునుం దెలిసి కృతకృత్యుండై కరుణార్ద్రకటాక్షవీక్షణంబులం దత్తరుణాంబ యయ్యుభయానభయానకరసంబు వాపి మధురాలాపంబుల నుపలాలించుచు నిట్లనియె.

శా. అల్లంపయ్యో మహామహుండయిన దుష్యంతుండు ధాత్రీతలం
బెల్లం దాలుచు చక్రవర్తినుతుఁడై యిప్పాటనీకుక్షిరా
జిల్లెన్ శైలరసానివై తివిజళీ! చిన్నారి పొన్నారి నా
తల్లీ! ధన్యతఁ గంటి నీవలన నా దౌహిత్రలాభంబునన్. 78

వ. అనుచు నాశీర్వచనపూర్వకంబుగా నక్కన్యామణిం దేర్చి సంబోధనం బాచరించి ప్రియంవదాదిసఖీలలామంబులం బిలిచి యివ్వరారోహ దౌహృదవతి యగుట నెద్దేని యువాంఛింపం దొరకొని మాధుర్యంబున వాక్రువ్వం జాలకుండుం గావున మనోరథం బరసి సమకూర్పునది యని యాదేశించి యథానుగుణంబుగా వర్తింపం గూఁతు నాజ్ఞాపించి తానును యథోచితవర్తనంబునం దవరుచుండె నయ్యవసరంబున. 79

తే. పౌరవాన్వయమున కాదికారణంబు, కణ్వదౌహిత్రలాభైకకల్పభూజ
మాలిజవదర్శనోత్సవమలశకుంత, లాయువతి దాల్చె దౌహృదలక్షణంబు. 80

సీ. కలలపోషణసుధాకలశముద్రలరీతి, నలినాక్షిచనుమొనల్ నలుపులయ్యె
మనువనాదర గాంచుమధ్యలోకము భాతి, వెలఁదుకమధ్యంబు విస్తరించె
గర్భార్భకుని యూర్పుగా శ్వాసతోఁ బడినట్లు, హ్రీమతీమణి యూర్పులినుమడించె
సత్యజపయునిర్వ్రదహితావళులమాడ్కి, లలితాంగివళులు శైలవములయ్యె

తే. జఠరపీఠాంతరాళకాసారసార, సంపదంసలహంసప్రచారచారు
తరతమభవానుభావంబు తనరులీల, నరయ నరయంగఁ జెలియానమలసమయ్యె. 81

తే. పంచభూతగుణంబులు పట్టుఁగొమ్మ, భూరిరసవర్గములకెల్లఁ బుట్టినిల్లు

ఆనిరసారసమాత్మజాఁ డరయఁదలఁచి, మన్మవాచవిగాంచె నమ్మధురవాణి. 82

సీ. శరభశార్దూలాదిసత్త్వంబులనుబట్టి, ధీరధోరణినిరోధింపఁగోరు
శైలంబుశైలంబులీలతోనిరుగేల, నిడితాళగతులనాయింపఁగోరు
నుద్భటప్రతిభటవ్యూహంబుపైఁగిట్టి, యస్త్రశస్త్రములనూటాడఁగోరు
నిద్ధారుణీచక్రమేకచక్రంబుగా, సింపుసొంపారఁబాలింపఁగోరు
తే. వాజపేయాధ్వరశతంబు వరుసఁజేసి, యీప్సితార్థంబు ద్విజకోటి కిడఁగఁగోరు
నార్యవార్యమనస్థైర్యశౌర్య, దుగ్భశార్భకనిర్భరగర్భయుక్తి. 83

వ. ఇట్లు సంవత్సరత్రితయంబు గడచనునవసరంబున. 84

క. ప్రాంచత్తుంగస్థగ్రహ, పంచకమై యుల్లసిల్లుపటులగ్నమునన్
గాంచనగాత్రి తనూభవుఁ, గాంచెన్ భరతున్ భుజోపగతలాభరతున్. 85

మ. వసుధాచక్రమవక్రమై విలసిలెన్ వార్ధుల్ చెలంగెన్ నదీ
విసరం బచ్ఛపయఃప్రవాహములఁ బర్వెన్ దారకానాథుఁ డు
ల్లసితుండై తనరారె దేవగణికాలాస్యంబు మీఱెన్ దెసల్
వెస రాణించె శకుంతలాతనయునావిర్భావకాలంబునన్. 86

వ. తదనంతరంబ యక్కుమారుండు తాతవలనం జాతకర్మాదిసంస్కారసంస్కృతుండై
పెరుగుచు. 87

సీ. ఆకాశకూలంకషాకాశవనవాటి, నుదయించుబాహులేయునివిధమున
క్షీరపారావారభూరివీచిమతల్లిఁ, గనుపట్టునవసుధాకరునికరణి
వాసవాశానధూవరగర్వపరణంబు, గడచిరాణించుభాస్కరునికరణి
నిగమాగమాచారనిర్మితాధ్వరవేదిఁ, దులకించువీతిహోత్రునివిధమున
గీ. గుహవెడలి మీఱుసింగంపుఁగొదమపగిది, గనిఁబొడమిపేర్చుబలమానికంబుమాడ్కి
వర్ణితాతిగఫలకవికీర్ణచూర్ణ, కుంతలుండై తనర్చెశాకుంతలుండు. 88

సీ. సరసార్భటీమేటిశరభసాళువకోటి, పరభయంకరధాటిఁబరిభవించుఁ
గుంచితోరుకపోణినొంచిదక్షిణపాణిఁ, బంచాననశ్రేణిఁగొంచెపఱుచు
వారణంబులఁగిట్టిపోరితొండముఁబట్టి, భూరుహమ్ములఁ గట్టికేరుచుండుఁ
జండవైఖరిమీఱి కొండలోయలఁదూఱి, గండకమ్ములఁజేరిబెండువఱుచు
గీ. రురుతరక్షుమృగాలశార్దూలకోల, ముఖముఖరదుష్టసత్త్వసమూహమూహ
మోహరింపఁగఁబెగవాఱిసాహసమున, డిందుపఱుచుశకుంతలానందనుండు. 89

వ. ఇవ్విధంబున నిసర్గబలానర్గళభుజార్గళుండై దుర్గంబులగుకాంతారమార్గంబులం గ్రుమ్మ
రుమహాసత్త్వంబులగు దుష్టసత్త్వంబులంబట్టి యక్రమంబున నాశ్రమతరులం గట్టిపట్టు
పఱుచుశకుంతలపట్టిం జూచి వాంచయము లాశ్చర్యచర్యుండగునీశౌర్యధుర్యుండు

సర్వదమనుండనునామంబునం బ్రఖ్యాతుండయ్యెడుమని దీవించినం గాంచి కణ్వమహా
ముని ప్రహృష్టాంతరంగుఁడయ్యె నిట్లుయౌవరాజ్యపట్టాభిషేకార్హుండగుకుమారుం
జూచి తనయోగక్షేమం బారయు నెడఁ బ్రమత్తుండై యున్ననృపసత్తముచిత్తంబు
నకు విచారడోలాయత్తంబగుచిత్తంబుతో నత్తమిల్లి వేగుతతిమేల్కాంచి ప్రియం
వదతో శకుంతల యిట్లనియె. 90

సీ. విరులపానుపుమీఁదఁ బొరలుచుండెడు వేళ, వరదుఁడై నాథుండువచ్చినట్లు
నాథుఁడు రాఁజూచి నగుచుదిగ్గనలేచి, యెదురేగిపదముల కెరఁగినట్లు
పాదపద్మములపైఁ బడిన మెల్లన నెత్తి, గ్రుచ్చికౌఁగిటఁ జేర్చుకొనినయట్లు
గ్రుచ్చికౌఁగిటఁ జేర్చుకొనిసంభ్రమించుచు, హాయలుగాఁ బాన్పుపై నునిచినట్లు
తే. హాయలుగాఁ బాన్పుమీఁదనన్నునిచినునిచి, మరులుగొలించిలాలించిమదిఁగరంచి
యతులగతులనురతులనునలరినట్లు, మేలుకలగంటినంతట మేలుకొంటి. 91

శా. లేమా! లేమరలేమగల్పకవిరాళిందూలిసోమాన్వయో
ద్దాముఁ గోమున నామికొంటినఁటవే తానై హితాలాపముల్
ప్రేమం గోమలకోమలాక్షరముగాఁ బెక్కాడిసోకింపన
క్కామింగామిని కామినీమనసిజుం గైకొంటి నాకౌఁగిటన్. 92

ఆ. ఉరులుమరులుకొల్పియూరించియూరించి, కానిపోనిబూటకములఁ దేమలి
కలసిమెలసితానుగానివానివిధాన, రాజరాజుమరల రాఁడు నేఁడు. 93

మ. తలిదండ్రుల్ దొలుదొల్తఁగూఁతునకు నుద్వాహంబుగావింపగాఁ
దలఁపుల్ పుట్టినవీర్యశౌర్యగుణవిద్యాసంపదాచారపు
ష్కలమూర్తిన్ వరుఁగూర్తురత్తఱిఁగుణన్ గాదయ్యెనాదైవమెం
డిలియెవ్వారలనొవ్వనాడుదువధూటీ! నిక్కమూహింపుమా. 94

క. పంపుదుహితులన్ననరా, వింపుమనసిచ్చుఁబలికివిభుఁడత్తఱిఁగూ
హింపకపొరినన్నుంగా, రింపందొరఁకొనియెశమనరీతిననీతిన్. 95

వ. అని యివ్విధంబునం గజ్జలఝుళఝుళంబు లగుబాష్పజలంబులుమచలికుచంబులంజాఱం
జారుముఖి ముఖంబు వాంచి విన్ననై వెచ్చనూర్చుచున్నంజూచి ప్రియంవదనయంబొన
వనూనయించి కొండొకయవసరంబునం గాశ్యపుల కక్కమలిమనోభావంబు విన్న
వించుటయు. 96

తే. కాంతునానన మెప్పుడు గాంతుననుచుఁ, గోరికలుగూరుగాదిలికూఁతుఁజూచి
యౌవరాజ్యపట్టాభిషేకార్హుఁడైన, భరతునిరతశయోత్సాహభరితుఁ జూచి. 97

వ. తదనంతరంబ యమ్మహాత్ముండు దనదేవియగుగౌతమిం జేరంబిలిచి గారవంబున శకుంత
లావధూటిం బిలువం బనిచి సన్నిధింగూర్చున్న తనయనుద్దేశించితనపత్నితో నిట్లనియె.

క. పెనిచితిమి పెద్దఁ జేసితి, మనుమాలుఁ శుభర్తగలిగె నాత్మజుఁ డొందవె
దనయామణిన త్తింటికిఁ, బనుపక యిట్లునుచు టేమి భావ్యము సాధ్వీ! 99

క. తనుపందగు వస్త్రములఁ, దనుపందగు భూషణములఁ దనుసరి గాఁదుం
బనుపందగు నత్తింటికి, ననుపందగుఁ దగుసహాయు మాత్మజ శోడన్. 100

వ. అనుచుం దన దేవి నొడంబఱిచి తత్తదనుకూలంబులగు వస్తుజాలంబులం దత్క్షణంబ
సంఘటించి యాశ్రమనివాసులగు భూసురులను సంతర్పణంబు గావించి మనుమనిం
గూఁతు నలంకరించుటకుం బ్రియంవదాదులం బనిచిన వార లక్కీరవాణిం జీనాంబరా
భరణమాల్యాంగరాగంబులం గైసేసి భరతుం గాంచనాభరణవిస్ఫురితుం గావించి
గౌతమియుం దారు నచ్చేడియం గణ్వులసన్నిధికిం దోడి తెచ్చిన నచ్చెలువ జనకుని పు
నం దనచరణంబులకుం బ్రణమిల్లి సన్నిధిని సవ్రీడంబుగా నిలిచి యున్నం జూచి
తద్వియోగవ్యథావిధురహృదయుండై యమ్మునివరుం డిట్లనియె. 101

చ. కనుఁగవ బాష్పపూరములు గ్రమ్మెడు గద్గదఖిన్నమైయెలుం
గను వినరాదు నా హృదయమాకులమయ్యెడు మేను వ్రాల్పడుం
బెనిచినవానికింతవగఁ బిమ్మటి గ్రమ్మెడు కన్నవారలుం
దనయ ననుబంపలేక పరితాపభరంబున నెట్లు సైఁతురో. 102

తే. అనుచు వెతనొందు జనకుని యాననంబుఁ, జూచి యడలూన భాషించె సుందరాంగి
బొంతి మెఱాఁజ పెట్టిన పావకంబు, వీవఁ జనఁ బైపయి విసరినట్లు. 103

సీ. బలిపుష్టముల బారి తొలఁగించి మనుచనీ, కోకిలార్భము తేఱుకొనినతీరు
పిన్నినాటను గోలెఁ బెనుపఁ జూలైనయీ, హరిణి బాలింతరాలైన మేలు
నోనాటములు దీసి మానుమందిడినయీ, నెమలి నోగంటి మానినవిధంబు
నేనాడు శాలూరమూనఁ బెంపైనయీ, చెంగల్వకొలను పూచిన తెఱంగు

తే. అయ్యా! మనశార్ఙ్గరవునిచేనైన చిత్ర, భానుచేనైన శృంగిచేనైనఁ గ్రోధి
చేనయినఁ జెప్పి పనుపుము చెప్పిపనుప, వేని వేయేల నీకు నాయాన సుమ్ము. 104

సీ. తోయంబు గామీనఁ దోయమెత్తక కాని, తోయంబుఁ ద్రావదీ తోయజాక్షి
చివురెత్తు వేడ్కమై చివురు గైసేయమీ, చివురంటఁ గోరదీ చివురుఁబోణి
కుసుమాపచితి నన్యకుసుమంబ కానిమీ, కుసుమంబుఁ గోయదీ కుసుమగాత్రి
ఫలదానములకై నఫలియించి యున్నమీ, ఫలమంటదీ మహోత్పలసుగంధి

తే. యట్లు మిముఁ బ్రోదిలాలించి యరయుచున్న, మన శకుంతల వనదుమమారుతోడ
నత్తవారింటికేగెడు నాదరమున, నాజ్ఞయీఁ దగు వనభూరుహంబులార! 105

వ. అనుచు వనతరునికరంబుఁ గనుంగొని శకుంతలతో నమ్మహాముని యిట్లనియె. 106

మ. కలికీ! యత్తిలు సీవు వోవు టెఱుఁగుం గాఁబోలు నిప్పాటని
క్కలరంభాతరువుల్ నుడింబడి వడింగంపించె జ్యోత్స్నలతల్

తలవాంచె న్నెఱిమాతజాతములు చింతం బల్లవశ్రేణినో
చ్చిలు నీహారము పేరన శ్రువులు గాల్చెం గంటివే కోమలీ ! 107

వ. అనుచు నిత్తెఱంగునం జనకుండునుం గుమారియు నొండొరుల నెడంబాయంజాలని నెనరునం దనరు సల్లాపంబులం గాలయాపనంబు సేయం జూచి శార్ఙ్గరవప్రముఖులగు శిష్యు లక్కాశ్యపులం గాంచి తత్త్వజ్ఞానసంపన్ను లగు మీదలి వ్విధంబున విపన్నభావంబు నొందిన నియ్యిందుముఖి డెందంబున మఱియునుం గుందుచున్న యది యదియునుం గాక ప్రయాణముహూర్తంబు సన్నిహితంబై యుండెం గావున ధైర్యం బవలంబించి యిక్కాంచనగాత్రికి హితం బుపదేశించి సత్వరంబుగాఁ బనుప నవధరించునది యని విన్నవించినం గొండొక సేపు వేఱ యమ్మునికులశ్రేష్ఠుండు వనితాజనమూర్ధన్య యగు నక్కన్య నీక్షించి యి ట్లనియె. 108

మ. గురుశుశ్రూషలు సేయుమీ సవతులం గూర్మి న్విలోకింపుమీ
పరివారమ్ములఁ బ్రోవుమీ సిరుల గర్వస్ఫూర్తిఁ గైకోకుమీ
పురుషుం దూఱకుమీ సతుల్ నడచు నేర్పుల్ నీకు సూచించితిన్
ధరణిన్ లోకము తల్లి చేకొనవె మాతల్లీ మదీయోక్తులన్. 109

వ. అని సముచితప్రకారంబునం గూఁతునకు హితోపదేశంబు చేసి మనుమనిం గ్రుచ్చి కౌఁగిటఁ జేర్చి మూర్ధాఘ్రాణం బాచరించి యథోచితంబుగా వీడుకొలిపి శార్ఙ్గరవప్రముఖుల సహాయంబుగాఁ బనిచి తానునుం గౌతమియునుం గొండొకద వ్వనిపి ప్రఫుల్లహల్లకకల్హారసముల్లసితసౌరభసమీరవిహారం బగు నొక్కకాసారతీరంబున నిలిచినం గాంచి శకుంతలయును భరతుండునుం బునఃపునఃప్రణామంబు లాచరించి సంప్రీతు లగు జననీజనకులచేతం గ్రమ్మఱ ననుజ్ఞాతులై కతిపయప్రయాణంబులం జని చని గగనకూలంకషాభరణంబు లగు ప్రతప్తకార్తస్వరభాస్వరవరణంబులను, కనత్కనకఖచితకాశ్మీరహీరరశ్మిచ్ఛటాసనాథంబు లగు సౌధంబులను, విద్రుమలతావితానమానితజాలకంబు లగు గోపురాట్టాలకంబులను, మదకలస్తంబేరమగమనాగమనదుర్గంబు లగు రాజమార్గంబులను, నానావిధభవ్యద్రవ్యసన్నివేశంబు లగు విపణిదేశంబులను, నయనాభిరామంబై యున్న యక్కరినగరంబుఁ బ్రవేశించి యరుగుచున్న యక్కాంచనగాత్రిం గాంచి యద్భుతరసావేశంబున నప్పురపురంధ్రీనికరంబు తమలోన. 110

సీ. నెలనాఁటి లేఁటిపిల్లలకుఁ జూడ్కు లుదిద్దు, కలికి బిత్తరపుఁ గన్నుల బెడంగు
ననలెత్తు పవడంబునకుఁ గెంపు రహి నింపు, తెఱవ మవ్వంపు వాతెఱ తెఱంగు
నిద్దంపుటద్దంపు నివురు దీర్పఁగ నేర్చు, కులుకుమిటారి చెక్కుల మెఱుంగు
నిసువు రేఁకుని మేనికిఁ గళల్ దులకించు, లలనాలలామ ఫాలమ్ము సొబగు

తే. పసిఁడికినివన్నియలువెట్టుభామమేను, చదలునకుసత్పథంబూనుచానకాను
శ్రీకినవకంబునాటించుచెలియపీను, లహహ జగదేకమోహనం బతివసొబగు. 111

వ. వెండియు. 112

సీ. నెఱనీటుగలవాఁడు నిద్దంపుటద్దంపు, డంబూనుగల్లద్వయంబువాఁడు
మూడఁజక్కనివాఁడు సురరాజకరిరాజ, కరిరాజదురుదోర్యుగంబువాఁడు
కలికిచూపులవాఁడు చెలునంపుబలుకెంపు, లలినింపునధరపల్లవమువాఁడు
మొలకనవ్వులవాఁడు మురిపెంపుసిరిపెంపు, మురివింపఁ గులుకునెమ్మొగమువాఁడు

తే. హొయలుగలవాఁడువెడలుపుటురమువాఁడు, సమధిగతచక్రవర్తిచిహ్నములవాఁడు
హవణిమారటదుష్యంతుఁడనఁగఁజాలు, బాలుఁడీబాలికామణిబాలుఁడెట్లో. 113

శా. ఈలీలావతిదేవిగాఁగొనుజనుండేధన్యమూర్ధన్యుఁడో
రోలంబాలక బాలసుండుమునిపుత్రుల్ వెంటరానొంటిరా
వైళంబేమొకొతల్లియుంజనకుఁ డివ్వామాక్షికెవ్వారలో
వాలాయంబుగవచ్చుచున్నయదియవ్వాల్గంటినింగంటిరే. 114

మ. అనుచుంబౌరులుబారులైనిలిచియయ్యబ్జాక్షినీక్షింపన
వ్వనితారత్నముగాంచెఁగాంచనమణిద్వారస్ఫురద్గోపుర
స్తనదాభీలగభీరభేరిపటహధ్వానప్రతిధ్వానద
ద్ఘనినాదంబగురాజసౌధమువియద్విస్తారసంరోధమున్. 115

వ. ఇవ్విధంబున శకుంతలరాజమందిరద్వారంబు సొచ్చి యచ్చో విచిత్రరత్నప్రభా
రమ్యంబు లగుహర్మ్యంబులం గనుంగొనుచుఁ గక్ష్యాంతరంబులుగడచి యొక్కయెడ
విరచితకాంచనపాంచాలికాసంచయోదంచితంబులును, బ్రకటముకురనికురుంబవిడం
బితప్రతిబింబశోభాభిరామంబులును, గనత్కనకఖచితమణిప్రభాపటలజటిలంబులు
నగువిచిత్రభిత్తిఫలకంబులవలనను సుసంభృతశాతకుంభస్తంభసంభావితవితానంబులవల
నను నత్యంతరమణీయంబు నతివిశాలంబును నగుసభాభవనంబునందు వేదవేదాంగ
విత్తము లగుభూసురోత్తములును, దర్కమీమాంసాదిశాస్త్రప్రసంగధోరణీపరిణత
ప్రశంసు లగువిద్వాంసులును, గావ్యనాటకాలంకారనైపుణీనిస్తంద్రు లగుకవీంద్రు
లును, భాగ్యోదయనిశాంతు లగుసామంతులును, నిజభుజార్గళానర్గళశైఖరీసముద్భటు
లగువీరభటులును, మొదలగునుచితపరివారంబు పరివేష్టింపం గనకకంకణకింకిణీఝణ
త్కృతియాసంకులంబుగాఁ బంకజముఖు లిరుగెలంకుల వింజామరమ్ములు వీవ సమున్నత
రత్నసింహాసనమ్మునాసీనుండై యున్నయ్యనరేంద్రునిం జూచి భయలజ్జాకలంకితస్వాం
తయై యాత్మగతంబున. 116

ఉ. ఈమహనీయమూర్తిసభకేగతిఁ జేరఁగవచ్చుఁ జేరి నే
నేమనిపల్కుదానజనులెల్లనునవ్వఁగఁ బూర్వవృత్తమి

ధీమణితో వచించుటకు దీమసమెయ్యదియెట్టులైననా
హా! మదిగట్టునాపడఁతులందొకదానిఁగనన్ దలంపరే. 117

ఉ. ఇత్తఱిమానియేకతమయే విభుఁ జూడఁదలంతు నేనిన
త్యుత్తమరత్నశోభితసమున్నతసౌధములన్వసించుమ
ద్వృత్తమెఱుంగఁజేయుటకు జేరి నెఱుంగ నిఁకేమిసేయుదున్
క్రొత్తలఁజేరనిత్తురె సరోజముఖుల్ గలరెండఱేనియున్. 118

క. తనలోనని త్తెఱంగున, వనితపితర్కించియిపుడవసుధాధిపునె
మ్మనమునఁగలతెఱఁగెఱిఁగెద, ననిక్రమ్మఱ నాత్మనిశ్చయముదలఁకొత్తన్. 119

తే. మృదులపదలీలమదహంసిగదలిపోవు, పొడవుదళుకొత్తమెల్లననడుగులిడుచుఁ
జనవిభునిచెంతమణిమయస్తంభమొకటి, తనకుఁజాటుగానిల్చెఁ దలిరుఁబోణి. 120

వ. అయ్యవసరంబున. 121

సీ. కనుదోయిగాదిది క్రమ్ముతుమ్మెదగఱుల్, దొరలకుండినతమ్మివిరులుగాని
మేనుగాదిదిమధుశ్రీనూనఁగోయిల, దగరఁగాననిమ్రానిచిగురుగాని
మోముగాదిదికళాధామమైయేనాఁడుఁ, బామెఱుంగనిచందమామగాని
కెమ్మోవిగాదిదిపమ్మినరాచిల్క, పిండుగాననిదొండపండుగాని

తే. చెక్కులివిగావునిద్దంపుఁజికిలినొప్పి, తద్దయు నెసంగుమించుటద్దములుగాని
దివ్యమోహినియిటకు నేతేరనోపు, ననుచునీక్షించెనచటిసభ్యవ్రజంబు. 122

క. అపుడొకపరిక్రేఁగంటన్, నృపమణితనుఁజూచిచూడనివిధంబునఁదా
విపరీతస్థితినుండినఁ, జపలేక్షణడెందమందుసందియమందెన్. 123

వ. మఱియు నాత్మగతంబున. 124

తే. అకటకట! చూచిచూడనియట్లుసేత, చేయుచున్నాఁడెఱుంగకయోయెఱింగి
యోయెఱుంగనటంచులోనొదవుశంక, రాజబింబాస్యయమ్మహారాజుఁజూచి. 125

మ. జగతీవల్లభ! నన్నెఱుంగవె? గజాశ్వస్యందనశ్రేణితో
మృగయాసంగతి నేగుదెంచిపృతనోర్మివ్రాతముండించియొం
టిగఁగణ్వాశ్రమభూమిఁజొచ్చితమిఁజూడ్కిం జేరిగాంధర్వమిం
పుగవర్ణించుచునన్వరింపవె? నభోభూదేవతల్ సాక్షిగన్. 126

మ. అపుడేకా విలసత్కటాక్షలలితాస్యశ్రీవిలాసంబుతోఁ
గృపమీఱన్ననుఁజూచివేగఁదగువారింబంతునీవస్మదీ
యపురీరత్నవిచిత్రహర్మ్యములనుద్యల్లీలఁగ్రీడింపర
మ్ముపయోజాక్షి! మదగ్రపత్నివనిసమ్మోదంబునంబల్కవే? 127

క. నేఁటికి నెవ్వరిఁబనుపక, నాఁటివచోరచనమనసు నాటకనన్నా
చ్చోట నెనిలిపితివిసుయశా, పాటవమున నెసఁగుభూమిపతికిదితగునే. 128

క. ఆపలుకులుదుష్యంత, క్ష్మాపాలుఁడువినిహసించిజలజదళాక్షీ !
నీపాడయెఱుఁగనమరిమరి, వాపోవకపొమ్మమున్నువచ్చినత్రోవన్. 129
వ. ఇవ్విధంబున. 130
క. బాలుఁడుతనబాలుండని, బాలామణితనదుధర్మపత్నియనిమహీ
పాలుండెఱిఁగియునెఱుఁగని, వైళంబునఁబలికెలోకవాదచలితుఁడై. 131
వ. ఇవ్విధంబున నారాజముఖి యమ్మహారాజుపలుకుననాదరవచనంబులకు నుల్లంబుజల్లన వెల్లనై వెచ్చనూర్చుచు మున్నీరై తొరంగుకన్నీరుపయ్యెదచెఱంగున నొత్తుచుఁ గటాక్షవీక్షణంబున నారాజునుపలక్షించి మహారాజా! నీవేలయెఱుంగవెఱింగియు నేన కాని యన్యులెఱుంగరని తప్పంద్రోచెదవు ధార్మికులగుమహాపురుషులకు నిట్టిదుర్వృత్తంబు యుక్తంబగునె? పురుషుండు నడచునాచారంబులకు వేదంబులును ధర్మంబును సంధ్యయు నంతరాత్మయు యముండును జంద్రసూర్యులును నహోరాత్రంబులును సాక్షులై యుండుటంజేసి నిచ్చలు తన్ను ముచ్చిలసమర్థుండెట్లగు ? నీచేసినతొంటి సమయంబు తప్పి నాయెడ నవజ్ఞసేయఁదగునె? ప్రజావతియుం గుణవతియును సువ్రతయునగుకులసతి నవమానించుట మహాపాతకంబు. అదియునుంగాక ధర్మార్థకామంబుల కుపకరణంబనియును, జారిత్రపరిశీలనంబునకాచార్యకంబనియును, నన్వయస్థితికిమూలంబనియును, సంసారంబునకుఁ గారణంబనియును, హృదయతోషణంబునకుఁ బోషకంబనియును దద్దయుంబెద్దలు భార్యాపరిగ్రహంబుఁ బెద్దచేసెదరట్లగుట నాయెడల ననుగ్రహంబు సేయుట మీకు సర్వార్థసాధకంబు. 132
క. నీపాపండీపాపం, డీపాపనిమ్రోలనద్దమిడికనుఁగొనుమీ
దీపంబునదీపంబభి, రూపంబగునట్లుసదృశరూపుఁడునీకున్. 133
శా. పారుష్యంబులుపల్కనేలనృపతీ? పన్నీరకర్పూరక
ర్పూరస్ఫారపటీరసౌరభపయఃపూరంబుచంద్రాతపం
బారామానిలసేవనంబుమును మీ రత్యంతముంగాంతురా
హారాళంబుగఁబుత్రగాత్రమిళనంబెట్లుండునో చూడుఁడా. 134
చ. అనఘుఁడువాజపేయశతవర్ధిఘటించుమహామహుండుపా
వనచరితుండుశౌర్యనిధివంశకరుండగునీతనూభవుం
డనియశరీరిబాలునుదయంబుతఱిన్వచించెఁగూర్మిఁగ
న్గానుమవనీశ! సర్వదమనుండనిపల్కిరివీనిఖేచరుల్. 135
క. పట్టపుదేవింగాఁజే, పట్టుదునిముఁదనయురాజ్యభారవహుంగాఁ
బట్టముగట్టుదుననివనిఁ, బట్టుపఱుచునాఁటిసత్యపథమొడలకుమీ. 136
సీ. విమలంబులైనకూపములునూఱిటికంటెఁ, బరికింపనొకనడబావిమేలు
హావణిచేనడబావులరయనూఱిటికంటె, గణుతింపనొక్కసత్క్రితువుమేలు

ఘనతమైనట్టియాగములునూఱిటికంటె, సుగుణాఢ్యుఁడగునొక్కసుతుఁడు మేలు
సుగుణాఢ్యులగునట్టిసుతులునూఱ్వురకంటె, సరినొక్కసత్యభాషణము మేలు

తే. నానృతాత్పాతకంపరమనుచువినుచు, వేదవాదులవచనంబువినవొ మున్ను
వినియుమఱచితివో కాక వేషబమున, నేఁచఁదలఁచితివో ధారుణీశ! నన్ను. 137

ఆ. సత్యమశ్వమేధశతముఁ ద్రాసునఁ బెట్టి, తూన్పముల్లునూపెఁదులనుసత్య
మట్టిసత్యమునను నఖిలవేదంబులు, సకలధర్మములును సాటిరావు. 138

క. కావునసత్యముగటిగా, భావింపుముయౌవరాజ్యపట్టస్ఫుటల
క్ష్మీవిలసితుఁగావింపుము, గావింపఁగధర్మపత్నిగాననుఁగనుమీ. 139

క. మేనకకుంగౌశికునకు, నేనుదయించితినిగణ్వునింటఁ బెరిగితిన్
మానవనాయక యన్నృతవి, ధానంబుఘటింపనంతధర్మేతర నే. 140

వ. అని బహుప్రకారంబులం బ్రార్థించునమ్మంజుభాషిణిసంభాషణంబులుసత్యంబులనితోఁ
చియునపురావిదులగుటసభాసదులెల్లయుండఁదోఁచకమిన్నకుండిరమ్మానవపతి యమ్మానవతి
సంప్రార్థనంబుఁ బెడచెవులంబెట్టి వెండియు నిట్లనియె. 141

క. ఎక్కడిసుతుఁడెక్కడిసీ, వెక్కటి నేనన్నతవాదమేటికిఁగలికీ
చక్కఁదనంబునమత్సము, నొక్కనినెదురొడ్డిపలుకుటుచితమెనీకున్. 142

వ. అనిన నద్దేవి నిట్టూర్పునిగిడించుచుం గొండొకదడవూరకుండి క్రోధారుణంబులగుకటా
క్షంబుల నమ్మహీపతినెమ్మోముఁజూచుచుఅంజామచు గాంధర్వవివాహంబునంబరిగ్రహిం
చునప్పటిపలుకు లుగ్గడించి కపటధార్మిక యప్పుడప్పాటనొప్పంజెప్పియిప్పుడిప్పగిదిఁ
దప్పంద్రోచిననానోఁచిననోముసఫలంబుగాఁగలదే నీయడిగినసాక్షులుసాక్షాత్కరింప
కుండుదురేయని యెలుంగురాల్పడంబలికి యక్కలికికనుఁగొలంకులంజారుబాష్పజల
పూరంబుఁ గరతలంబులనొత్తికొనుచున్నపసన్నిధానంబుననిలువనుమరలిపోవనుందోఁపక
యాత్మగతంబునఁ గొండొకవితర్కించి లోకసాక్షియగుపుండరీకాక్షుండు దక్కం
నక్కొఱలిక్కొఱఁతఁ దీర్పంజాలరని తలంచి శ్రీహరినుద్దేశించి యిట్లని వినుతించె.

శా. శ్రీభూనీళలతోఁబరాత్పరతరాజిల్లంజతుర్వ్యూహియై
శోభిల్లన్విభవావతారములమెచ్చుల్గూర్పసర్వాంతరం
గాభోగంబువహింపఁబూజనలనుద్యన్మూర్తివర్తింపనీ
సౌభాగ్యంబుముక్తైకభోగ్యతమమౌసత్యంబునారాయణా. 144

క. కరిణీనాథునిఁగాచిన, కరుణావరుణాలయుఁడవుగావునయుష్మ
చ్చరణారుణాంబురుహముల, శరణమువేఁడితినిసర్వసాక్షివధీశా. 145

మ. పుట్టంబుట్టఁగఁదల్లిదండ్రులడవిన్బోఁద్రోచిరీవైఖరిన్
బొట్టంగట్టినప్రాణనాయకుఁడుపోపొమ్మంచునోనాఁడెడిన్

గట్టా కోయిలపిల్లచందమునబల్గాసి న్వెఱంగొంటిన
న్నిట్టట్టుం గినురింపఁ జూచెద వోకుయ్యాలింపవే శ్రీహరీ. 146

సీ. పురుడుదీఱకమున్న పూపప్రాయపు దానిఁ, గానలోఁ ద్రోచిరి కన్నవారు
కోరికూడిన భర్తఁ జేరుమింతనటంచు, గొడఁగి పంచిరి పెంచుకొన్నవారు
నీ వేడ నే నేడఁ ద్రోనవట్టుమటంచు, మన్నింపరై రేలుకొన్నవారు
పాపపుణ్యము లేటు పలిచి చెప్పఁగలేక, మిన్నకుండిరి చుట్టమున్నవారు

తే. సాక్షిగా మిమ్ము రూపించి జనవిభుండు, నట్టడవిలోన నన్నట్టు పట్టు పలిచి
వెడలిపొమ్మనుచున్నాఁడు వేడబమున, నశరణశరణ్య యాలింపుమాఁ డుకుయుఁలు. 147

వ. అని యివ్విధంబునం బ్రార్థించు నమ్మించుఁబోడి యలమటఁ దీర్పం దలంచి. 148

మ. ఫలదుండై తగు పార్వతీరమణుఁడుఁ భాషావధూనాథుఁడుఁ
బలభిద్వహ్నిముఖాఖిలామరవరుల్ పార్శ్వంబులం జుట్టిరా
లలదుత్తుంగపతంగరాజరథుఁడై లక్ష్మీసమేతంబుగా
జలజాక్షుండు శకుంతలావరదుఁడై సాక్షాత్కరించెన్ రహిన్. 149

వ. ఇత్తెఱంగున నమ్మత్తకాశినిసత్యంబునకుం బాతివ్రత్యంబునకు మెచ్చి యచ్చెరుపాటున వియచ్చరులు పొగడుకలకలం బాలించుచు నీశుండును వాగీశుండును లోనుగాఁగ దివ్యపురుషులు సాంగసాయుధసపరివారంబుగా నలుగెలంకులం బలసి నిలువ శ్రీభూనీళాసమేతంబుగా గరుడవాహనారూఢుండై కిరీటకటకగ్రైవేయకేయూరకాంచీముఖభూషణస్థగితమణికిరణప్రభాజాలంబు నలుగడలం గడలుకొన నద్దేవదేవుండు సాక్షాత్కరించినం గాంచి సామంతమంత్రిపురోహితప్రముఖపరివారసహితంబుగా దిగ్గన లేచి దండప్రణామంబు లాచరించి ముకుళితకరకమలుండై యెద్దియుం బలుక నేరక మిన్నకున్నం గని యాపన్నశరణ్యుం డగు నప్పన్నగశయానుండు నరనాథుని ముఖంబునఁ గరుణాతరంగితంబులగు నిజకటాక్షవీక్షణంబు లొలయ మృదుమధురగంభీరస్వనంబునఁ ని ట్లనియె. 150

శా. సత్సంతానఫలామరద్రుమము సంసారక్రియామూలమా
పత్సంపత్సదృశావలంబనము సౌభాగ్యాలవాలమ్ముని
త్యోత్సాహంబులపట్టుఁ గొమ్ము సుకృతోద్యోగానుసంధానమో
వత్సా యిట్టిపతివ్రతాతిలకము న్వంచించెదే బేలవై. 151

ఆ. నీమనోరథంబు నెఱవేర్చి పిదపనీ, నేమమరయఁ గోరికోమలాంగి
బాలుతోడ నిన్నుఁ బ్రాపింపనచ్చిన, నవగణింపఁ దగునె యవనినాథ. 152

సీ. అభినవస్వర్గక్రియారంభమున నుగ్ర, దీక్షఁ గావించు గాధిజుఁడు తండ్రి
లోకోపకారార్థమా కౌశికుని తపస్స్థితిమాన్పు మేనకాదేవి తల్లి

భూతలమ్మున నూర్ధ్వరేతుఁడై తగు కాశ్యపుఁ డభయత్రాతయుఁ బోషకుండు
చిత్రవిచిత్రసృష్టికళాధురీణుఁడై, తగుకశ్యపబ్రహ్మతండ్రితండ్రి
తే. యనుచు గాఁ జూడఁగూడదీయతివయతివ, రాశ్రమంబున నీశ్రమం బపనయింపఁ
కలిగె నీచక్రవర్తిలక్షణముఁ దాల్చు, బాలుఁ డష్టాదశద్వీపపాలకుండు. 153
వ. అనుచు దుష్యంతమహీకాంతునకు నాజ్ఞాపించి యానందకందళితహృదయారవింద
యై యున్న శకుంతల ననునయించుచు నద్దేవదేవుం డిట్లని యానతిచ్చె. 154
తే. మానినీలమహీపాలమౌళియుత్త, గణితవృత్తరవంతసద్గుణనిశాంత
పరఁగ దుష్యంతభూభర్తభర్తనీకు, భయమెడలుమమ్మ నీకేమిభాగ్యవతివి. 155
వ. అనియిట్లు సజలజలధరగంభీరమధురఘోషంబుతో సంతోషింపఁ జేయునత్తోయ
జాక్షు నుపలక్షించి సవినయంబుగా దుష్యంతుం డిట్లని వినుతించె. 156

దండకము. శ్రీమద్రమావిద్రుమోష్ఠీసమారూఢవక్షా శమారూపితాక్షా సమీచీనవీక్షానిమీల
ద్విపక్షా నమత్త్రాణదక్షా పయోజాతజాతాండతండోదయస్థేమభంగాదిలీలావిచిత్రా
నిరాలంబచిత్రా మరున్నీలగాత్రా సరోజాతనేత్రా ధరిత్రీకళత్రా హితానందమూలా
శతానందఖేలా సహస్రారహస్తా బహుస్ఫారశస్త్రాయదండంబులండంబులండంబులన్
వస్తుకాండంబు యద్వ్యద్ధశాంశోత్తరావారముల్ యద్గుణంబుల్ ప్రధానంబునం
బూరుషుండున్ ద్రిపాద్భూతియున్ యత్పరబ్రహ్మమున్ యుష్మదంశాంశలేశప్రతి
ష్ఠాగరిష్ఠంబులందున్ త్రయీతత్త్వవాదుల్ ప్రబోధింతు రీశా పృథివ్యాదులం గార్య
ముల్ కారణస్థానమున్ జేరసంహారకేలీకళాశాలివై హాళిభూతప్రపంచంబులోఁ గొంచు
నవ్యాకృతిన్ శుద్ధసత్త్వావృతిం గూడి క్రీడింతువున్ ద్రస్తరిన్ విస్తరింపన్ యదృచ్ఛా
నియుక్తిందదచ్ఛాభలజ్ఞానశక్తిత్రయిన్ జూట్కొలన్నింపఁ బెంపై యసన్నామరూప
ప్రసక్తిన్ మహత్తై యహంకారమై పంచతన్మాత్రవై పంచభూతంబులై దేవతిర్యఙ్మను
ష్యాదికవ్యక్తులై వస్తులన్ జాలసన్నం గృపం జీవులన్ దావులం జేర్చి పాలార్చియుం
దుం బరేశుండవై ప్రోచుచున్ వ్యూహభేదంబులం గాంచుచున్ దివ్యలీలావతారంబులం
దీర్చుచుం బ్రాఁతిమైనంతరాత్మస్వరూపంబునం జేర్చుచుం బొంగి శ్రీరంగకాంచీజగన్నాథ
శేషాచలాది ప్రతిష్ఠానిదేశంబు లౌదివ్యదేశంబులన్ భక్తవారంబులన్ సంతతా
నందపూరంబులం దేల్చుధీరుండ వీవేకదా ఘోరమానీరథింజోరనైతూఁటి వేదాపహా
రిన్ విదారింపవా, పేర్మిమైఁ గూర్మమై కూర్మిమై యొప్పులన్ మెప్పులన్ గుప్పఁ గాసుం
దరామందరాగంబునన్ మందరాగంబుఁ బెన్ గోపునన్ మూపునం దాల్పవా, క్రీడమై
క్రోడరూపంబునం బ్రోడవై యాహిరణ్యాక్షుపై నో హరిన్ సాహరిన్ దూఱుచున్ దా
రుచున్ బోరుచున్ జీరిచెండాడవా, భైరవం బౌనృకంఠీరవంబై భుజాగౌరవంబున్
నిజోగ్రారవంబుం దివంబెల్ల ఘూర్ణిల్లఁ జేయన్ బయోజాతభూజాతభూరిప్రథాఖర్వ
గర్వోదయా జేయుఁడై తే యుముంగోరులం జేరుదమ్మున్ వడిన్ జీరి గారించి ప్రహ్లాదు

సాహ్లాదుఁ గావింపవా! గుజ్జవై వెజ్జవై హజ్జనిమ్ముజ్జగంబుజ్జగింపన్ బలిన్ వేఁడవా! జానుద
ఘ్న్యుండవై ఘోరధారాసముద్యత్కుఠారంబుచేఁ బూనియుయ్యేడుమాఱుల్ మహాక్రో
ధులన్ ధారుణీనాథులంగూల్చుచున్ సాధులన్ వైభవామోదులంజేయవా! రామరూపం
బునన్ భీమకోపంబునన్ లోకవిద్రావణున్ రావణున్ ధాటిచేఁ గీటణంగింతువంచున్,
మహింగామపాలుండవై శ్యామచేలుండవై సామలోలుండవై భీమశీలుండవై శత్రుహా
లాహలంబున్ హలింబూని ఘోరంబ్రలంబాదులన్ మేదినింగూల్తువంచున్, సురత్వ
న్మఖప్రార్థనాబద్ధరోషంబునన్ బుద్ధవేషంబునన్ దానవస్త్రీనవామోదసంధాయివై దేవతా
జీవితంబుల్ ధృతింగాతువంచున్, కలింగల్కిభావంబునన్ బల్ రవాల్గుజ్జుప్రస్నేటిరాహు
త్తవైహత్తిదుర్వృత్తులౌమత్తులన్ గుత్తుకల్గత్తినువ్వెత్తుగన్ గోసిబాహాలసద్ధోరణీ ధా
రుణిన్ బ్రోతువంచున్, బురాణంబులున్ శాస్త్రముల్ వేదముల్ వేదశీర్షంబులున్ బ
లుక్కనంచున్ మహాయోగివర్యుల్ రుచింపన్ వచింపన్ వినంగాంతునబ్జోదరా సంవిదే
కాంతమై యాద్యమై హృద్యమై భవ్యమై దివ్యమై యాగమాగమ్యమై సౌమ్యమై నిర్మ
లంబై నిరాకారమై సారమై శుద్ధమై బుద్ధమై నిష్కలంబై జయంబై నిజంబౌ భవద్దివ్య
తేజం బిళాపింగళామధ్యవీథిన్నిరోధించి భావించి సేవింతుధీరుల్ గదా నిత్యసూరుల్
సదానంద గోవింద మావిందవై యిందిరాదేవితో నందిరాశీవితో నింపురా నెప్పుడుర్వింది
రంబైకదున్ సుందరంబయ్యె మద్గోత్రమున్ బాత్రమయ్యెన్ మదాచారమున్ సం
తతోద్గారమయ్యెన్ కృతార్థుండనైతిన్ త్రయీతత్త్వపారాయణా యాదినారాయ
ణా దేవతుభ్యన్నమస్తే నమస్తే నమః. 157

వ. అని యనేకప్రకారంబుల వినుతించి వెండియు నిట్లనియె. 158

శా. దేవా కాశ్యపు నాశ్రమంబునకు నర్థింబోవనీ లేమతో
దైవంబున్ బెరరేఁపఁగానొదవె గాంధర్వక్రమోద్వాహమి
భావంబన్యు లెఱుంగమిన్ వెఱచితిన్ బాలామణిన్ గైకొనన్
నావృత్తాంతము నే నెఱుంగనఁట వే నాళీకపత్త్రేక్షణా. 159

ఉ. ఏనిక తేనికట్లభయమిచ్చితిరిచ్చలు నిచ్చలున్ బర
ధ్యానపరాయణుండనక తావకపాదపయోజయుగ్మమి
మ్మానినిసాక్షిగా నొడివి మత్సహచారిణియయ్యెనయ్యెడన్
దీనశరణ్య మీర లరుదెంచుట చిత్రమె తత్రసాక్షివై. 160

క. మెచ్చితిరాత్మన్ సాక్షికి, వచ్చితిరిందుల జనాపవాదము దీఱన్
దెచ్చితిరి మాకువిశ్రుతి, నిచ్చితిరభయప్రదానమిమ్మానినికిన్. 161

వ. ఇత్తెఱంగున హరినుద్దేశించి పలుకుచు సగౌరవంబుగా శకుంతలం గలిపికొని శ్రీభూ
నీళాసహితుం డగునద్దేవదేవునకుఁ బ్రదక్షిణనమస్కారంబు లాచరించి. 162

ఉ. దండముపార్వతీపతికి దండము వాగ్రమణీవినోదికిన్
దండము వాసవాగ్నియమ దానవముఖ్యదిగీశరాజికిన్
దండము నారదాదులకు దండము చారణసిద్ధకోటికిన్
దండమటంచు దేవియును దానును మ్రొక్కెను దేవతాళికిన్. 163

వ. ఇవ్విధంబున నవ్వధూవరులు హరిహరవిరించిబృందారకమునిబృందారకబృందంబులకుం గ్రమంబున వందనంబులాచరించి సవిషయంబుగా భరతుని మ్రొక్కంబనిచిన నక్కుమారుండును విష్ణుదేవునకుం బ్రణమిల్లి పశుపతికిం బ్రణిపాతంబుగావించి చతురాననునకు దండప్రణామంబాచరించి యింద్రాది దిక్పాలురకుం జోహారుగావించి నారదాది మహామునులకు నమస్కరించిన నద్దేవదేవుం డక్కుమారకంఠీరవు గాంభీర్యధైర్యౌదార్యాదివిశేషంబులకు మెచ్చి శకుంతలాదుష్యంతులం గాంచి యితండు వాజపేయాధ్వరశతంబుఁ గావించి యష్టాదశద్వీపంబులం దనశాసనంబు నిరర్గళంబుగా వర్తిలం జేయుచు నంశకర్తయై కీర్తిపౌరుషంబులు సంపాదింపంగలవాఁడని యాదేశించి కరుణాతరంగితకటాక్షవీక్షణంబులం గృతార్థులం గావించి యంత నయ్యనంతుండు సపరివారంబుగా నంతర్ధానంబు చేసె నయ్యవసరంబున. 164

క. ఆడిరి రంభాదులురహిఁ, బాడిరి గానంబనూన ఫణితిన్ ఖచరుల్
వీడిరి ఖేదము పౌరులు, కూడిరి దుష్యంతుఁడును శకుంతలయుం ధృతిన్. 165

వ. ఇవ్విధంబున దుష్యంతుండును శకుంతలాసమేతుండై కుమారునకు యౌవరాజ్యపట్టాభిషేకోత్సవంబు నిర్వర్తించి బ్రాహ్మణులకు నానావిధమహార్హవస్తుప్రదానంబులం దనిపి మహోన్నతవిభవంబున శకుంతలయుం దానును యథేష్టభోగంబులఁ దనరుచు రాజ్యంబు పాలించుచుండె నని వైశంపాయనుండు జనమేజయునకుం జెప్పి వెండియు నిట్లనియె.

## ఫలశ్రుతి.

సీ. ధర్మార్థులకు భూరిధర్మప్రదంబగు, నర్థార్థులకు నగు నర్థదంబు
కామార్థులకు భవ్యకామప్రదంబగు, మోక్షార్థులకు నగు మోక్షదంబు
పరిణయార్థులకును బరిణయప్రదమగుఁ, బుత్రార్థులకు నగుఁ బుత్రదంబు
సంపదర్థులకును సంపత్ప్రదంబగు, విజయార్థులకు నగు విజయకరము

తే. వేడ్కఁ జదివిన వ్రాసిన వినిన యట్టి, ఘనులకఖిలార్థలాభంబు గలుగుచుండు
నవనిఁ జంద్రతారార్కమలఘులీలఁ, బరిఢవిల్లు శకుంతలాపరిణయంబు. 167

తే. అని శకుంతలాకల్యాణమనువు మీఱ, మౌనినాథుండు చెప్పిన మనుజవిభుఁడు
వీనులారంగ వినుచుండి విస్మయమునఁ, బొంగి సంతోషభరితాంతరంగుఁడయ్యె. 168

## ఆశ్వాసాంతము.

చ. హరిహరినాగనాగపశతారకతారకతారతారకా
శరశరదిందుకుందహరిచందనచందనభారభారతీ

వరవరవాజివాజిరథవాసథనాసమ్యణాళనాళవి
స్తరతరకీర్తికీర్తితసదానసదానన వేంకటేశ్వరా. 169

భుజంగప్రయాతము.—

కృపాధారదాసేరకృష్ణార్తిదూరా, విపశ్చిజ్జనారాధ్య వేదాంతబోధ్యా
కపాలిస్తుతిస్థేమకల్యాణధామా, రిపుధ్వాంతఘస్రేశ శ్రీ వేంకటేశా. 170

గద్య. ఇది శ్రీమత్కౌసల్యానందనప్రసాద సమాసాదితకవితా విచిత్ర మైత్రేయసగోత్ర నృసింహగురుపుత్ర కృష్ణకవిప్రణీతం బైనశకుంతలాపరిణయం బనుమహాప్రబంధంబునందు శకుంతలాదుష్యంతసంవాదంబును శ్రీవిష్ణుసాక్షాత్కారంబును శ్రీవిష్ణుసంకీర్తనంబును భరతయౌవరాజ్యపట్టాభిషేకంబును శకుంతలాదుష్యంతపునస్సంభోగోపాఖ్యానంబు ననుకథలంగలసర్వంబును దృతీయాశ్వాసము.

శకుంతలాపరిణయము

సమాప్తము.

---

చెన్నపురి: వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారి
ఆదిసరస్వతీనిలయముద్రాక్షరశాలయందు
ముద్రితము—1916.

# ఆంధ్ర గ్రంథములు.

| | ప్రతి 1-కి రూ. | అ. |
|---|---|---|
| ఆంధ్రభారతము — | | |
| ఆది, సభాపర్వములుగల సంపుటము ,, ... | 1 | 12 |
| ఆరణ్యపర్వముగలసంపుటము ,, ... | 1 | 12 |
| విరాటోద్యోగపర్వములుగలసంపుటము,, ... | 1 | 12 |
| శాంతిపర్వము ,, ,, ... | 1 | 12 |
| ఆదిపంచకము, ఒకటేసంపుటము ,, ... | 5 | 0 |
| ఆంధ్రభారత విమర్శనము ... | 0 | 8 |
| (గ్రంథము 7 సంపుటములలో పూర్తియగును.) | | |
| లంకావిజయము, సటీక ... | 1 | 8 |
| కృష్ణరాయవిజయము, కుమార.ధూర్జటి ... | 0 | 8 |
| భాస్కరరామాయణము, చక్కనికూర్పు ... | 2 | 8 |
| నిర్వచనోత్తరరామాయణము ... | 1 | 4 |
| ఉత్తరరామాయణము, కంకంటి. పాపరాజప్రణీతము, చక్కనికూర్పు | 1 | 8 |
| అచ్చతెనుఁగురామాయణము, శుద్ధప్రతి ... | 1 | 4 |
| రంగనాథరామాయణము, ద్విపద, చక్క నికూర్పు ... | 2 | 8 |
| గోపినాథరామాయణము, శ్రీమద్రామాయణమునకు సరియైనపద్యకావ్యము | 4 | 8 |
| మొల్లరామాయణము, చిన్నసైజున పెద్దక్షరములతో చక్కఁగముద్రితము | 0 | 8 |
| వసుచరిత్ర విమర్శనము, అత్యద్భుతములగు క్రొత్తవిషయము లనేకములిందుగలవు. | 1 | 0 |
| వసుచరిత్ర, సవ్యాఖ్యానము ... | 2 | 8 |
| రాఘవపాండవీయము, సటీక, చక్కనికూర్పు ... | 1 | 8 |
| శృంగారనైషధము, శ్రీనాథకవిది ... | 0 | 10 |
| కాశీఖండము ,, ... | 1 | 4 |
| ఆంధ్రభాగవతము, పోతనామాత్యప్రణీతము, ఇదివఱకు ముద్రితమైన ప్రతులకన్న అన్నివిధముల బాగుగనున్నది ... | 3 | 0 |
| డిటో మేలుప్రతి, చక్కనిబైండు ... | 4 | 0 |
| డిటో అత్యుత్తమప్రతి ... | 5 | 8 |
| వీరభద్రవిజయము, బమ్మెర. పోతనామాత్యప్రణీతము ... | 0 | 12 |
| మనుచరిత్ర, సటీక ... | 1 | 8 |
| ప్రభావతీప్రద్యుమ్నము, క్రొత్తకూర్పు ... | 0 | 8 |

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్, 192, ఎస్ప్లనేడ్, చెన్నపురి. ఈ.

| | ప్రతి 1-కి రూ. | అ. |
|---|---|---|
| ఆముక్తమాల్యద, సటీక, చక్కనిప్రతి ... | 3 | 0 |
| కళాపూర్ణోదయము, దళసరి కాగితములు ... | 1 | 8 |
| నరసభూపాలీయము, అట్టబైండు ... | 0 | 8 |
| విజయవిలాసము, చేమకూర. వేంకటకవి ... | 0 | 4 |
| హరవిలాసము, శ్రీనాథకవిది ... | 0 | 10 |
| బిల్హణీయము, చక్కనికూర్పు ... | 0 | 8 |
| వైజయంతీవిలాసము ,, ... | 0 | 8 |
| రంగరాయచరిత్ర, దిట్టకవి. నారాయణకవిప్రణీతము ... | 0 | 8 |
| రామాభ్యుదయము, అయ్యలరాజు. రామభద్రకవికృతము ... | 1 | 8 |
| నీలాసుందరీపరిణయము, కూచిమంచి. తిమ్మకవికృతము ... | 0 | 8 |
| రసికజనమనోభిరామము, శుద్ధప్రతి ... | 0 | 8 |
| రుక్మిణీపరిణయము ,, ... | 0 | 8 |
| రాజశేఖరవిలాసము, కూచిమంచి. తిమ్మకవిది ... | 0 | 6 |
| పారిజాతాపహరణము ... | 0 | 6 |
| హరిశ్చంద్రోపాఖ్యానము, శంకరకవిప్రణీతము ... | 0 | 8 |
| అనిరుద్ధచరిత్ర, కనుపర్తి. అబ్బయామాత్యప్రణీతము ... | 0 | 8 |
| విక్రమార్కచరిత్ర, జక్కనకవిప్రణీతము ... | 1 | 4 |
| వేంకటాచలమాహాత్మ్యము, తరిగొండ. వెంకమ్మప్రణీతము, చక్కనికూర్పు | 0 | 14 |
| పంచతంత్రము, నారాయణకవికృతము ... | 0 | 12 |
| జైమినిభారతము, అశ్వమేధపర్వము, చక్కనికూర్పు ... | 0 | 12 |
| సారంగధరచరిత్ర, చేమకూర. వేంకటకవికృతము ... | 0 | 8 |
| నిరంకుశోపాఖ్యానము ... | 0 | 6 |
| శకుంతలాపరిణయము, కృష్ణకవికృతము ... | 0 | 10 |
| నృసింహపురాణము, ఎఱ్ఱాప్రగడ ... | 0 | 12 |
| ఉత్తరహరివంశము, సోమనాథకృతము ... | 1 | 4 |
| రుక్మాంగదచరిత్ర, ఏకాదశీమాహాత్మ్యము ... | 0 | 8 |
| సులక్షణసారము, సటీక ... | 0 | 8 |
| ఆంధ్రబ్రహ్మాండపురాణము ... | 4 | 0 |
| దసరాపద్యములు ... | 0 | 1 |
| ఆంధ్రనామసంగ్రహము, ఆంధ్రనామశేషము, సాంబనిఘంటువు, టీకానుక్రమణికాసహితము, కాలికోబైండు | 0 | 12 |
| అప్పకవీయము, చక్కనికూర్పు, అట్టబైండు ... | 1 | 0 |
| డిటో కాలికోబైండు ... | 1 | 10 |
| బసవపురాణము, పిడుపర్తి. సోమనాథకృతము ... | 2 | 0 |
| వేమనపద్యములు, చక్కనికూర్పు ... | 0 | 4 |
| డిటో బ్రౌనుదొరగారి ఇంగ్లీషుతో ... | 1 | 0 |

| | | ప్రతి 1-కి రూ. | అ. |
|---|---|---|---|
| మాతృశతకము | ... | 0 | 1 |
| సప్తమస్కంధము, సటీక, చిన్నసైజు | ... | 1 | 0 |
| కుచేలోపాఖ్యానము, సటీక, (భాగవతము) | ... | 0 | 4 |
| డిట్టో ,, గట్టుప్రభువుకృతము | ... | 0 | 6 |
| సుమతిశతకము, సటీక | ... | 0 | 2 |
| కుమారీశతకము ,, | ... | 0 | 2 |
| దాశరథిశతకము ,, | ... | 0 | 4 |
| మానసబోధశతకము ,, | ... | 0 | 2 |
| భాస్కరశతకము ,, | ... | 0 | 3 |
| కలువాయిశతకము | ... | 0 | 2 |
| జగన్నాయకశతకము | ... | 0 | 2 |
| కవిచౌడప్పశతకము | ... | 0 | 2 |
| నృసింహశతకము | ... | 0 | 2 |
| చంద్రశేఖరశతకము | ... | 0 | 1 |
| రామలింగేశశతకము, అడిదము. సూరకవిది | ... | 0 | 2 |
| కాళహస్తీశ్వరశతకము, ధూర్జటికవిది | ... | 0 | 2 |
| కుక్కుటేశ్వరశతకము, కూచిమంచి. తిమ్మకవిది | ... | 0 | 2 |
| దేవకీనందనశతకము | ... | 0 | 2 |
| కృష్ణశతకము | ... | 0 | 2 |
| నారాయణశతకము | ... | 0 | 2 |
| కాళహస్తిశతకము ('సాంబశివా మహాప్రభో') | ... | 0 | 2 |
| సింహాద్రినారసింహశతకము | ... | 0 | 2 |
| భద్రాద్రిరామశతకము, పావులూరి. మల్లనకృతము | ... | 0 | 2 |
| ప్రసన్నరాఘవశతకము | ... | 0 | 2 |
| చిత్తబోధశతకము | ... | 0 | 3 |
| భోగినీదండకము, బమ్మెర. పోతరాజప్రణీతము | ... | 0 | 1 |
| గజేంద్రమోక్షము, సటీక, చక్కనికూర్పు | ... | 0 | 6 |
| రుక్మిణీకల్యాణము, సటీక, చక్కనిప్రతి | ... | 0 | 6 |
| నలోపాఖ్యానము, సటీక, చిన్నసైజు | ... | 0 | 6 |
| నలచరిత్ర, ద్విపద | ... | 0 | 14 |
| రూపవతి, రాజపుత్రస్త్రీసాహసపుకథ, శ్రీ ఎనమండ్ర. నారాయణమూర్తిగారిది | | 0 | 8 |
| శ్రీవాఘువిధినాటకము | ... | 0 | 2 |
| రాజయోగసారము, ద్విపద | ... | 0 | 4 |
| కన్యాశుల్కము, శ్రీగురజాడ. అప్పారాయకృతము | ... | 0 | 12 |

| | | ప్రతి 1-కి రూ. | అ. |
|---|---|---|---|
| కృష్ణకుమారినాటకము, శ్రీసీతారామకవిగారిది | ... | 0 | 12 |

## వచనకావ్యము

| | | | |
|---|---|---|---|
| ఆంధ్రవచనభాగవతము, 3 సంపుటములు | ... | 7 | 8 |
| సంగ్రహరామాయణము, సులభశైలి, శ్రీ శేషాద్రిశర్మకృతము | ... | 0 | 8 |
| సంస్కృతనాటకకథలు, శ్రీసీతారామశాస్త్రికృతము, సులభశైలి | ... | 0 | 12 |
| దశకుమారచరిత్రము, శ్రీ ఎనుముచింతల. సంజీవరాయశాస్త్రికృతము | ... | 1 | 4 |
| శివాజీచరిత్ర | ... | 0 | 6 |
| శ్రీరామానుజాచార్యచరిత్ర | ... | 0 | 2 |
| శ్రీశంకరాచార్యచరిత్ర, ప్రతిమతో | ... | 0 | 2 |
| రామకృష్ణపరమహంసచరిత్ర | ... | 0 | 2 |
| బాలగంగాధరతిలకుగారిచరిత్ర, ప్రతిమతో | ... | 0 | 2 |
| దాదాభాయినౌరోజీచరిత్ర ,, | ... | 0 | 1 |
| ఆనిబిసెంటుచరిత్ర ,, | ... | 0 | 1 |
| వివేకానందస్వామి జీవితము, ప్రతిమతో | ... | 0 | 1 |
| శ్రీకృష్ణదేవరాయచరిత్ర ,, | ... | 0 | 2 |
| స్వామిరామతీర్థజీవితము | ... | 0 | 2 |
| సూరతు కాంగ్రెస్సు ఉపన్యాసములు | ... | 0 | 2 |
| శ్రీగైక్వారుగారి ఉపన్యాసములు | ... | 0 | 2 |
| శాలివాహనచరిత్ర | ... | 0 | 4 |
| శ్రీబుద్ధచరిత్రము | ... | 0 | 2 |
| సోదరిని వేదితజీవితము | ... | 0 | 6 |
| లార్డుక్లైవు జీవితము | ... | 1 | 4 |
| దక్కనుపూర్వకథలు, శ్రీసీతారామశాస్త్రికృతము | ... | 0 | 2 |
| మర్యాదరామన్నకథలు, చక్కనికూర్పు | ... | 0 | 3 |
| పరమానందశిష్యులకథలు | ... | 0 | 4 |
| తెనాలిరామలింగనికథలు, జీవితము | ... | 0 | 2 |
| రేచుక్కపగటిచుక్కకథలు | .. | 0 | 2 |
| మైరావణచరిత్ర | .. | 0 | 6 |
| ఈసబునీతికథలు, క్రొత్తకూర్పు 1-వ భాగము | .. | 0 | 8 |
| ,, ,, 2-వ భాగము | .. | [illegible] | 4 |
| షేక్స్పియర్ నాటకకథలు, సులభశైలి | .. | 1 | 4 |
| అరేబియన్ నైట్స్‌కథలు, చక్కనికూర్పు | .. | [illegible] | 8 |
| శ్రీగురుజాడ. శ్రీరామమూర్తిగారి ఆంధ్రకవిజీవితములు | .. | [illegible] | 12 |
| తారాభాయి, చక్కనినవల | . | [illegible] | 12 |
| ఆనందమఠ, నవల, నూతనముద్రితము | | [illegible] | [illegible] |

| | | | ప్రతి 1 కి-రూ. | అ. |
|---|---|---|---|---|
| ఐవన్హో, నవల | | ... | 0 | |
| మదాలస ,, | | ... | 0 | 1 |
| టిప్పుసుల్తాన్, నూతనకవితాశైలిని, శ్రీ ఉమాకాంతము గారిచేవిరచితము | | | 1 | 4 |
| సీతారామము, శ్రీతల్లాప్రగడ. సూర్యనారాయణరావుగారిది | | ... | 1 | 0 |
| ఉన్మాదిని, నవల | | ... | 0 | 4 |
| రాధారాణి ,, | | ... | 0 | 4 |
| దుర్గేశనందని, నవల | | ... | 0 | 10 |
| నీతిచంద్రిక, చిన్నయసూరిగారిది, చిన్నసైజు | ,, | ... | 0 | 6 |
| పంచతంత్రము, వచనము, సులభశైలి | ,, | ... | 0 | 6 |
| రామదాసచరిత్ర, చక్కనికూర్పు, మంచికాగితములు, ఇందు శ్రీరామదాసుగారి ప్రతిమగూడకలదు | ,, | ... | 0 | 8 |
| ఆంధ్రశబ్దచింతామణి, సటీక, శుద్ధప్రతి | ,, | ... | 0 | 6 |
| ఆంధ్రభాషాభూషణము | ,, | ... | 0 | |
| ఆంధ్రభాషార్ణవము, చక్కనికూర్పు | ,, | ... | 0 | 1[illegible] |
| ఆంధ్రచంద్రాలోకము, సటిప్పణము | ,, | ... | 0 | 6 |
| బాలవ్యాకరణము, చిన్నయసూరిగారిది | ,, | ... | 0 | |
| ప్రౌఢవ్యాకరణము, శ్రీసీతారామాచార్యకృతము | ,, | ... | 0 | 12 |
| అధ్యాత్మరామాయణకీర్తనలు, చక్కనిప్రతి, చిన్నసైజు | | ... | 0 | 6 |
| అద్వైతసంగ్రహము, వచనము | | ... | 0 | 2 |
| వాసుదేవమననము, వచనము, చక్కనికూర్పు | | ... | 0 | 14 |
| శబ్దార్థచంద్రిక, అకారాది ఆంధ్రనిఘంటువు | | ... | 2 | 8 |

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,

192, ఎస్ప్లనేడ్, చెన్నపురి. ఈ.